
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు
బుధవారం 3 జనవరి 2018 | 20 | ★★★★★★★



ఘనంగా ప్రారంభమైన 'జన్మభూమి - మా ఊరు'

జన్మభూమి- మా ఊరు 5వ విడత కార్యక్రమం మంగళవారం జిల్లాలో ఘనంగా ప్రారంభమైంది. శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నరసరావుపేటలో నిర్వహించిన జన్మభూమిలో పాల్గొనగా.. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జిల్లా కలెక్టర్ కోన శశిధర్‌తో కలిసి చిలకలూరిపేట నియోజకవర్గంలోని సాతులూరు, సొలస, గొట్టిపాడు గ్రామాల్లోను, మంత్రి నక్కా ఆనందబాబు అమృతలూరు మండలం కూచిపూడి, భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందని కోడెల పేర్కొనగా.. మరో వారంలోపు ప్రభుత్వం మూడో విడత రైతు రుణమాఫీ నగదు జమ చేయనున్నదని మంత్రి పుల్లారావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని మంత్రి ఆనంద బాబు అన్నారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. విపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో టీడీపీ ఇన్‌చార్జ్‌లు జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

- వివరాలు 19లో..



మామూళ్లతో.. ముందుకు



- అక్రమాలకు అండగా వ్యవసాయ శాఖ
- జిల్లాలో నకిలీ, కల్తీ వ్యాపారుల ఇష్టారాజ్యం
- లైసెన్సుల నుంచి శాంపిల్స్ వరకూ ముడుపులే
- అడిగినంత ఇవ్వకపోతే నాణ్యత లేదని దాడులు
- ముడుపుల స్వీకరణలో ఉద్యోగుల రెండెంకెల వృద్ధి



6



ప్రకృతికి.. కాలుష్య కాటు

- రసాయనిక ఎరువులు, పురుగు మందులతో చేటు
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

7

గొట్టిపాడులో వీడని ఉద్రిక్తత

- 144 సెక్షన్ అమలు
- భారీస్థాయిలో పోలీసు బలగాలు
- గ్రామంలో పర్యటించిన అర్బన్ ఎస్పీ విజయరావు

3

కూ.. చుక చుక



దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రధానమంత్రి ప్రాజెక్టుగా పేరుగడించిన నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తొలి దశగా జిల్లాలో 46.25 కిలోమీటర్ల మేర నూతన మార్గం నిర్మాణం జరుగుతోంది. పిడుగురాళ్ల నుంచి శావల్యాపురం వరకు నూతన రైల్వే మార్గం నిర్మాణంలో ఉంది. ఈ రైల్వే మార్గం సికింద్రాబాద్ నుంచి గుంటూరు, గుంటూరు నుంచి గుంతకల్ వెళ్లే మార్గాలతో అనుసంధానమవుతుంది. ఈ ప్రాజెక్టు వెనుకబడిన ప్రాంత ఆర్థిక, పరిశ్రమల ప్రగతికి తోడ్పడటంతో పాటు, ఖనిజ రవాణాకు ఎంతో ఉపయోగపడనుంది. జిల్లాలో జరుగుతున్న రైల్వే పనులపై ఆంధ్రజ్యోతి గ్రౌండ్ రిపోర్టు..

- శరవేగంగా నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే పనులు
- మొదటి దశలో 46 కిలో మీటర్లు
- జిల్లాలో ఐదు రైల్వే స్టేషన్ల నిర్మాణం వేగవంతం
- 95 శాతం పూర్తయిన మట్టి పనులు
- ఈ ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని లక్ష్యం



ఆంధ్రజ్యోతి గ్రౌండ్ రిపోర్ట్

10,11



● కోతుల వాగుపై రైల్వేబ్రిడ్జి నిర్మాణం



ఫీజులుం తగ్గేనా..?

- తెలంగాణ ప్రభుత్వ కమిటీ సిఫార్సులపైనా పెదవి విరుపు
- ఏపీ ప్రభుత్వం కొత్త జీవోకు సన్నాహాలు
- ప్రైవేటు విద్యాసంస్థల చట్టంపై ఆదిలోనే వ్యతిరేకత



ఫీ'జులుం'... విద్యాసంవత్సరం మొదలయిందంటే చాలు విద్యార్థుల తల్లిదండ్రుల నోటి నుంచి పదేపదే వినిపించే మాట. తమ చిన్నారికి ప్రైవేటు పాఠశాలల్లో చదువు చెప్పించి ఉన్నత స్థాయికి వెళితే చూ డాలని ఉందని, కానీ ఆకాశాన్ని తాకే ఆ ఫీజులు చెల్లించలేక, చదువులు 'కొన'లేక మధ్యలోనే ఆపేయాల్సిన ప రిస్థితి వస్తోందని ఆవే దన వ్యక్తం చేసే తల్లిదండ్రులు చాలామందే కనిపి స్తారు. అందు కు తగ్గట్టుగానే ప్రైవేటు పాఠశాల్లో ఒక్కో పాఠశాలలో ఒక్కో తరహా ఫీజు వసూలు చేస్తుం టారు. కేజీ చదువులకే రూ.లక్షల ఫీజులు వసూలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి. దశాబ్దాలుగా ఈ జులుంపై వస్తున్న వ్యతిరేకత, మారుతున్న పరిణామాల దృష్ట్యా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పందించాయి. భారీ ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, పేదలకూ కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే నిర్ణయానికి వచ్చాయి.

గుంటూరు(విద్య), తెనాలి, నరసరావుపేట టౌన్ , జనవరి 2 : తాజాగా తెలంగాణ ప్రభుత్వం వేసిన తిరుపతిరావు కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే, ఆ నివేదికపై అటు పాఠశాలల యాజమాన్యాల దగ్గర నుంచి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్త మవుతోంది. ఇటు ఏపీలోనూ ప్రభుత్వం కమిషన్‌తో పనిలేకుండా నేరుగా ఒక చట్టాన్ని తెచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దీనిలోని అంశాలు మరింత భారంగా మారాయని తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారు. అయితే ప్రైవేటు విద్యాసంస్థలు మాత్రం ఒకటి, రెండు అంశాలపై మినహా మిగిలినవాటిపై ఏకీభవిస్తూనే ఉన్నాయి.

తెలంగాణ ప్రభుత్వం వేసిన తిరుపతిరావు కమిషన్ నివేదిక ప్రకారం ప్రైవేటు యాజమాన్యాలు సంవత్సరానికి మొదట నిర్ణయించిన ఫీజులో 10 శాతం వంతున పెంచుకుంటూ రావచ్చని అంగీ కారం తెలిపాయి. దీనికి మించి ఫీజులు పెంచాలనుకుంటే దానికి తగిన కారణాలను ఫీజు రెగ్యులేషన్ కమిటీ ముందుంచి, ఆ కమిటీ అనుమతి పొం దాకే మార్పులు చేయాలని సూచిం చింది. దీనితోపాటే మరికొన్ని నిబంధనలు పొందుపరిచారు. ఫీజులు చాలామంది ఎగవేస్తున్నారనే ప్రైవేటు విద్యా సంస్థల ఆరోపణను పరిగణనలోకి తీసుకున్న అక్క డి ప్రభుత్వం దీనికి సంబంధించిన నిబంధననూ పొందుపరిచింది. ఫీజులను తల్లిదండ్రులు 45 రోజులలోపు చెల్లించని పక్షంలో ఆ విద్యార్థికి టి.సి ఇచ్చేవిధంగా సూచించిన నిర్ణయంపైనా వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అయితే ఈ కమిటీ నివేదికపై అక్కడి తల్లిదండ్రుల సంఘాలు, విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ కమిటీ నివేదిక ప్రైవేటు విద్యాసంస్థలకే అనుకూలంగా ఉందని, తల్లిదండ్రులకు ఎటువంటి ఊరటా లేదని పెదవి విరుస్తున్నాయి. ప్రస్తుతం దీనిపైనే ఇటు మన రాష్ట్రంలోనూ చర్చ సాగుతోంది.

తెలంగాణలో ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులపై కమిషన్ వేస్తే, మన రాష్ట్రంలో మాత్రం గతంలోనే కమిటీలతో పనిలేకుండా, ఏకంగా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావటానికి కసరత్తు మొదలుపెట్టింది. సొంత నిధులతో నడిచే ప్రైవేటు విద్యాసంస్థల (ఇండిపెండెంట్ సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్స్) చట్టాన్ని తెచ్చే పనిలో ఉంది. దీనికి సంబంధించిన డ్రాఫ్ట్ కాపీ విడుదల చేసింది. ఇది అభిప్రాయ సేకరణ దశలో ఉంది. ఈ చట్టం ప్రకారం ఏటా ఫీజులు 15శాతం పెంచుకునేందుకు అవకాశం కల్పించారు. మరికొన్ని షరతులూ విధించారు. ఫీజుల విషయం అటుంచితే, మిగిలిన అంశాలపై చేస్తున్న చట్టం వల్ల కార్పొరేట్ విద్యా సంస్థలు నష్టపోతాయని ఆ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే 15 శాతం ఫీజు పెంపు నిర్ణయం సమంజసం కాదని రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే మన చట్టంపై మాత్రం ఇంకా ఒక నిర్ణయానికి ప్రభుత్వం రాలేదు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవా లనే వివిధ సం ఘాల అభ్యర్థనను ప్రభుత్వం అంగీకరిస్తోంది. అన్నీ పరిశీలించాకే జీవోకు రూపురేఖలు తెస్తామని ప్రభుత్వం ఇటీవలే ప్రకటించింది కూడా. మన చట్టంలో 1857 సొసైటీ చట్టాన్ని పరిగణనలోకి తీసుకుని కొన్నిటికి మినహాయింపు ఇవ్వటంపైనా వ్యతిరేకత ఉంది. అయితే మనకు ముందే తెలంగాణ ప్రభుత్వం కమిటీ నివేదికను ప్రకటించిన తరుణంలో ఫీజులుంపై మళ్లీ చర్చకు తెరలేచింది. దీనిపై వివిధ సంఘాలు, తల్లిదండ్రుల అభిప్రాయాలు ఇలా...

పెంచితే ఆందోళనలు తప్పవు



ఫీజులు పెంపు ప్రతిపాదన సమంజసం కాదు.ప్రభుత్వం ఫీజుల పెంపుకోసం అనుమతిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం. రిలయన్స్, ఆదిత్య బిర్లాలాంటి వ్యక్తులు విద్యారంగంలోకి వస్తున్నారని, వారి కోసమే ప్రభుత్వం ఇటు వంటి విధానాలు తెస్తోంది. వి ద్యాహక్కు చట్టాలను తుంగలో తొక్కు తున్న ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు ప్రభుత్వం ఒత్తాసు పలకడం శోచనీయం.

- ఎం.సుబ్బారావు, రాష్ట్ర అధ్యక్షుడు, ఏఐఎస్ఎఫ్

ఇప్పటికే దొచుకుంటున్నారు..



ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఇప్పటికే ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచి దోపిడీ చేస్తున్నారు.. ఇంకా పెంపుదల తగదు. ప్రస్తుతం ప్రతి పాఠశాలలో ఏటా 10నుంచి 20శాతం అనధికారికంగానే పెంచి అమలు చేస్తున్నారు. ఇక కార్పొరేట్ విద్యాసంస్థల్లో అయితే అంతుపొంతూ లేదు. ఇదే స్థాయిలో ప్రభుత్వ హాస్టల్స్ లో చదివే విద్యార్థులకు మెస్‌చార్జీలు ఎందుకు పెంచడం లేదో అర్థంకావడం లేదు. పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని దీని ద్వారా అర్థం అవుతోంది. ఫీజుల పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

- భగవాన్‌దాస్, జిల్లా కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ

పెంపు 15 శాతం ఉండాలి



ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల పెంపు ఏటా పది శాతం కాదని 15శాతం ఉండేలా ప్రభుత్వం చూడాలి. పెరిగిన ఖర్చుల నేపథ్యంలో ఈ పెంపు సరిపోదు. అదే విధంగా సకాలంలో ఫీజులు చెల్లించని వారికి టీసీలు ఇచ్చే గడువు నెల వరకు ఉం డాలనేది నా సూచన. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రైవేటు స్కూల్స్ నిర్వహణ కత్తి మీద సాములా మారింది.

- చక్రనాగ్, ప్రైవేటు స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేసన్ (అపుస్మా) నాయకుడు

ఫీజు పెంపు సరైందే..



ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ఫీజు 15శాతం పెంచటం ఆ పాఠశాలల మనుగడకు తోడ్పడుతుంది. ఆ నియమ నిబం ధనలను కార్పొరేట్ స్కూల్స్ పాటించటం లేదు. చిన్న పాఠశాలల్లో ఫీజుల విషయ మై విద్యార్థుల తల్లి దండ్రులు, యాజమా న్యం సంయుక్తంగా నిర్ణయం తీసుకుం టారు. వీటిలో 50 శాతం జీతాలకు వెచ్చించాలని, 15 శాతం మౌలిక సదు పాయలకు, 15 శాతం పాఠశాల అభి వృద్ధికి, 15 శాతం ఇతర ఖర్చులకు, ఐదు శాతం మాత్రమే లబ్ధిపొందాలనేది ప్రభుత్వ నిబంధన. అయితే, సెల్ఫ్ ఫైనాన్స్ పాఠశాల వ్యవస్థను వ్యతిరేకిస్తున్నాం.

- కొల్లి బ్రహ్మయ్య, జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్

చిన్న కుటుంబాలకు భారం

కార్పొరేట్ పాఠశాలల్లో చేరలేక, ప్రభుత్వ పాఠశాలలు అందుబాటులో లేని చిన్న కుటుంబాలకు చిన్న ప్రైవేట్ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలలు సేవలు అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 15 శాతం ఫీజు పెంచితే చిన్న కుటుంబాలకు అది కూడా భారం అవుతుంది.ప్రభుత్వం ఒక సారి ఆలోచించాలి.

- వెంకటనారాయణ, విద్యార్థి తండ్రి, రామిరెడ్డిపేట, నరసరావుపేట

ఫీజుల పెంపుపై అవకాశం కల్పించాలి

రాష్ట్రంలో 62 వేల పాఠశాలలు ఉంటే, వీటిలో 44వేల పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలే. మరో 4,000 ఎయిడెడ్ పాఠశాలలు ఉన్నాయి. మిగిలిన 14 వేల పాఠశాలలు అన్ ఎయిడెడ్ ప్రైవేటు యాజమాన్య పాఠశాలలే. ఈ 14 వేల పాఠశాలల కోసం సంస్కరణలు తీసుకురావటం సమంజసమే. ఈ పాఠశాలలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలనూ పరిగణనలోకి తీసుకుంటే మంచిది. ఫీజులు ఏటా ఎంతోకొంత పెంచుకునేలా వెసులుబాటు కల్పించకుంటే ప్రైవేటు విద్యాసంస్థలు నష్టపోవలసిందే. ఫీజులు కూడా పెద్దపెద్ద సంస్థలు మినహా చిన్న విద్యాసంస్థలు భారీగా వసూలు చేస్తున్న పరిస్థితి లేదు. అయితే ఎవరికైనా 10 నుంచి 15 శాతం ఏటా పెంచుకునే అవకాశం కల్పిస్తే మేలు జరుగుతుంది. ప్రైవేటు విద్యాసంస్థలు భారీ ఫీజులు వసూలు చేస్తున్నాయనే అంశాన్ని బూతద్దంలో చూపుతున్నారు. ఫీజులు చెల్లించని తల్లిదండ్రులు విషయం ఎవరూ మాట్లాడరు. బాగా చదివే పేద విద్యార్థులకు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తున్న సంస్థలు ఉన్నాయి. అటువంటి వాటికి పెంపు అవకాశం లేకుంటే నష్టపోవలసిందే. నాణ్యమైన విద్యను, సౌకర్యాలను కల్పించలేం. అన్నిటినీ ఒకేగాటిన కట్టటం సమంజసం కాదు.



- కొలసాని తులసీ విష్ణుప్రసాద్, ఏ.పీ.యూ.ఎస్.ఎం.ఎ రాష్ట్ర అధ్యక్షుడు

గొట్టిపాడులో వీడని ఉద్రిక్తత

● 144 సెక్షన్ అమలు ● భారీస్థాయిలో పోలీసు బలగాలు
● గ్రామంలో పర్యటించిన అర్బన్ ఎస్పీ విజయరావు


గొట్టిపాడులో పర్యటిస్తున్న అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు

ప్రత్తిపాడు, జనవరి 2 : మండల పరిధిలోని గొట్టిపాడులో గ్రామస్థులకు, దళితవాడ ప్రజలకు మధ్య నెలకొన్న వార్‌కు సంబంధించి ఉద్రిక్త పరిస్థితులు గ్రామంలో ఇంకా నెలకొనే వున్నాయి. రెండువర్గాలు ఒకరిపై ఒకరు రాళ్ల రువ్వుకుని కొట్లాటకు పాల్పడ్డ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య సయోధ్య కుదిరించేందుకు జిల్లా కలెక్టర్ కోన శశిధర్, అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు చేసిన కృషి ఫలించలేదు. ఎవరికి వారు కేసులకు సిద్ధపడి రాజీకి ఒక్క అడుగు కూడా ముందుకు వేయడంలేదు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొనకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంది. ఎస్సీ కాలనీ, గ్రామంలోని అన్ని వీధులలో పోలీసులు మోహరించారు. డ్రోన్ కెమెరాతో వీడియో రికార్డుచేస్తూ పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తున్నారు. ఇరు వర్గాలను శాంతిపజేసి వారి మధ్య సయోధ్య కుదిర్చేందుకు సేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అడిషనల్ ఎస్పీ వైటీ నాయుడు ఆధ్వర్యంలో ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 8మంది ఎస్ఐలతో పాటు సుమారు 100 మంది పోలీసులు గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్నారు.

అన్యాయం చేస్తున్నారంటూ మహిళల ఆందోళన

తమ వర్గానికి పోలీసులు అన్యాయం చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. తమ బిడ్డలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. తమపై ఎందుకు వివక్ష చూపుతున్నారంటూ మహిళలు ప్రశ్నిస్తున్నారు.

గ్రామంలో పర్యటించిన ఎస్పీ విజయరావు

అర్బన్ జిల్లా ఎస్పీ సీహెచ్ విజయరావు మంగళవారం గ్రామంలో పర్యటించారు. సుమారు రెండు గంటల సేపు ఎస్పీ కాలనీతోపాటు గ్రామంలో కాలి నడకన పర్యటించారు. బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించి.. ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

ఇరువర్గాలపై కేసుల నమోదు

గొట్టిపాడులో రెండువర్గాల మధ్య ఘర్షణకు సంబంధించి పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇరువర్గాల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేశారు. ఎస్సీ కాలనీకి చెందినవారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన 18మందిపై, గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 35మందిపై కేసులు నమోదు చేశారు.

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

● మంత్రిని కలిసిన దళిత సంఘాల నాయకులు

గుంటూరు (పాతగుంటూరు), జనవరి 2: ప్రత్తిపాడు నియోజకవర్గంలోని గొట్టిపాడులో దళితులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు మంత్రి నక్కా ఆనందబాబును కోరారు. మంగళవారం వసంతరాయపురంలో మంత్రి ఆనందబాబు కాంపు కార్యాలయంలో దళిత సంఘాల నాయకులు సమావేశ మయ్యారు. గొట్టిపాడులో జరిగిన ఘటన గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ జరుపుతుందని, అందులో ఎవరు తప్పుచేశారో తేలుతుం దన్నారు. ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించేందుకు కృషిచేస్తుందని తెలిపారు. ఎవరూ రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని మంత్రి దళిత నాయకులకు సూచించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాసంఘాల నిజనిర్ధారణ కమిటీ డిమాండ్

గుంటూరు, జనవరి 2: ప్రత్తిపాడు మండలం గొట్టిపాడులో దళితులపై దాడిచేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు నిజనిర్ధారణ కమిటీ సభ్యులైన పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ, జిల్లా అధ్యక్షులు బి.విజయభాస్కరరావు, పీకేఎం రాష్ట్ర కోశాధికారి యు.నాగేశ్వరరావు, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా కమిటీ సభ్యుడు నల్లపాటి రామారావు, కేఎన్‌పీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు పి.సాంబశివరావు తదితరుల బృందం మంగళవారం గ్రామంలో పర్యటించింది. ఆ రోజు జరిగిన గొడవలో దళితుల తప్పు లేదని నిజ నిర్ధారణ కమిటీ ప్రకటించింది.

మద్యం మత్తులో హత్య..


నిందితుడు ఉప్పల నాంచారయ్య


ఏడుకొండలు (ఫైల్‌ఫొటో)

పిట్టలవానిపాలెం/బాపట్ల, జనవరి 2 : మద్యం మత్తులో ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసి.. ఆ విషయం వెలుగు చూడడంతో పురుగుమందు తాగి తానూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం కలకలం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాలివి.. కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలేనికి చెందిన మన్నెం ఏడుకొండలు(47), అదే గ్రామానికి చెందిన ఉప్పాల నాంచారయ్య(45) కలిసి డిసెంబరు 31వ తేదీ రాత్రి మద్యం సేవించారు. ఈ క్రమంలో ఖాజీపాలెం నుంచి చెరువులోపాలెం వెళ్లే రహదారి పక్కన పొలాల్లో మొండికట్ట రేవు వద్ద ఏడుకొండలను.. నాంచారయ్య మద్యం సీసాను పగలగొట్టి మెడ భాగంలో పొడిచి హత్య చేసి పరారయ్యాడు. హత్యకు గల కారణాలు తెలియరాలేదు. మంగళవారం మధ్యాహ్నం పొలాల్లో మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. పాత కక్షలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. ఏడుకొండలు హత్య వెలుగులోకి రావటంతో బాపట్ల తాలూకా సీఐ సీహెచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చందోలు ఎస్ఐ డి.చెన్నకేశవులు సిబ్బందితో కలిసి నిందితుడి కోసం వెతకటం ప్రారంభించారు. పోలీసులు వెతుకుతున్నారని తెలుసుకున్న నాంచారయ్య రేపల్లె పట్టణంలో పురుగు మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు నాంచారయ్యను ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

రైలు కింద పడి వేర్వేరు చోట్ల ఇద్దరి మృతి

తెనాలి క్రైం, జనవరి 2 : రైళ్ల కింద పడి వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన మంగళవారం తెనాలి జీఆర్‌పీ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కె.వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పెదవడ్లపూడి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని 50 సంవత్సరాల వయసు గల వ్యక్తి స్టేషన్ వైపు వస్తుండగా తెల్లవారుజాము సమయంలో రైలు ఢీకొని మృతి చెందాడు. అలాగే చుండూరు - తెనాలి స్టేషన్ల మధ్యలో సుమారు 40 సంవత్సరాల వయసున్న వ్యక్తి రైలు నుంచి జారి పడి మృతి చెంది ఉండటాన్ని గుర్తించినట్లు తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన వ్యక్తుల వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాలను తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కృష్ణాకెనాల్ జంక్షన్‌లో వ్యక్తి మృతి

తాడేపల్లి టౌన్, జనవరి 2: తాడేపల్లి కృష్ణాకెనాల్ జంక్షన్‌లో రైలు కింద పడి మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్టేషన్‌లోని 5వ నంబరు ప్లాట్‌ఫారంపై ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై గ్యాంగ్‌మ్యాన్ ఫిర్యాదుమేరకు గుంటూరు జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని, మృతుడు తెలుపు చొక్కా, కాకీ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని, సుమారు 45 సంవత్సరాల వయసు ఉంటుందని పోలీసులు తెలిపారు.

అగ్గితో ఆట... అపస్మారకం

● ఆడుకుంటుండగా నవ్వారు మంచానికి అంటుకున్న వైనం ● చిన్నారుల ప్రాణాలు కాపాడిన స్థానికులు


తగలబడిన నవ్వారు మంచం


అగ్నిప్రమాదం నుంచి బయటపడిన చిన్నారులు

పొన్నూరు, జనవరి 2: అమ్మానాన్నలు బయటకు వెళ్లడంతో ఇద్దరు చిన్నారులు అగ్గిపెట్టెతో ఆడుకుంటూ అగ్గిపుల్ల గీసి నవ్వారు మంచానికి అంటించడంతో చెలరేగిన పొగతో వారిద్దరూ అపస్మారక స్థితిలోకి వెళ్లిన సంఘటన మంగళవారం పొన్నూరు పట్టణంలో చోటుచేసుకుంది. ఆ ఇంటి నుంచి పొగరావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే వెళ్లి పిల్లలను కాపాడారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని ఆరో వార్డు డీవీసీ రైతుబజారు ఎదురు సందులోని ఓ అద్దె ఇంటిలో పై అంతస్థులో పాపినాయుడు కుటుంబం నివాసం ఉంటోంది. ఆయన పట్టణంలోని ఓ బేకరిలో పనిచేస్తున్నారు. ఆయన భార్య మల్లిక కుమారుడు దరహాస్, కుమార్తె నిహారికలను ఇంట్లో ఉంచి మరొక కుమారుడు హర్షవర్ధన నాయుడును స్కూల్‌లోకి వదిలిరావడానికి వెళ్ళింది. ఇంతలో ఇంటిలో ఉన్న నిహారిక, దరహాస్‌లు అగ్గిపెట్టెతో ఆడుకుంటూ దరహాస్ అగ్గిపుల్ల గీసి నవ్వారు మంచానికి అంటించాడు. దీంతో నవ్వారు మంచం, మంచంపై ఉన్న చీరలు తగులబడి దట్టంగా పొగలు రావటంతో చిన్నారులు ఊపిరి ఆడక ఇంట్లోని బాత్‌రూమ్‌లోకి వెళ్ళి గడి పెట్టుకున్నారు. పొగతో ఊపిరాడక పిల్లలు అపస్మారక స్థితిలో పడిపోయారు. ఇంటిలోనుంచి దట్టంగా పొగలు బయటకు రావడాన్ని గమనించిన స్థానికులు... ఇంటిలోకి వెళ్లి మంటలను ఆర్పివేశారు. బాత్‌రూమ్ తలుపులు పగులగొట్టి అపస్మారక స్థితిలో ఉన్న చిన్నారులను స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వెంటనే వైద్య సేవలు అందించి చిన్నారుల ప్రాణాలను కాపాడారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఒక్కసారిగా ఇంటిలో తగులబడిన నవ్వారు మంచం పరిస్థితిని చూసి కంగారుపడ్డారు. చిన్నారులు ప్రాణాపాయం నుంచి బయటపడటంతో స్థానికులు, తల్లిదండ్రులు ఊపిరి ఎల్చుకున్నారు.

టిప్పర్ ఢీకొని యువకుడి మృతి


మృతిచెందిన యువకుడు ఫణీంద్ర

చేబ్రోలు, జనవరి 2: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని వడ్లమూడి గ్రామానికి చెందిన జొన్న ఫణీంద్ర (23) ద్విచక్ర వాహనంపై వ్యక్తిగత పనుల మీద గుంటూరు బైపాస్ రోడ్డులో వెళ్తుండగా తక్కెళ్ళపాడు మానససరోవరం సమీపంలో టిప్పర్ ఢీకొని దుర్మరణం చెందాడు. వడ్లమూడి గ్రామం గౌడపాలెంకు చెందిన ఫణీంద్ర అక్కడికక్కడే మృతిచెందాడు. ఫణీంద్ర కుటుంబం గత 30 ఏళ్ళ నుంచి టీడీపీ పార్టీలో క్రియాశీలకంగా ఉంది. కేసును పెదకాకాని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు వృద్ధురాలి మృతి

అమృతలూరు, జనవరి 2: ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అమృతలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన సరళకుమారి (75) సోమవారం ఉదయం 11గంటల సమయంలో ఇంట్లో వంట చేస్తుండగా చీరకు నిప్పంటుకుంది.గుర్తించిన కుటుంబసభ్యులు తెనాలి ప్రవేటు వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ సురళకుమారి మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ చెప్పారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

మాచర్లటౌన్, జనవరి 2: స్థానిక జయంతి నగర్‌లోని దివ్యాంగులు, ఎస్టీ సామాజిక వర్గీయులు 50 కుటుంబాలకు మంగళవారం చైతన్య వికలాంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పట్టణ సీఐ సాంబశివరావు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు.కార్యక్రమంలో ఎం.కరుణాకర్, ముత్తయ్య, రాజేష్, గురుమూర్తి, ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.



అధ్వానంగా ఉన్న పట్లవీడు రహదారి



మూసుకుపోయిన పిచ్చయ్యబావి తండా మార్గం

మండలంలోని పలు గ్రామాలకు ప్రయాణం నరకయాతనగా మారింది. సరైన రోడ్డు సదుపాయం లేక వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది. నిత్యం వినుకొండ, మాచర్ల పట్టణాలకు చేరుకోవడానికి ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న ఇక్కట్లు అంతాఇంతా కాదు.

ఈ దారుల్లో ప్రయాణం

నరకయాతనే..

- ఇప్పటికీ కాలినడకన చేరుకోవడమే..



శ్రీరాంపురతండాకు వెళ్లే దారి దుస్థితి

వెల్దుర్తి, జనవరి 2: మండలంలో ప్రధానంగా పిచ్చయ్యబావి తండా, పట్లవీడు, శ్రీరాంపురంతండా, గంగిరెడ్డిపల్లె, జెండాపెంట తండా, బంగారుపెంటతండా, రామచంద్రాపురం, హనుమాపురం తండాలకు సరైన సదుపాయం లేదు. వెల్దుర్తి శివారు గంగిరెడ్డిపల్లె రోడ్డు కూడా అధ్వానంగా ఉంది. పట్లవీడు, శ్రీరాంపురంతండాలకు వెళ్లే రహదారులు మరమ్మతులకు గురై రెండు దశాబ్దాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. పిచ్చయ్యబావితండా, బొటుకులపాయ, జెండాపెంట తండాతోపాటు రామచంద్రాపురం, హనుమాపురంతండాల నుంచి గంగలకుంటకు వెళ్లే రహదారి మరింత అధ్వానంగా ఉంది. జెండాపెంట, బంగారుపెంట గ్రామస్థులు మరసపెంట వరకు, రామచంద్రాపురం, హనుమాపురంతండా వాసులు గంగలకుంట వరకు, పిచ్చయ్యబావి తండావాసులు శిరిగిరిపాడు వరకు ఏ సమయం లోనైనా కాలినడకనే చేరుకోవాలి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవచూపి ప్రయాణ కష్టాలను తీర్చాలని మండలవాసులు కోరుతున్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- అర్బన్ సీఐ సాంబశివరావు



నీలంరాజును సన్మానిస్తున్న సీఐ సాంబశివరావు తదితరులు

మాచర్ల రూరల్, జనవరి 2: ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని అర్బన్ సీఐ సాంబశివరావు అన్నారు. పట్టణంలోని హనుమాన్ వ్యాయామ శాలలో శిక్షణ పొందుతున్న కొమెర నీలంరాజు జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమస్థానం సాధించి ఈ ఘనత వహించాడు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి వ్యాయమశాలలో నీలంరాజు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐ సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. సత్తెనపల్లి డిప్యూటీ ఈవో గాదె రామకృష్ణారావు, డాక్టర్ రామచంద్రారావు మాట్లాడుతూ వ్యాయామంలో యువత జాతీయ స్థాయిలో రాణించి పల్నాడుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పవర్ లిఫ్టర్, కోచ్ పార్థసారథి, వెయిట్ లిఫ్టర్ శివకేశవ యాదవ్, జిమ్ కోచ్‌లు రాచమంటి బ్రహ్మయ్యయాదవ్, షేక్ మోహీద్దీన్, సభ్యులు గోగుల అంజిరెడ్డి, జి వెంకటేశ్వర్లు, ముళ్లా శ్రీనివాస్‌యాదవ్, ఇమ్మడిశెట్టి వాసుబాబు, పులుసు రఘురామిరెడ్డి, రాము, మధు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు అందజేత

రెంటచింతల, జనవరి 2: తుమ్మకోట గ్రామంలో పాలువాయి సొసైటీ ప్రెసిడెంట్ లింగా పున్నారావు ఆధ్వర్యంలో మంగళవారం చంద్రన్న బీమా నగదు అందజేశారు. ఇటీవల షేక్ జమాల్ సాహెబ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య మాబుకు ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నాగమణి, పోట్ల సతీష్, సురేష్, నరసింహారావు, షేక్ జాని, దిర్శినాల శ్రీనివాసరావు, టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి మందిర వార్షికోత్సవం

దుర్గి, జనవరి 2: సత్యసాయి మందిరంలో మంగళవారం 8వ వార్షికోత్సవాన్ని సాయిభక్తులు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో ఓంకార సేవ, నకర సంకీర్తన జరిగింది. అనంతరం అన్నదానం, అనాథ వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, సుబ్బరాయలు, పల్చూరి వెంకటసుబ్బారావు, చీదెళ్ల రత్తయ్య, ఏలూరి లక్ష్మి నరసింహమూర్తి, పివి నాగేశ్వరరావు, కటకం రంగయ్య, శ్రీపతి నాగేశ్వరరావు, ఎస్‌పి రామకృష్ణ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

మాచర్ల రూరల్, జనవరి 2: పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండపంలో ఈ నెల 6, 7 తేదీల్లో జరగనున్న రాజకీయ శిక్షణా తరగతులకు సంబంధించిన గోడప్రతులను మంగళవారం ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల దాసు ఆవిష్కరించారు. మంగళవారం పార్కు సెంటర్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరు మూళ్ల కోరికయ్య, పొన్నాల ప్రవీణ్‌కుమార్, పేరిపోగు బాబురావు, రాయపాటి మరియదాసు, కర్రా దావీదు, మాచర్ల వందనం, డేగల పెద థామస్, కంభంపాటి రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

మాచర్ల రూరల్, జనవరి 2: విద్యుత్‌శాఖలోని కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య వేదిక జిల్లా చైర్మన్ జాన్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో మంగళవారం జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోరు తూ ఈ నెల 7న గుంటూరులో ఎస్‌ఈ కార్యాలయం వద్ద సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరిష్కారం కాకుంటే 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు. అనంతరం ఐక్య వేదిక డివిజన్ కమిటిని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా శ్రీనివాసరావు, కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా ఆంథోని రాజు ఎన్నికయ్యారు. ఈ సదస్సులో ఎం బలరామకృష్ణ, రామేశ్వరనాయక్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జాన్‌కుమార్

దళితుల గ్రామ బహిష్కరణ దుర్మార్గం

మాచర్లటౌన్, జనవరి 2: కర్నూల్ జిల్లా రుద్రవరం మండలం నామాలదిన్నె గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణ చేయడం దుర్మార్గమైన చర్య అని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కుక్కమూడి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో ఆలేటి సువార్త, పేరుపోగు జార్జి, మాచర్ల మార్టిన్, కలివెల రాజు, బొడ్డుపల్లి ఈశ్వరయ్య, యరసాని నాగేశ్వరరావు తదితరులున్నారు.



మాట్లాడుతున్న డీబీఎఫ్ నేతలు

ప్రధాన కూడలిపైకి మురుగునీరు

విజయపురిసౌత్, జనవరి 1: మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని ఏ టైపు గృహాల వద్ద మురుగునీరు చేరి తటాకాన్ని తలపిస్తోంది. ఈ మురికి కూపాన్ని దాటే ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు, ఎస్‌బీఐ కార్యాలయ సిబ్బంది ఇక్కట్లు పడుతున్నారు. రహదారిని కూడా ముళ్ల పొదలు కప్పేస్తున్నాయి. వాహనదారులు, బాటసారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ జేఈ కేశవరావును వివరణ కోరగా.. డ్రైనేజీ మరమ్మతుల నిమిత్తం రూ. లక్ష మంజూరయ్యాయన్నారు. టెండర్లను కూడా పిలిచినట్టు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.





ఆఫీసర్స్ వాయిస్

సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

మాచర్ల ఏవో రావమ్మ



మాచర్ల రూరల్: సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నాం. 100 శాతం సబ్సిడీపై జిప్సం, జింకు, బోరాన్ పంపిణీ చేయడం జరుగుతుంది. పంటలకు తెగుళ్లు ఆశిస్తే వ్యవసాయాధికారులను సంప్రదించాలి. సూచనల మేరకు మందులను పిచికారి చేయడం ఉత్తమం. పొలం పిలుస్తోందిలో భాగంగా గ్రామాల్లో పర్యటించి రైతులకు సూచనలు చేస్తున్నాం.

మాచర్ల మండల అధికారుల ఫోన్ నంబర్లు

తహసీల్దారు	: 9849904027
ఎంపీడీవో	: 7032983499
ఎంఈవో	: 9949510713
మున్సిపల్ కమిషనర్	: 9849905838
మాచర్ల పట్టణ సీఐ	: 9440796240
మాచర్ల రూరల్ సీఐ	: 9440796229
ఆర్టీసీ డీఎం	: 9959225432
విద్యుత్ శాఖ డీఈ	: 9440812260
దేవాదాయ శాఖ ఈవో	: 9000756497
ఎక్సైజ్ సీఐ	: 9440902487
అగ్నిమాపక శాఖాధికారి	: 9701368988
ఫారెస్ట్ రేంజర్	: 9440810259
మున్సిపల్ ఏఈ	: 9849906597
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	: 9100121419
ఈవోపీఆర్డీ	: 9848727127
పట్టణ ఎస్ఐ	: 8333955962
పట్టణ ఎస్ఐ	: 8333014489
రూరల్ ఎస్ఐ	: 9440796241
ఏపీవో	: 8500879340
టౌన్‌ప్లానింగ్ అధికారి	: 9059190746

సినిమా గైడ్

వెంకటేశ్వర	10
శ్రీరామ	సప్తగిరి ఎల్ఎల్‌బి
నాగార్జున	హలో

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.10, పచ్చిమిర్చి: రూ.25, బెండ:రూ.20, దొండ:రూ.20, బంగాళదుంప: రూ.15, దోస:రూ.20, వంకాయలు: రూ.20, బీర:రూ.30, క్యారెట్:రూ.40, బీట్‌రూట్:రూ.30, ఉల్లిగడ్డలు:రూ.40 కీర: రూ.40, కాకర:రూ.25, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.5, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 9985411201

ముందుచూపున్న నేత చంద్రబాబు

జన్మభూమి ప్రారంభ సభలో ఎమ్మెల్సీ మాణిక్య వరప్రసాద్

మాచర్ల, జనవరి 2: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందు చూపున్న నేత అని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. పట్టణంలోని 1, 2, 3 వార్డులకు సంబంధించి వీరభద్రాపురం ఎంపీపీ స్కూల్లో జరిగిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. చంద్రబాబు పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి మాట్లాడుతూ పేదలు సమస్యలను గ్రామసభల దృష్టికి తీసుకువస్తే పరిష్కారమవుతాయన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి జన్మభూమి- మా ఊరు ప్రతిజ్ఞ చేశారు. అలాగే, మాచర్ల మండలంలోని కంభంపాడులో చలమారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ, పార్వతయ్య, రంగా సత్యం, గట్ల కోటిరెడ్డి, మోరా భాస్కరరెడ్డి, సాంబిరెడ్డి, జక్కా నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, సానికొమ్ము పుల్లారెడ్డి, నేరేటి వీరాస్వామి యాదవ్, దరియాబీ, శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం గాదె కిరీటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి-మా ఊరు ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్సీ మాణిక్య వరప్రసాద్, టీడీపీ నేతలు

సద్వినియోగం చేసుకోండి...

వెల్దుర్తి, జనవరి 2: మండలంలో జరుగుతున్న జన్మభూమి-మా ఊరు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం మండలంలోని గంగలకుంట, గొట్టిపాళ్ల గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. గంగలకుంటలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యలను గ్రామసభల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఎంపీపీ పాఠశాలలో వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. నూతనంగా మంజూరైన 40 నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సభలో ఇన్‌చార్జి ఎంపీడీవో సుగుణ, ఏఈ శ్రీనివాసరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగశ్రీనివాస్, ఏవో లక్ష్మారెడ్డి, ఏఈవో శివకృష్ణ, సర్పంచ్ పాపారావు, టీడీపీ నాయకులు రాజబోయిన మధుసూదన యాదవ్, కోట య్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి: రేషన్‌కార్డులను అందజేస్తున్న తహసీల్దారు వెంకటేశ్వరరావు

పాలువాయి గేటు, గోలిలో..

రెంటచింతల, జనవరి 2: మండలంలోని పాలువాయి గేటు, గోలి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో స్పెషలాఫీసర్ శివన్నారాయణ పాల్గొన్నారు. పాలువాయి గేటులో 140, గోలిలో 64 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించారు. ఎంపీడీవో శ్రీదేవి, తహసీల్దారు లెవి, సర్పంచ్‌లు గొళ్లమూరి పద్మజ, అంజి, ఎంపీపీ జీజాతుల స్వానాయక్, త్రిపుర గోవర్ధనరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరస్వామికి అన్నాభిషేకం

దుర్గి, జనవరి 2: దుర్గిలోని నాగేశ్వర నగరేశ్వర ఓంకారేశ్వర ఆలయంలో భ్రమరాంబ సమేత నాగేశ్వరస్వామికి మంగళవారం అన్నాభిషేకం నిర్వహించారు. ఆరుద్రోత్సవం సందర్భంగా ముందుగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం దాకా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు వెల్లటూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు కపలవాయి పెద మల్లయ్య, కృష్ణమూర్తి, సూర్యనారాయణ, బలుసు అప్పారావు పర్యవేక్షించారు.



సమస్యల పరిష్కారానికే..

గురజాల, జనవరి 2: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి-మా ఊరు గ్రామసభలు ప్రభుత్వం నిర్వహిస్తోందని జన్మభూమి కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు అన్నారు. ఐదో విడత జన్మభూమి గ్రామసభ మంగళవారం పులిపాడులో ప్రారంభించారు. ముందుగా జన్మభూమి-మావూరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నూతనంగా మంజూరైన 254 రేషన్ కార్డులు, 284 స్కాలర్‌షిప్‌లు, 8 పెన్షన్లు, 3 పవర్‌స్ప్రేయర్లు లబ్ధిదారులకు అందజేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మేరికమలమ్మ, గనిపల్లి శ్యామ్, తహసీల్దారు డి వెంకట్, స్పెషలాఫీసర్ రవిబాబు, ఈవోపీఆర్డీ మావులూరి మోషే, గ్రామ సర్పంచ్ చిన్నం వెంకటనరసమ్మ అమరలింగయ్య, ఎక్సైజ్ సీఐ భుజంగరావు, సీఐ వై రామారావు, ఏపీఎం వెంకట్రావు, ఏపీవో మల్లికార్జున్, ఐనాల నాగయ్య, మద్దినేని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్యామరాజపురం, ధర్మవరంలలో..

దుర్గి, జనవరి 2: మండలంలోని శ్యామరాజపురం, ధర్మవరం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు ఐదో విడత గ్రామసభలు నిర్వహించారు. అధికారులు రెండు బృందాలుగా విడిపోయి ఆ రెండు గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం దాకా సభలు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఈ సభల్లో స్పెషలాఫీసర్ ఏసురత్నం, ఎంపీడీవో అజీరాదేవిక, తహసీల్దారు శివన్నారాయణమూర్తి, జడ్పీటీసీ కొనకంచి హైమావతి, టీడీపీ నేత శెట్టిపల్లి యలమంద, పంచాయతీ సర్పంచ్ చిరుమామిళ్ల మధుసూదనరావు, ఇన్‌చార్జి సర్పంచ్ ఒట్టికొండ వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



గురజాల: గ్రామసభలో మాట్లాడుతున్న జన్మభూమి కమిటీ చైర్మన్ కాంతారావు

క్లుప్తంగా..

భూమిపూజ

గురజాల, జనవరి 2: మండలంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయానికి మంగళవారం రాత్రి జిల్లా న్యాయమూర్తి ఎన్ సత్యశ్రీ భూమిపూజ నిర్వహించారు. పట్టణంలోని కోర్టు పక్కన రెవెన్యూ అధికారులు కేటాయించిన ఐదున్నర సెంట్లలో ఈ భవనం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షుడు చిట్టం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ భూమిపూజలో ఆర్డీవో మురళి, టీడీపీ సీనియర్ నేత పులుకూరి కాంతారావు, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు జమ్మిగుంపుల రామారావు, గనిపల్లి శ్యామ్, సీఐ వై రామారావు, ఎక్సైజ్ సీఐ భుజంగరావు, బిక్కి జురంధరరావు, అమ్మిరెడ్డి రామారావు, డివిజనల్ సర్వేయర్ విజయకుమార్, సభ్యులు ఆర్ వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సోమనాథశర్మ, ఆచారి, బత్తుల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కక్షిదారులకు సత్వరన్యాయం

గురజాల లీగల్, జనవరి 2: కక్షిదారులకు సత్వరన్యాయం అందించాలని గురజాల పదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎన్ సత్యశ్రీ అన్నారు. ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి అజయ్‌కుమార్ బదిలీపై మాచర్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వెళ్తున్న సందర్భంగా సబ్ కోర్టు హాల్లో మంగళవారం జరిగిన వీడ్కోలు సభలో ఆమె మాట్లాడారు. పీడీఎం కోర్టు న్యాయమూర్తి జె శ్యామ్‌కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జోత్స్నాదేవి, ఏజీపీ ఎన్ కల్పన కూడా మాట్లాడారు. సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె కాశీ విశ్వనాథం అధ్యక్షత వహించారు. అనంతరం అజయ్‌కుమార్‌ను సన్మానించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె హరిసత్యనారాయణ, జనరల్ కార్యదర్శి ఎస్‌కె జానీబాషా, కోశాధికారి కె ప్రభుదాసు, సబ్‌కోర్టు ఏపీపీ రాజు, సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కెవి నాగార్జున, వై వెంకటేశ్వర్లు, హనుమంతురావు, సౌభాగ్య రాజు, ఎన్ శ్యామల, డి జ్ఞాన సుందరి, ఎం ప్రసాదరావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, చలమరాజు, సురేష్ తదితరులున్నారు.

కింది కోర్టు శిక్ష ఖరారు

కింది కోర్టు విధించిన శిక్షను ఖరారు చేస్తూ గురజాల పదో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎన్ సత్యశ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. ఏపీపీ కె కాశీవిశ్వనాథం కథనం ప్రకారం పిడుగురాళ్ల మండలం గుత్తికొండ గ్రామానికి చెందిన జి యలమంద 2013 మే 13న గాదెవారిపల్లెలో శుభకార్యానికి కుటుంబసభ్యులతో కలిసి రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి నకరికల్లు నుంచి కారంపూడి వైపు వెళ్తున్న తుఫాన్ వాహనం ఐదేళ్ల రేవతిని ఢీకొట్టడంతో మృతి చెందింది. దీనిపై పిడుగురాళ్ల పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణ జరగగా 2017 ఏప్రిల్ 16న అప్పటి న్యాయమూర్తి సుజాత నిందితుడు కారంపూడి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన వీ సాగర్‌కు సంవత్సరం జైలు, రూ. 1000 జరిమానా విధించారు. దీనిపై నిందితుడు గురజాల పదో అదనపు జిల్లా కోర్టుకు అప్పీలు చేసుకోగా మంగళవారం తీర్పునకు వచ్చింది. కిందికోర్టు విధించిన శిక్షనే ఖరారు చేస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరిస్తూ అప్పీలును కొట్టివేశారు.

'కమిషన్' బిల్లుతో
ఆరోగ్య సేవలకు నష్టం

● బిల్లు ఉపసంహరణకు ఐఎంఏ డిమాండ్ ● జిల్లాలో మూతపడ్డ ప్రైవేటు వైద్యశాలలు ● ఆందోళనకు జూనియర్ డాక్టర్ల మద్దతు

గుంటూరు (మెడికల్), జనవరి 2 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లుతో సామాన్యుల ఆరోగ్య సేవలకు విఘాతం ఏర్పడుతుందని, వైద్యవిద్యార్థులు కూడా తీవ్రంగా నష్టపోతారని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) నగర శాఖ ఆందోళన వ్యక్తంచేసింది. కేంద్రం తన నిర్ణయం ఉపసంహరించుకొని, భారత వైద్య మండలిని యథాతథంగా కొనసాగించాలని విజ్ఞప్తిచేసింది. ఐఎంఏ జాతీయశాఖ ఇచ్చిన పిలుపు మేరకు నేషనల్ మెడికల్ కమిషన్ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని కోరుతూ మంగళవారం జిల్లావ్యాప్తంగా ఐఎంఏ డాక్టర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. పలు ప్రైవేటు వైద్యశాలలు మూతపడ్డాయి. ఓపీ విభాగాలను మూసివేసి, అత్యవసర కేసులకు మాత్రం చికిత్సలు అందించారు. జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఐఎంఏ నగర అధ్యక్షుడు జి.వేణుగోపాల్, కార్యదర్శి ఆవుల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.నందకిషోర్, ప్రతినిధులు ఎన్.కిషోర్, జి.బాబూరావు, పీవీ రాఘవశర్మ, ఈదర కృష్ణమూర్తి, వై.సుబ్బరాయుడు, టి.సేవకుమార్ తదితరులు నిరసన ప్రదర్శనకు నాయకత్వం వహించారు. పెద్ద సంఖ్యలో డాక్టర్లు గుంటూరు ప్రభుత్వాస్పత్రికి చేరుకొని అక్కడ నిరసన చేపట్టారు. వీరికి ఏపీ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆబ్జుడా) జీజీహెచ్/జీఎంసీ శాఖ పూర్తి మద్దతు ప్రకటించింది. గుంటూరు వైద్య కళాశాల మెడికల్ విద్యార్థులు, హౌస్ సర్జన్లు నిరసనలో పాల్గొన్నారు.అనంతరం ఐఎంఏ నగర కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లారు. కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ ప్రదర్శనలో ఏపీ మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.



ప్రభుత్వాస్పత్రిలో జూడా, ఐఎంఏ డాక్టర్ల నిరసన ప్రదర్శన

వారం రోజుల పాటు బంద్ చేద్దాం...

'ఎంసీఐను రద్దు చేయవద్దని, నేషనల్ కమిషన్ వద్దని కేంద్ర ప్రభుత్వం వద్ద మనం ప్రాధేయపడాల్సిన అవసరం లేదు. దేశవ్యాప్తంగా వారం రోజులు అన్ని ప్రైవేటు వైద్యశాలలు మూసివేస్తే రెండో రోజే కేంద్రం దిగివస్తుంది. మనపై ఎస్మా ప్రయోగించినా, మరొకటి ప్రయోగించినా భయపడవద్దు' అని ఐఎంఏ గుంటూరు వైద్యులు పిలుపునిచ్చారు. ఈ మేరకు భారత్ బంద్‌కు పిలుపునివ్వాలని ఐఎంఏ జాతీయ శాఖ కార్యవర్గానికి లేఖ రాయాలని నిర్ణయించారు. ఇటీవల కర్నాటక రాష్ట్రంలో ఇదేవిధమైన బంద్‌తో అక్కడి డాక్టర్లు విజయం సాధించిన విషయం వారు గుర్తుచేశారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో డాక్టర్లు పాల్గొన్నారు.

బ్రిడ్జ్ కోర్సు ఉపసంహరించుకోవాలి

సమావేశంలో పలువురు డాక్టర్లు మాట్లాడారు. కేంద్రప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. భారత వైద్య మండలిని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్‌చేశారు. అప్రజాస్వామికంగా, అసంబద్ధంగా నేషనల్ మెడికల్ కమిషన్ ఏర్పాటును చేయడాన్ని కేంద్రప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. ఆయుష్ డాక్టర్లకు ఏడాది వ్యవధి గల బ్రిడ్జ్ కోర్సు ద్వారా ఎంబీబీఎస్ గుర్తింపు ఇవ్వడం అసమంజసమన్నారు. బ్రిడ్జ్ కోర్సు ఏర్పాటుచేసే పక్షంలో జాతీయ స్థాయిలో నీట్ ఎగ్జామ్ పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. ఆయుష్ ...ఏ జీ డాక్టర్లకు దొడ్డిదారిన ఎంబీబీఎస్ పట్టా ఇవ్వాలనే నిర్ణయం వెనుక భారీ ఆర్థిక కుంభకోణం ఉందని వారు అనుమానం వ్యక్తం చేశారు. ప్రైవేటు వైద్య విద్యపై ప్రభుత్వ నియంత్రణ కరువు అవుతుందని, పీజీ, యూజీ సీట్లకు మరింత రెక్కలు వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జ్ కోర్సు నిర్ణయం ఉప సంహరించుకోవాలని కోరారు.

పత్తి విత్తన తయారీ కేంద్రాల్లో తనిఖీలు

● శాంపిల్స్ సేకరించిన వ్యవసాయ శాఖ అధికారులు


శాంపిల్స్‌ను సేకరిస్తున్న అధికారులు

గుంటూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అనుమతి లేని బిజి-3 పత్తి విత్తనాలను తయారు చేస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ పత్తి విత్తనాల నిల్వలను పరిశీలించి శాంపిల్స్ సేకరించాలని ఆదేశించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పత్తి విత్తనాల తయారీకేంద్రాల్లో మంగళవారం స్పెషల్ స్క్వాడ్ టీమ్‌లు తనిఖీలు నిర్వహించాయి. దేశవ్యాప్తంగా ఈ ఏడాది పింక్ బోల్‌వామ్‌తో పత్తి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. కేంద్రప్రభుత్వ అనుమతి లేకుండా కార్పొరేట్ కంపెనీలు బిజి-3 పత్తి విత్తనాలను మార్కెట్‌లో యథేచ్ఛగా అమ్మినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పత్తి రైతులు రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పింక్ బోల్‌వామ్‌తో సుమారు రూ. 2వేల కోట్ల వరకు నష్టపోయారు.


గిడ్డంగుల్లో పత్తి విత్తనాలను పరిశీలిస్తున్న అధికారులు

శాంపిల్స్ సేకరణ

గుంటూరు-నరసరావుపేట వయా ఫిరంగిపురం రోడ్డులో పత్తి విత్తనాల గిడ్డంగుల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. చుట్టుగుంట సెంటర్‌లోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ఏడీలు ఎం.గోపాల్, పీఆర్ శ్రీధర్‌రెడ్డి, కలెక్టరేట్‌లోని వ్యవసాయశాఖ ఏవో రమణకుమార్, ఫిరంగిపురం మండల వ్యవసాయ శాఖ అధికారి బ్రహ్మారెడ్డి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. గిడ్డంగుల్లో నిల్వ ఉంచిన పత్తివిత్తనాల నుంచి శాంపిల్స్ సేకరించినట్లు ఏవో రమణకుమార్ విలేకరులకు తెలిపారు. శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు. బిజి-3 అవశేషాలు ఉన్నట్లు తేలితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

మామూళ్లతో.. ముందుకు

● అక్రమాలకు అండగా వ్యవసాయ శాఖ
● జిల్లాలో నకిలీ, కల్తీ వ్యాపారుల ఇష్టారాజ్యం
● లైసెన్సుల నుంచి శాంపిల్స్ వరకూ ముడుపులే
● అడిగినంత ఇవ్వకపోతే నాణ్యత లేదని దాడులు
● ముడుపుల స్వీకరణలో ఉద్యోగుల రెండెంకెల వృద్ధి

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

రైతు బాగుంటే మనం బాగుంటాం.. దేశం బాగుంటుందని అందరూ చెప్తున్నారు. రెండు అంకెల వృద్ధే లక్ష్యంగా వ్యవసాయశాఖ పని చేయాలని పాలకులు నిర్దేశించారు. అయితే బాగుండాలి.. రెండెంకెల వృద్ధి లక్ష్యాలను వ్యవసాయశాఖ ఉద్యోగులు రైతులకు సంబంధించి కాకుండా తమసొంతానికి ఆపాదించుకున్నారు. మామూళ్లు పుచ్చుకుంటూ రైతులను ముంచే కల్తీ, నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల వ్యాపారులకు సాయం చేస్తున్నారు. దీంతో వ్యవసాయశాఖలో క్షేత్రస్థాయిలోని చిరుద్యోగి నుంచి కీలక అధికారి వరకు కాసుల్లో మునిగి తేలుతున్నారు. ఎరువులు, పురుగు మందులు,విత్తనాల వ్యాపారుల నుంచి భారీగా మామూళ్లు పుచ్చుకుంటూ పనితీరులో ప్రగతి చూపుతున్నారు. ఈ మామూళ్ల వ్యవహారం పల్లెల్లో ఎక్కువగా ఉంటుండగా, పట్టణాల్లో కొంత తక్కువగా ఉంటుంది.వ్యవసాయశాఖలో ప్రధానంగా కొంతమంది ఉద్యోగులు మామూళ్ల కోసమే పని చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. లైసెన్సుల నుంచి అనుమతుల వరకు.. శాంపిల్స్ సేకరణ నుంచి.. వాటి వివరాలు అందించేందుకు.. ఇంకా అవసరమైతే శాంపిల్స్ మార్చినందుకు పెద్దమొత్తంలో ముడుపులు తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

● ఎరువులు, విత్తనాల లైసెన్సులు మూడేళ్ళకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి. గ్రామాల్లో ఎరువులు, పురుగు మందులు, విత్తనాల వ్యాపారులకు లైసెన్సులు ఇవ్వాలంటే రూ.15వేల నుంచి రూ.20వేలు,పట్టణ ప్రాంతాల్లో రూ.7,500 నుంచి రూ.10 వేలు చెల్లించాలి.

● బయోలు అమ్మే వ్యాపారులు ప్రతి కంపెనీ సరుకు కు రూ.5 వేలు చొప్పున చెల్లించాలి. ఆ కంపెనీ యజమాని మండల, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో ఉండే అధికారులకు ప్రత్యేకంగా సమర్పించుకోవాలి.

● ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చే సూక్ష్మ ఎరువులు అమ్మే వ్యాపారులు కూడా అధికారులకు మామూళ్లు తప్పనిసరిగా ఇవ్వాల్సిందే. మామూళ్లు ఇవ్వకపోతే నాణ్యత లేదని అధికారులు కొర్రీలు వేస్తారు. కొంత మంది దారికిరాకపోతే శాంపిల్స్ పేరుతో సమస్యలు సృష్టించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

● ఎరువులు, పురుగు మందులు, విత్తనాల షాపులు, గిడ్డంగుల్లో వ్యవసాయశాఖ ఉద్యోగులు శాంపిల్స్ సేకరించాలి. అయితే షాపు, కంపెనీ యజమానుల సూచనలకు అనుగుణంగా శాంపిల్స్ తీస్తున్నారు. మిర్చి విత్తనాల్లో హైబ్రిడ్ రకాలలో శాంపిల్స్ తీయడం లేదు. హైబ్రిడ్ మిర్చి విత్తనాలు కిలో రూ.లక్ష వరకు అమ్మాయి. అందువల్ల హైబ్రిడ్ రకాల్లో శాంపిల్స్ తీయడం లేదు. ప్రధానంగా మిర్చిలో నాటు రకాలలో శాంపిల్స్ తీస్తున్నారు. షాపులో శాంపిల్స్ తీయకపోతే ఒక రేటు.. శాంపిల్ తీస్తే మరొక రేటు అనే విధంగా ఒప్పందాలు ఉన్నాయి. సేకరించిన శాంపిల్స్‌ను ఏ ల్యాబ్‌కు పంపుతున్నారో చెప్పడానికి మామూళ్లు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల లాంచెస్టర్ రోడ్డులో జేసీ దాడులు చేసి పట్టుకున్న కల్తీ బయోల శాంపిల్స్‌ను జేడీ కార్యాలయంలో మార్చినందుకు రూ.15 లక్షల వరకు చేతులు మారినట్లు తెలిసింది. ఏటుకూరురోడ్డు గిడ్డంగిలో హైదరాబాద్‌కు చెందిన రూ.10 లక్షలు బయోలను అధికారులు గుర్తించారు. అయితే ఇక్కడ శాంపిల్స్ తీయకుండా ఇదే సంస్థకు చెందిన కొర్నెపాడులోని బ్రాంచ్‌లో శాంపిల్ తీశారు. ఇందుకు పెద్దమొత్తంలో ముడుపులు ముట్టినట్లు సమాచారం.

● ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు నిల్వ చేయడానికి వ్యాపారులు గిడ్డంగులు తీసుకుంటున్నారు. ప్రధానంగా అనుమతి లేని సరుకు గిడ్డంగుల్లో నిల్వ చేసి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు.

అధికారుల హల్‌చల్..

రైతులకు సాగుకు సంబంధించి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయశాఖ అధికారులు అవినీతికి, అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మామూళ్లు తీసుకుంటూ నకిలీలకు, కల్తీలకు పచ్చ జెండా ఊపుతున్నారనే విమర్శలున్నాయి. రైతులు ఈ నకిలీలు, కల్తీలతో నిండా మునిగి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఈ శాఖ ఉద్యోగులు చలించడంలేదు. అక్రమ వ్యాపారులకే అండా ఉంటూ లక్షలు జేబులో వేసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇటీవల జిల్లాలో పట్టుబడుతున్న నకిలీ ఎరువులు, పురుగుమందులు, కల్తీ విత్తనాలే ఇందుకు సాక్ష్యమని పలువురు చెపుతున్నారు. వ్యవసాయశాఖ ఉద్యోగులు నిబంధనలకు అనుగుణంగా పని చేస్తే ఇలాంటి వాటికి ఆస్కారం ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఓ యువ ఏడీ వ్యవసాయశాఖ జిల్లా కార్యాలయాన్ని శాసిస్తున్నారనే ఆరోపణలున్నాయి. జిల్లాలో ఏ ప్రాంతంలో కల్తీలు, నకిలీలు వెలుగులోకి వచ్చినా వెంటనే ఆ ఏడీ రంగంలోకి దిగి వ్యవహారాన్ని సెటిల్ చేస్తారని సమాచారం. యువ ఏడీలు, ఏవోలు జిల్లాలోని కల్తీ ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, బయోల వ్యాపారులకు గాడ్ ఫాదర్లుగా కొనసాగుతున్నారు. వీరి నెల ఆదాయం రూ.5 లక్షలకు పైగానే ఉంటుంది. ప్రధానంగా పల్నాడులో కొందరు ఏవోలు కల్తీ బయో కంపెనీని నిర్వహిస్తున్నారని సమాచారం. పల్నాడులో ఏ ఎరువుల వ్యాపారి అయినా వీరి సరుకే అమ్మాలి. సరుకు తీసుకోకపోతే వ్యాపారికి చుక్కలు చూపిస్తారనే ఆరోపణలున్నాయి.

ఏఎన్‌యూ క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా
నాగసాయి అభినయ్



గుంటూరు (క్రీడలు), జనవరి 2 : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రికెట్ టీమ్ కెప్టెన్‌గా ఎస్.నాగసాయి అభినయ్ ఎంపికయ్యాడు. గుంటూరు జిల్లాకు చెందిన నాగసాయి అభినయ్ 2010లో క్రికెట్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. 2012లో అండర్ -14లో అద్భుతంగా రాణించాడు. 2015లో అండర్ -16 జిల్లా తరపున మరోసారి ఎంపికయ్యాడు. 2016లో అండర్ -19, 2017లో అండర్-23 విభాగాల్లో ఎంపికై సత్తాచాటాడు. 2015లో అండర్-16 స్టేట్ బీ టీమ్‌లో ఎంపికై అత్యధిక పరుగులు సాధించాడు. 2016లో జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. హిందూ కళాశాలలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న అభినయ్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే పట్టుదలతో కోచ్‌ల వద్ద మెలకువలను నేర్చుకుంటూ ఆటలో పరిణితి సాధిస్తున్నాడు. విజయనగరంలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు పాల్గొనే ఏఎన్‌యూ జట్టుకు అభినయ్ కెప్టెన్‌గా ఎంపిక అవడంపై ప్లేయర్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంఆర్‌కె పరమహంస, జీఆర్‌సీ సెక్యూరిటీ పి.శరత్‌కుమార్, ఎస్.సుబ్రమణ్యం, ఎస్.నాగరాజు, కార్ల రమేష్, పి.రాజేశ్వరరావు, ఎస్.శోభన్‌బాబు, మురళీ తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రకృతికి.. కాలుష్య కాటు



ప్రసంగిస్తున్న సుభాష్ పాలేకర్



భోజనం చేస్తున్న మహిళా రైతులు



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న రైతులు

- రసాయనిక ఎరువులు, పురుగుమందులతో చేటు
- అనావృష్టికి ఇదీ ఓ కారణం
- సేంద్రియం పేరుతో రైతులను దోచుకుంటున్న సంస్థలు
- శిక్షణ తరగతుల్లో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 2, (ఆంధ్రజ్యోతి): వాతావరణ కాలుష్యానికి రసాయన ఎరువులు, పురుగు మందులే ప్రధాన కారణమని పెట్టుబడి లేని సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురు బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో మంగళవారం ప్రకృతి సేద్యంపై మూడో రోజు శిక్షణ తరగతులు కొనసాగాయి. పాలేకర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల వ్యర్థ పదార్థాలను పంట పొలాల్లో దగ్ధం చేయడం వల్ల ఆ పొగ గాలిలో కలిసి తేమ శాతం తగ్గి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నట్లు చెప్పారు. ఢిల్లీ, హరియాణా ప్రాంతాల్లో రైతులు ఈ విధంగా చేయడం వల్ల వాతావరణ కాలుష్య సమస్య వచ్చిందన్నారు.

సేంద్రియం పేరుతో మోసం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని కొన్ని సంస్థలు సేంద్రియ పేరుతో రైతులను మోసగిస్తున్నట్లు చెప్పారు. సహజ వనరుల ద్వారానే వివిధ రకాల పంటల్లో చీడపీడలను నివారించుకో వచ్చన్నారు. అందుబాటులో ఉన్న సహజ వనరులను ఉపయోగించుకోవడమే పెట్టుబడి లేని వ్యవసాయం అన్నారు. జాతీయ స్థాయిలో ప్రకృతిసేద్యం అమలుచేస్తున్న రైతులు అన్ని విధాలుగా బలపడినట్లు చెప్పారు. కేరళలో కూడా సకాలంలో వర్షాలు రావడం లేదన్నారు. వాతావరణంలో సమతుల్యత లోపించడం వలనే ఈ సమస్యలు వచ్చాయన్నారు.



హాజరైన ప్రకృతి సేద్యం ఉద్యోగులు

రైతుల్లో అవగాహన పెంచాలి

ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలని వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి లేని ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రకృతి సేద్యం విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాల వారిగా కొన్ని ప్రాంతాలను దత్తత తీసుకొని ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. వ్యవసాయశాఖ సలహాదారుడు పెండేకంటి విజయ కుమార్ మాట్లాడుతూ ప్రకృతి సేద్యం వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు. శిక్షణా తరగతుల్లో ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, వ్యవసాయ శాఖ జేడీ విజయ భారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం జిల్లా అధికారి రామ్మోహన్ తదితరులు ప్రసంగించారు. జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత భవనం జయరామిరెడ్డి (తాళ్లూరు), జీడీసీసీబీ విశ్రాంత మేనేజర్ పట్టాభి, సీపీఎం జిల్లా మాజీ కార్యదర్శి ఈదా మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆచరిస్తే పోలా..

'ఏ పెట్టుబడి పెట్టకుండా పంటలు పండుతాయంటున్నారు.... ఇది సాధ్యమేనా... సాధ్యమైతే... శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు ఎందుకు...?' అంటూ కొందరు రైతులు ప్రశ్నించారు. సుమారు నాలుగు దశాబ్దాల నుంచి వ్యవసాయ రంగంలో కొనసాగుతున్న రైతులు అనేక మం ది తమ అనుభవాలను చర్చల్లో వెలిబుచ్చుతున్నారు. పాలేకర్ విధానాల ప్రయోగం చేసి ఎకరమో, రెండు ఎకరాల్లో వేద్దామంటే నష్టం వస్తే ఎవరు భరిస్తారని పిల్లలు ప్రశ్నిస్తున్నట్లు వృద్ధులు తెలిపారు. దీనికి పెట్టుబడి లేదు.. ముందు కొద్ది పంటలు వేసి మంచి ఫలితాలు వస్తే దశల వారిగా దీనిని పెంచుకోవచ్చు.. అంటూ కొంత మంది చెప్పారు.



ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్

శిక్షణకు ఐటీ రంగ యువకులు..

ఈ శిక్షణ తరగతులకు ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న ఐటీ రంగం నిపుణులు హాజరయ్యారు. వీరంతా ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణలో పాల్గొన్నారు. అమెరికా, ఇంగ్లండ్ ఇతర ప్రాంతాల్లో ఎంఎస్ పూర్తిచేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్నవారు పెట్టుబడిలేని వ్యవసాయం చేస్తామంటూ ముందుకురావడంపై సీనియర్ రైతులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

మంగళవారం ఉదయం అల్పాహారం బాగోలేదంటూ కొందరు రైతులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశా రు. దీంతో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల్లో నాణ్యతను పాటిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు. కొంతమంది మహిళలు సైతం భోజన ఏర్పాట్లపై పెదవి విరుస్తున్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహం

వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారు పెండేకంటి విజయకుమార్



ప్రకృతి సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు ఆ శాఖ ప్రభుత్వ సలహాదారుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి పెండేకంటి విజయ్‌కుమార్ అన్నారు. రైతుకు, వినియోగదారుడుకు, భూమికి, పర్యావరణానికి మేలు జరగాలనే భావనతో పెట్టుబడి లేని వ్యవసాయంపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఆంధ్రజ్యోతితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. '2017లో లక్షా 40వేల మంది రైతులను ఈ రంగాలోకి తెచ్చి మెరుగైన ఫలితాలు సాధించాం. వరిలో 10 నుంచి 20శాతం, వేరుశనగలో 30శాతం, రాగిలో 30శాతం అధిక దిగుబడులు సాధించాం. ఈ సంవత్సరం మొదటి దశలో 5లక్షల రైతులను ప్రకృతి సేద్యంలోకి మలచాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఈ సేద్యానికి శాస్త్రీయత కల్పించాల్సి ఉంది. దీనికోసం అంతర్జాతీ, జాతీయ సంస్థలను భాగస్వామ్యం చేసి ఆదిశగా అడుగులు వేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కేవీవై) నిధులు ద్వారా రైతులో అవగాహన పెంచుతున్నాం. బెంగళూరుకు చెందిన అజిత్ ప్రేమ్‌జీ సంస్థ కూడా ఏపీలో ఈ రంగాన్ని మెరుగు పరచటానికి రూ.100కోట్లతో ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది..' అని వివరించారు.

యూకే నుంచి వచ్చా..

ప్రకాశం జిల్లా ఉలవపాడులో ప్రాథమిక విద్య పూర్తి చేసి.. చెన్నై ఐఐటీలో చదవి యూకేలో మొబైల్ సాఫ్ట్‌వేర్‌లో పనిచేస్తున్నాను. పండుగకు మా ఊరికి వస్తే అంతా కలుషితమే. ఈ పరిస్థితిలో ఊళ్లోనే ఉండి వ్యవసాయం చేసుకుందామనుకుటున్నా. ఇంట్లోవారు వద్దంటున్నారు.. అయినా ఒప్పిస్తా. ప్రకృతి సేద్యం వల్ల కచ్చితంగా మంచి ఫలితాల ఉండటంతో పాటు కాలుష్య నివారణ ఉంటుందని బలంగా నమ్ముతున్నా.



- సీహెచ్ కోటిలింగయ్య, ఎన్నారై

11ఏళ్లు అమెరికాలో ఉద్యోగం చేశా..

మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన నేను అమెరికాలో 11ఏళ్లు ఉద్యోగం చేశా. మహబూబ్‌నగర్‌లో భూములు కొన్నా... అక్కడ ప్రకృతి సేద్యంతో వ్యవసాయం చేయాలనుకుంటున్నా. సుభాష్ పాలేకర్ పెట్టుబడి లేని వ్యవసాయ అంశాలను ఇంటర్‌నెట్‌లో పరిశీలించా. అవి ఎంతో నచ్చాయి. ఈ ఏడాది నుంచి పె ట్టుబడి లేని వ్యవసాయం చేయాలని భావిస్తున్నా.



- కే అర్జున్‌కుమార్ ఐటీ ఉద్యోగి, బెంగళూరు

గో ఆదారిత వ్యవసాయమే మేలు

వ్యవసాయంలో గోవుల పాత్ర మరవ లేనిది... దీనిని ఇస్కాన్ సంస్థ ఎప్పుడో గుర్తించింది. ఎంసీఏ పూర్తి చేసిన తరువాత ఇస్కాన్‌లో కొనసాగుతున్నా. ప్రస్తుతం చీరాల కేంద్రంలో ఉన్నా... మా సంస్థలో గో ఆధారిత వ్యవసాయ విభాగం ఉంది. దాని ద్వారా రైతుల్లో అవగాహన కల్పిస్తున్నాం. మా సంస్థ ద్వారా 108గ్రామాల్లో ఈ విధానం అమల్లో ఉంది. దీనిని మరింత వృద్ధి చేస్తాం.



- సిద్దా బలరాందాసు

కేజీ పెసలు రూ.85కు విక్రయించా..

నేను నాకున్న పొలంలో శాంపిల్‌గా అరెకరంలో పెట్టుబడి లేని వ్యవసాయ పద్ధతిలో పెసర సేద్యం చేశా. 220 కేజీల దిగుబడి అయింది. వాటిని విడిగా కేజీ రూ.85కు అమ్మా. అప్పుడు బయట మార్కెట్ ధర కేవలం రూ.40మాత్రమే. ప్రకృతి సేద్యంతో దిగుబడి పెరగటంతో పాటు నాణ్యమైన ఉత్పత్తి వచ్చింది. ఆరెకరాల్లో పెసర, అముదం, వేరుశనగ, అరటి సాగు చేస్తున్నా. కేవలం కషాయాలతోనే చీడను ఎదుర్కొన్నా. కొన్ని కషాయాలను తయారుచేసి అమ్ముతున్నాను. ప్రకృతి సేద్యంతో భూమి బాగుపడింది.



- సీహెచ్ చిన్నప్ప, అనంతపురం

పురుగుమందులపై నమ్మకం పోయింది

ఖరీదైన పురుగుమందులు వాడుతున్నా అవి పనిచేస్తాయన్న నమ్మకం పోయింది. కల్తీ, నకిలీ విత్తనాలు, ఎరువులతో ఖర్చు పెరగటం తప్పా లాభసాటి లేదు. అందుకే ప్రతకృతి వ్యవసాయం గురించి తెలుసుకుందామని తరగతులకు వచ్చా. పద్ధతి అయితే బాగుంది. అచరణ సాధ్యమా కాదో వేచి చూడాలి.



- జంగా బసివిరెడ్డి, నిడమర్రు

ప్రేమోత్సాహంతోనే కార్యసిద్ధి

దివిసీమ శతక పుస్తకావిష్కరణలో చాగంటి



దివిసీమ శతకాన్ని ఆవిష్కరిస్తున్న చాగంటి కోటేశ్వరరావు, బుద్ధప్రసాద్, జొన్నవిత్తుల తదితరులు

అవనిగడ్డ, జనవరి 2 : ఏ కార్యక్రమం చేపట్టినా ఆ కార్యక్రమంపై పూర్తిస్థాయిలో ప్రేమతో కూడిన ఉత్సాహం ఉండాలని, అప్పుడే కార్యం సిద్ధిస్తుందని ప్రవచన సార్వభౌమ చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. సినీకవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు 108 పద్యాలతో కూడిన దివిసీమ శతకం పుస్తకావిష్కరణ కార్యక్రమం మంగళవారం కృష్ణాజిల్లా అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాప్రాంగణంలో ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చాగంటి అనుగ్రహ ప్రవచనం చేస్తూ పుస్తక పఠనంతోపాటు నిత్యం కొద్దిసేపైనా సంస్కృతీ, సాంప్రదాయాలకు సంబంధించిన పుస్తకాలను చదివితే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉద్బోధించారు. రచయిత జొన్నవిత్తుల మాట్లాడుతూ తరతరాలకు తెలుగుభాష జీవనదిలా ప్రవహించాలన్న తపనతోనే నేడు పలువురు కవులు ఆశిస్తున్నారని, ఆ తపనతోనే తాను గతంలో పలు పద్యాలను రచించినప్పటికీ దివిసీమ వైభవాన్ని తెలుసుకున్నానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర క్రీడ, యువజన ముఖ్య కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, కూచిపూడి నాట్యారామ ఛైర్మన్ కూచిభొట్ల ఆనంద్, అమెరికాకు చెందిన డా.తోటకూర ప్రసాద్, యక్కా వెంకట్, వామరాజు సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఐఈఏ సమావేశాలతో వర్సిటీకి ఖ్యాతి

● ఇది ఏఎన్‌యూ చరిత్రలోనే ఓ మైలురాయి ● సమష్టి కృషితోనే విజయవంతం ● వైస్ చాన్సలర్ రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ, జనవరి 2: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం చరిత్రలో భారత ఆర్థిక సంఘం సమావేశాలు ఓ మైలురాయిగా మిగిలిపోతాయని వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. డైక్‌మెన్ ఆడిటోరియంలో మంగళవారం ఐఈఏ విజయవంత సమావేశం జరిగింది. వీసీ మాట్లాడుతూ సమష్టి కృషితోనే ఈ సమావేశాలు విజయవంతం అయ్యాయన్నారు. వర్సిటీకి ఎనలేని ఖ్యాతి లభించిందన్నారు. గత ఏడాది నాక్ ఎ గ్రేడ్, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు రావడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో క్రీడల నిర్వహణలో ఉత్తమ వర్సిటీగా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఐఈఈ సమావేశాల వియవంతంలో కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఐఈఏ సమావేశాల విజయవంతానికి కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య ఎస్.విజయరాజ్, వైస్ ఛైర్మన్ ఆచార్య పి.నరసింహారావు, కార్యదర్శి డాక్టర్ వరదరాజన్, ఐఈఏ నోడల్ అధికారి పాండదాస, జిల్లా కలెక్టర్ కోన శశిధర్, ఎస్పీ విజయరావుకు కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ మాట్లాడుతూ సమావేశాలకు నియమించిన కమిటీలు, సభ్యులు నియమ నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం.కోటేశ్వరరావు, వర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఎంవిఎన్ శర్మ, గుంటూరు జిల్లా ఎకనామిక్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, నూటా అధ్యక్షులు డాక్టర్ జి.రోశయ్యలు మాట్లాడారు. అనంతరం జిల్లా ఎకనామిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్ తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య కె.రోశయ్య, ప్రిన్సిపాల్స్, ఆచార్య నూర్‌బాషా అబ్దుల్, ఆచార్య చందన్, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య జానకీ రామ్, వర్సిటీ పాలక మండలి సభ్యులు ఆచార్య కోడెల వెంకట్రావు, సీడీఈ డైరెక్టర్ ఆచార్య శంకరపిచ్చయ్య, ఎకనామిక్స్ విభాగపు కో ఆర్డినేటర్ కె.మధుబాబు, అన్ని కమిటీల కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు. వర్సిటీ పాలక మండలి సభులు, ఐఈఏ లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య ఎం.కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.





మాట్లాడుతున్న వీసీ ఎ.రాజేంద్రప్రసాద్, హాజరైన అధ్యాపకులు, పరిశోధకులు

ఉప కారాగారం హుళక్కే!

మంగళగిరి ఉపకారాగారం మూతపడి ఎనిమిదిన్నరేళ్లు కావొస్తోంది. శిథిలావస్థకు చేరిందనే కారణంగా మూసివేసిన ఈ ఉపకారాగారానికి తిరిగి ఆధునిక భవనసముదాయాన్ని నిర్మించాలన్న యోచన ఏళ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చడం లేదు. ఇన్నేళ్లుగా తగినన్ని నిధులు లేకనే జైళ్లశాఖ మంగళగిరి సబ్‌జైలు పునర్నిర్మాణాన్ని దాటవేస్తుందని అంటున్నారు.

● ఎనిమిదిన్నరేళ్ల క్రితం మూతపడిన సబ్ జైలు ● నిరుపయోగంగా విలువైన స్థలం ● ఈ స్థలం వినియోగంపై జైళ్ల శాఖ మల్లగుల్లాలు

మంగళగిరి, జనవరి 2: మంగళగిరి.. గుంటూరు నార్త్‌జోన్ పోలీసు సబ్ డివిజన్ కేంద్రంగా వుంది. దీనికితోడు, సీనియర్ సివిల్ జడ్జి హోదా కలిగిన కోర్టులను కలిగివుంది. మంగళగిరితో పాటు తాడేపల్లి, తుళ్లూరు, తాడికొండ మండలాలకు సంబంధించిన కేసులన్నింటినీ ఈ కోర్టులలోనే విచారించాల్సివుంది. దీంతో మంగళగిరి ఉప కారాగారంలో నిత్యం యాభైమందికి తగ్గకుండా రిమాండ్ ఖైదీలు వుండాల్సి వస్తుంది. ఇంతటి ప్రాధాన్యం కలిగివున్న ఉప కారాగారాన్ని మూసివేసి ఎనిమిదన్నరేళ్లుగా గుంటూరు జిల్లా జైలుకు తరలించి పూరుకున్నారు. దీంతో కక్షిదారులు, వారి తాలూకు బంధువులు, పోలీసు సిబ్బంది అనేక వ్యయప్రయాసలకు లోనుకావల్సివస్తుంది.


మంగళగిరి ఉప కారాగారం 1920 నుంచి కొనసాగుతూ వుండేది. దీనిని ఎనిమిదిన్నరేళ్ల క్రితం మూసివేశారు. ఈ కారాగారానికి సంబంధించిన 43 సెంట్ల స్థలాన్ని ఏరీతిగా ఉపయోగించుకోవాలన్న అంశమై జైళ్ల శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఇక్కడ తిరిగి నూతన భవనసముదాయంతో కూడిన ఉప కారాగారాన్ని నిర్మించాల్సిన అవసరం వున్నప్పటికీ అధికారులు ఆ యోచనను పూర్తిగా పక్కన పెట్టేశారనిపిస్తోంది. రాజధాని ఆవిర్భావం సందర్భంగానైనా ఇక్కడ తిరిగి ఉపకారాగారాన్ని యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సిన ఆవశ్యకత కనిపిస్తుంది. కానీ ప్రభుత్వ ఉన్నతాధికారులు మాత్రం సబ్‌జైలు నిర్మాణం పట్ల అంతగా ఆసక్తి చూపడంలేదనిపిస్తుంది.


1920లో నాటి బ్రిటీషు ప్రభుత్వం ప్రస్తుత తహశీల్దారు కార్యాలయ ఆవరణలో చతురస్రాకార పెంకుటిల్లు భవనాన్ని నిర్మించి.. అందులోనే అన్ని ముఖ్య కార్యాలయాలను ఏర్పాటు చేశారు. తహశీల్దారు, ఉప ఖజానా, పోలీసుస్టేషన్, ఉప రిజిస్ట్రారు కార్యాలయాలతో పాటు భవనానికి పూర్తి ఉత్తరంగా ఉపకారాగారాన్ని ఏర్పాటుచేశారు. అప్పట్లో దీనిలో 16మంది ఖైదీలు వుండేలా ఎనిమిది సెల్‌లకు స్థానం కల్పించారు. 1988లో సిబ్బంది కోసం మరో రెండు చిన్న గదులను నిర్మించారు. వందేళ్ల చరిత్రను చేరుకునే క్రమంలో ఉపకారాగార భవనం పైకప్పుతో పాటు గోడలు కూడ శిథిలమైపోయాయి. 2009లో దీనిని సందర్శించిన న్యాయ సేవాధికారసంస్థ ప్రతినిధులు ఉపకారాగారం దుస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ దానిని మూసేయాలని సిఫారసు చేశారు. దరిమిలా 2009 మే 31న ఉపకారాగారాన్ని మూసివేసి ఖైదీలను గుంటూరు జిల్లా కారాగారానికి తరలించారు. అప్పటికే ఇక్కడి రిమాండ్ ఖైదీల సంఖ్య రమారమి 50కి చేరింది. మంగళగిరి ఉపకారాగారానికి సంబంధించి ఎప్పుడూ 40 మందికిపైగా రిమాండ్ ఖైదీలు వుంటూనే వుంటారు. వీరిని విచారణ నిమిత్తం గుంటూరు జిల్లా కారాగారం నుంచి మంగళగిరి కోర్టులకు తీసుకువచ్చి తిరిగి తీసుకువెళ్లడం భద్రత దృష్ట్యా పోలీసులకు తలకు మించిన భారంగా మారింది. దీనిని పునర్నిర్మించాలని భావించిన జైళ్లశాఖ నూతన భవన నిర్మాణానికి రూ1.05కోట్లు ఖర్చు కాగాలవని అంచనాలను తయారుచేయించి ప్రభుత్వానికి నివేదించింది. ఆ తర్వాత దీనికి 2011లో రూ.15 లక్షల వ్యయంతో మరమ్మతులు జరిపించి పునఃప్రారంభించాలని కూడ అధికారులు నిర్ణయించారు. అంతలోనే ఉమ్మడిరాష్ట్రంలో మంగళగిరితో పాటు మరో నాలుగు చోట్ల ప్రత్యేక మహిళా సబ్‌జైళ్లను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అనివార్యమైన రాష్ట్ర విభజనతో ఆ ప్రతిపాదనలు తిరిగి బుట్టదాఖలయ్యాయి. రెండు, మూడు నెలల కిందట ఈ స్థలంలో జైళ్లశాఖ రాష్ట్రపరిపాలనా కార్యాలయం కోసం నాలుగు అంతస్తుల భవనం నిర్మించాలని ప్రతిపాదించారు. తాజాగా ఆ ప్రతిపాదనలను ఉపసంహరించుకుని దానిని విజయవాడలో నిర్మిస్తున్నారు. ఎప్పటికప్పుడు ఏదోకదానిని నిర్మించాలని ప్రతిపాదించడం... మళ్లీ వాటిని విరమించుకోవడం మామూలైపోయింది. ఈ విలువైన స్థలాన్ని ఏరీతిగా వినియోగించుకోవాలనే విషయమై జైళ్లశాఖ ఇంకా తర్జనభర్జనలు పడుతూనే వుంది. కానీ ఇక్కడ తిరిగి ఉపకారాగారాన్నే నిర్మిస్తే సబబుగా వుంటుందని కక్షిదారులు కోరుతున్నారు.



మూతపడిన సబ్‌జైలు ప్రధానగేటు

చరిత్రకు తాళాలు..





మొగల్రాజపురం(విజయవాడ), జనవరి 2: మొగల్రాజపురంలోని గుహలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. సిద్ధార్థ కళాశాల జంక్షన్ వద్ద, బోయపాటి మాధవరావు రోడ్డు మలుపులో, శివగిరి కొండకువెళ్లె దారిలో, మధు కళామండపం వద్ద, రెడ్ సర్కిల్ వద్ద ఉన్న గుహలు ఎప్పుడు చూసినా తాళాలు వేసే ఉంటున్నాయి. ఈ గుహలు కేంద్ర పురావస్తు శాఖ పరిధిలో ఉండడం వల్లే ఈ పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ గుహలు ఏ కాలం నాటివి, సందర్శన వేళలు ఎప్పుడు అనే వివరాలతో బోర్డులు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని సందర్శకులు కోరుతున్నారు.



న్యూ వేడుకలు

● ప్రతి పోలీస్‌స్టేషన్‌కు కేక్‌లు పంపిన రూరల్ ఎస్పీ


● పోలీస్‌శాఖలో నూతన ఒరవడికి అప్పలనాయుడు శ్రీకారం

గుంటూరు, జనవరి 2: పోలీస్ శాఖలో అనాధిగా వస్తున్న అనవసర వ్యవహారాలకు రూరల్ ఎస్పీ అప్పలనాయుడు చెక్ పెట్టారు. నూతన సంవత్సరం నుంచే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. సాధారణంగా నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఏటా పోలీస్ శాఖలో పై అధికారులను ప్రసన్నం చేసుకునే పరిస్థితికి చెక్ పెట్టారు. ఇక నుంచి జిల్లాలో ఇటువంటి పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం రోజున ఎస్ఐలు, సీఐలను కలిసి స్వీట్లు, పుష్పగుచ్ఛాలు అందజేస్తారు. ఆ తరువాత ఎస్ఐలు, సీఐలు డీఎస్పీని కలిసి అదే తరహాలో స్వీట్లు, పుష్పగుచ్ఛాలు అందిస్తారు. తదనంతరం వారంతా నేరుగా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఎస్పీని కలిసి మిఠాయిలు, పుష్పగుచ్ఛాలు వంటివి వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతారు. ఈ తతంగం పూర్తి కావడానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పడుతుంది. దీంతో నూతన సంవత్సరం రోజున వారు కుటుంబానికే కాక పోలీస్ స్టేషన్‌కు కూడా దూరమయ్యే పరిస్థితి ఉంటుంది. ఈ క్రమంలో ఏదైన ఘటన జరిగితే పోలీస్ శాఖ కంగారు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఈ విధానం పోలీస్ శాఖలో సంప్రదాయం అన్నట్లుగా కొన్ని దశాబ్దాలుగా వస్తుంది. అయితే ఈ విధానం ఎంత మాత్రం మంచిది కాదని రూరల్ ఎస్పీ స్పష్టం చేశారు. ఎవరూ పై అధికారులను కలవాల్సిన అవసరం లేదని, తమ వద్దకు రావాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. అంతేకాక నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకుని వారితో గడపాలని, స్టేషన్‌లో ఉంటూ సిబ్బందితో కలిసి ఆయా వేడుకలు జరుపుకోవాలన్నారు. అంతేకాక జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు రూరల్ ఎస్పీ అప్పలనాయుడు నేరుగా కేక్‌లు పంపారు. దీంతో పోలీస్ అధికారులు స్టేషన్‌లో సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అంతేకాక అధికారులంతా కొంత సమయం కుటుంబానికి కేటాయించారు. దీంతో పోలీస్ అధికారులతో పాటు వారి కుటుంబ సభ్యుల్లోనూ హర్షం వ్యక్తం అయింది. మొదటి సారిగా ఎస్పీ నేరుగా పోలీస్ స్టేషన్‌కు కేక్ పంపటంపై పోలీస్ సిబ్బందిలోనూ హర్షం వ్యక్తం అవుతుంది.


తెనాలిలో కేక్ కట్ చేస్తున్న వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.

రోబో స్పెషల్ పోలీస్



ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నపుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్రిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి
1. నార్‌అథ్‌మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి
1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
a) Network b) Design
c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
a) C b) Pascal c) Both of Above
d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
a) Networks b) Modules
c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
a) Object - Any entity that has state and behavior is known as an object.
b) Class - Collection of objects is called class. It is logical entity.
c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
a) A class is simply a representation of the type of object.
b) It is blueprint or plan or template that describes the details of an object.
c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
a) Object b) Inheritance
c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that ______:**
a) Object b) Interface
c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
a) Inheritance b) Object
c) Package d) None of These
9. **SRP stands for:**
a) Server Responsibility Principle
b) Single Responsibility Principle
c) Standard Responsibility Principle
d) None of These
10. **OCP stands for:**
a) Open Closed Principle
b) Open Class Principle
c) Organized Closed Principle
d) None of These
11. **LSP stands for:**
a) Local Substitution Principle
b) Liskov Substitution Principle
c) Labeled Substitution Principle
d) None of These
12. **DIP stands for:**
a) Domain Inversion Principle
b) Diodic Inversion Principle
c) Dependency Inversion Principle
d) None of These
13. **ISP stands for:**
a) Interface Segregation Principle
b) Internet Segregation Principle
c) Informal Segregation Principle
d) None of These
14. **OOP was practiced in the:**
a) 1970s b) 1980s
c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
a) 1930s b) 1960s
c) 1950s d) None of These
16. **Full form of DOS:**
a) Disk Operating System
b) Disk Operating Software



c) Digital Output System
d) None of These
17. **DOS file names are restricted to:**
a) 5 Characters
b) 6 Characters
c) 8 Characters
d) None of These
18. **OLE stands for:**
a) Operational Linking and Enabling
b) Object Linking and Enabling
c) Object Linking and Embedding
d) None of These
19. **Which shows the name of file:**
a) Title Bar b) Menu Bar
c) Standard Tool Bar
d) None of These
20. **Open, Print and Save display on:**
a) Menu Bar b) Standard Tool Bar
c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
a) Menu Bar b) Formatting Tool Bar
c) Standard Tool Bar
d) None of These
22. **Presentations made on:**
a) MS Word b) MS Excel
c) MS Power Point
d) None of These
23. **Slides prepares in:**
a) MS Word b) MS Power Point
c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
a) Data Base Management System
b) Document Base Management System
c) Digital Base Management System
d) None of These
25. **RDBMS means:**
a) Relational Data Base Management System
b) Reliable Data Base Management System
c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
a) World Wire Web
b) World Wide Web
c) World Width Web
d) None of These
27. **Full form of IP:**
a) Internet Programming
b) Internet Protection
c) Internet Protocol
d) None of These
28. **PPP stands for:**
a) Point Power Protocol
b) Point to Point Protocol
c) Power Point Presentation
d) None of These
29. **URL is:**
a) Uniform Resource Locator
b) Universal Region Locator
c) Uninterrupted Resource Locator
d) None of These
30. **KVM stands for:**
a) Keyboard Verstality in Mouse
b) Keyboard, Video, Mouse
c) Keyboard, Video, Music
d) None of These
31. **SAN refers to:**
a) Storage Area Network
b) Sample Annual Numbers
c) Search Access Network
d) None of These
32. **Full form of COMPUTER is:**
a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
d) None of These
33. **COBOL is:**
a) Common Business Oriented Language
b) Computer Basics in Other Language
c) Computer Business Oriented Language
d) None of These
34. **Ctrl + A is for:**
a) To Save b) To Select Whole Area
c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
a) To Italic b) To Redo
c) To Save d) None of These
36. **SIM means:**
a) Speed In Mobile
b) Special Identity Module
c) Subscriber Identity Module
d) None of These
37. **CPU is:**
a) Control Processing Unit
b) Computer Programming Unit
c) Central Processing Unit
d) None of These
38. **Cable TV network is example of:**
a) MAN b) LAN
c) VAN d) None of These
39. **RAM stands for:**
a) Read Access Memory
b) Random Access Memory
c) Rewritable Access Memory
d) None of These
40. **ROM stands for:**
a) Read Operating Memory
b) Random Oriented Memory
c) Read Only Memory
d) None of These
41. **Which device connects LAN to Internet :**
a) HTML b) Bridge
c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
a) Drawing a Picture
b) Talking On the Phone
c) Writing a Letter
d) None of These
43. **What do you do to start the slide show:**
a) Click on Go
b) Click on Slide Show Icon
c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
a) Ctrl + K b) Ctrl + T
c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
a) Ctrl + = b) Ctrl + -
c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
a) Ctrl + H b) Ctrl + K
c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
a) Press Shift + F7 b) Press F7
c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
a) Ctrl + F b) Ctrl + G
c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
a) Ctrl + H b) Ctrl + F
c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్


టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

Describe Darwin's theory of evolution

Heredity


1. What is a gene?

A. Gene is the unit of inheritance. Gene is the part of a chromosome which controls the appearance of a set of hereditary characteristics



2. What is meant by analogous organs? Taking a suitable example, explain how they support the theory of Organic Evolution.

A. Analogous organs are those organs which I have different basic structural design and developmental origin but have similar appearance and perform similar functions.



Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

3. What is a sex chromosome?

A. Sex chromosome is a chromosome that operates in the sex-determining mechanism of a species. Many animals have two different types of sex chromosomes. For example, in human there is a large X chromosome and a much smaller Y chromosome.

4. Define 'evolution'. Describe Darwin's theory of evolution.

A. Evolution is the sequence of gradual changes which take place in the primitive organisms over millions of years and new species are produced. Since, the evolution is of the living organisms, so it is called 'Organic Evolution'.

Darwin's theory of Evolution: Charles Robert Darwin gave the theory of evolution in his famous book, 'The Origin of Species'. The theory of evolution proposed by Darwin is known as 'The Theory of Natural Selection'. It is also called 'Darwinism'.

According to Darwin's theory of evolution: There is natural variation within any population and some individuals have more favourable variations than others.

1.Population remains fairly constant even though all species produce a large number of off springs.

2. This is due to 'competition' or struggle for existence between same and different species.

3. The struggle for survival within population eliminates the unfit individuals and those with 'favourable variations' survive and pass on these variations to their progeny to continue. This is called natural selection.

4. The favourable variations are accumulated over a long time period leading to the origin of a new species.

5. 'The sex of the children is determined by what they inherit from their father and not their mother'. Justify.

A. It is because a child who inherits an X chromosome from her father will be a girl and one who inherits a Y chromosome from his father will be a boy. But all children inherit a X chromosome from their mother regardless of whether they are boys or girls.

6. Define variation in relation to a species. Why is variation beneficial to the species?



A. Variation refers to the differences in the characters or traits among the individuals of a species.

Variations are beneficial to the species because:

1. They enable the organisms to adapt themselves in changing environment.
2. Variations form the basis of heredity.
3. They form the raw materials for evolution and development of new species.

7. Describe briefly four ways in which individuals with a particular trait may increase in a population.

A. The four ways in which individuals with a particular trait may increase in a population are as follows:

1. Sexual reproduction results into variations.
2. The individuals with special traits survive the attack of their predators and multiply while the other will perish.
3. Genetic drift provides diversity without any adaptation.
4. Variations in the species may lead to increased survival of the individuals.

8. What are fossils? What do they tell us about the process of evolution?

A. The remains of dead plants and animals which were buried under the rocks millions of years ago are called fossils.

Fossils tell us about the process of evolution. The fossils of different organisms have some features similar to one species while some features are similar to the other species. In this way, they show the link between two species. They tell us that one species evolves from the other.

9. Distinguish between acquired and inherited traits by giving one example of each. Why are traits acquired during the lifetime of an individual not inherited?

A. Acquired trait is a particular characteristic that is developed during the lifetime of an individual. Such characteristics are not genetically controlled and cannot be passed on to the next generation. Example: Loss of weight due to starvation.

Inherited trait is the transmission of particular characteristics from parents to their off springs, generation to generation. Such traits are genetically determined characteristic that distinguishes a person. Example: Colour of skin.


The acquired traits cannot change the DNA of the germ cells. Therefore, the acquired traits cannot be inherited over generations during the lifetime of an individual.

10. The human beings who look so different from each other in terms of colour, size and looks are said to belong to the same species. Why? Justify your answer.

A. Human beings are said to belong to the same species because of the following reasons:

1. DNA studies.
2. Number of chromosome is same,
3. All have a common ancestor.
4. They interbreed among themselves to produce fertile young ones of their own kind.

11. Give one example each of characters that are inherited and the ones that are acquired in humans. Mention the difference between the inherited and the acquired characters.



A. Eye colour or hair colour of a person is an example of inherited character whereas, body weight is an example of acquired character.


The basic difference between inherited and acquired character is that inherited character is passed on from parent to offspring and acquired characters are acquired by an individual during his lifetime depending upon his lifestyle.

12. Explain the mechanism of sex determination in humans. (Or)

With the help of a flow chart explain in brief how the sex of a newborn is genetically determined in human beings. Which of the two parents, the mother or the father, is responsible for determination of sex of a child?

A. Mechanism of Sex Determination in Human Beings:

- In human beings, the sex of the individual is genetically determined.
- Sex determination is the process by which sex of a new born individual can be
- determined.
- Human beings have 1 unpaired sex chromosome. Sex chromosome of male is XY
- and of female is XX.
- Sex of a child depends on what happens at fertilization.
- Thus, father is responsible for the determination of the sex of a child.



13. With the help of suitable examples explain natural selection.

A. Let us assume that there exist a group of red beetles in some green bushes.

Due to variation during sexual reproduction one green beetle evolved among them.

This green beetle can pass the colour to its progeny which are green beetles.

Crows cannot see green beetles in green bushes and therefore, cannot eat them.

The progeny of green beetles are not eaten while the progeny of red beetles continued to be eaten. As a result there are more and more green beetles in the beetle population.

The progeny of green beetles increase due to natural selection which gives survival advantage.

10th Biology

14. How is the equal genetic contribution of male and female parents ensured in the progeny?

A. During sexual reproduction, a female gamete or egg cell fuses with a male gamete or sperm cell which are haploid to form zygote. Zygote is diploid which contains 23 chromosomes from mother and 23 from father. In this way, an equal genetic contribution of male and female parents is ensured in the progeny.

15. What evidence do we have for the origin of life from inanimate matter?

A. Stanley L. Miller and Harold C. Urey provided evidence regarding origin of life from inanimate matter. They assembled an atmosphere similar to that existed on early earth. The atmosphere had molecules like ammonia, methane and hydrogen sulphide, but no oxygen and kept over water at temperature just below 100^0C. Sparks were passed through the mixture of gases. At the end of a week, 15% carbon from methane had been converted to simple compounds of carbon like amino acids which make-up protein molecules. So, life arose afresh on earth.

16. Explain the terms: (i) Speciation (ii) Natural selection

A. (i) Speciation is the evolution of reproductive isolation among once interbreeding populations, i.e. the development of one or more species from an existing species.

(ii) Natural selection is the process, according to Darwin, which brings about the evolution of new species of animals and plants.

17. Explain with examples how the following are evidences in favour of evolution in organisms. (i) Homologous organs (ii) Analogous organs (iii) Fossils

A. (i) Forelimb of human and bird are homologous organs. They have same structural design and developmental origin but they have different functions and appearance. Homologous organs help us to understand that the organism has evolved from a common ancestor. The more common characteristics the two species have, the more closely they are related.

(ii) Analogous organs are those organs design and developmental origin but have similar appearance and perform similar functions.

Example: The wings of birds and bats look similar but have different design in their structure. They have a common function of flying but their origins are not common. So, birds and bats are not closely related.

(iii) Fossils and their study is useful in knowing about the species which are no longer alive. They provide evidence and missing links between two classes. They are helpful in forming a sequence of organisms in the pathway of evolution.

Thus, fossils have an importance in deciding evolutionary relationship.

Archaeopteryx is a fossil bird. It had feathers, fused bones and beak which are exclusively bird structures. It also had some features which are found in reptiles, e.g. teeth in jaw, claws on free fingers and a long tail. This fossil provides a clue that birds have evolved from reptiles.

- G.Sravana Chandra,
Senior Faculty

అందరికీ ఆరోగ్య భద్రత ఉండాలి

● రాష్ట్ర మంత్రి నక్కా ఆనందబాబు


పేదలకు ఆరోగ్యరక్ష హెల్త్ కార్డులు అందజేస్తున్న మంత్రి ఆనందబాబు

మోపర్రు (అమృతలూరు) జనవరి 2 : అందరికీ ఆరోగ్య భద్రత ఉండాలని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవాస భారతీయురాలు పుష్పలత ఆర్థిక సహకారంతో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని 46 మందికి ఆరోగ్య రక్ష హెల్త్ కార్డులను మంత్రి ఆనందబాబు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తూమాటి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యపరంగా ఎవరూ ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ఏపీఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి సలహాదారుడు వేమూరి రవికుమార్ మాట్లాడుతూ తమ సంస్థలో 55 వేల మంది సభ్యులు ఉన్నారన్నారు. వీరందరి సహకారంతో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు తాము కూడా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వివిధ కారణాలతో తెల్ల రేషన్ కార్డులు లేని వారికి ఆరోగ్య రక్ష హెల్త్ కార్డులు ఇస్తున్నామన్నారు. డైరక్టర్ ఎన్నారై రాజశేఖర్ మాట్లాడుతూ తమ సొసైటీ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి, సంస్థ కో ఆర్డినేటర్ మాధవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో...

కొల్లూరు, జనవరి 2 : టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తుందని రాష్ట్ర సాంఘిక గిరిజన శాఖామాత్యులు నక్కా ఆనందబాబు అన్నారు. మంగళవారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కొల్లూరు పంచాయతీ కార్యాలయంలో సమైక్యం, సంతృప్తి అనే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడున్నరేళ్ల ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి తనదైన శైలిలో నవ్యాంధ్ర, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం మందిని సంతృప్తి చెందేలా చేశారన్నారు. 80 శాతం మంది ప్రజలు ప్రభుత్వ పని తీరుకు సంతృప్తి చెందేలా పాలన సాగించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, డ్వాక్రా మహిళలకు రుణాలు మంత్రి అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి మల్లికార్జునరావు, పరిశీలకులు రత్నాకర్ జవహర్, ఆర్డీవో జి.నరసింహులు, ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, జడ్పీటీసీ కోసూరి అప్పయ్య, సర్పంచ్ మార్గాని శివకుమారి, వేమూరు మార్కెట్ యార్డు చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, వైస్ చైర్మన్ శిగిలిశెట్టి రాఘవరావు, సంగం డెయిరీ డైరెక్టర్ గుత్తికొండ లక్ష్మీజ్ఞానానంద భగవాన్, దోనేపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్రీకాంత్ కేధార్‌నాథ్, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఈవోపీఆర్డీ మల్లికార్జున, ఏపీఎం కృపాసాగర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

'జీవన వేదం' నాటికకు జ్యూరీ అవార్డు


అవార్డు పొందిన కళాకారులు

తెనాలి అర్బన్, జనవరి 2 : తెనాలి కళా సంస్థ థియేటర్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ అమరావతి ప్రదర్శించిన జీవన వేదం నాటికకు అవార్డు లభించింది. ఫిరంగిపురం కళాపరిషత్‌లో ప్రదర్శించిన నాటిక జ్యూరీ అవార్డు అందుకోగా, నటుడు పి.సుబ్బారావు హాస్య నటుడిగా అవార్డు అందుకున్నట్లు తెలిపారు. నాటికలో నటించిన ఎంఎస్ చార్లీ, శేషు, శ్రీనివాస్, బాలస్వామి, ప్రసాద్, పద్మలను కళా పరిషత్ నిర్వాహకులు అభినందించినట్లు చెప్పారు. తెనాలిలో జరిగిన నాటిక పోటీలలో ప్రత్యేక ప్రదర్శనగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. సమాజంలో నేడు మూఢనమ్మకాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను చాటి చెప్పారు. చెరుకుమల్లి సింగారావు రచించిన నాటికకు దేవిశెట్టి కృష్ణారావు దర్శకత్వం వహించారు. అవార్డు పొందిన కళాకారులను బెల్లంకొండ వెంకట్, కన్నెశ్వరరావు, మల్లికార్జునరావు, సుబ్బారావు, వెంకటేశ్వరరావులు అభినందించారు.

రసవత్తరంగా ఎద్దుల బండలాగుడు పోటీలు


బండలాగుతున్న ఎద్దులు

ప్రత్తిపాడు, జనవరి 2 : ప్రత్తిపాడులో గింజుపల్లి పెదబాపయ్య చౌదరి మెమోరియల్ ఎద్దుల బండలాగుడు పోటీలు ఎంతో రసవత్తరంగా సాగుతున్నాయి. మంగళవారం ప్రారంభమైన ఈ పోటీలో తొలి రోజు రెండు, నాలుగు పళ్ల విభాగాలలో పోటీలు నిర్వహించారు. గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన ఎద్దుల జతలు ఈ పోటీలలో తలపడ్డాయి. ఈ రెండు విభాగాలలో 19 జతలు తలపడ్డా యి. రెండు పళ్ల విభాగంలో జిల్లాలోని రాజుపాలెం మండలం ఇనిమెట్ల గ్రామానికి చెంది న అరిగిల కార్తీక్ నాయుడు ఎద్దుల జత 4323.4 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. ముప్పాళ్ల మండలం దమ్మాలపా డు గ్రామానికి చెందిన శిరిగిరి రామకోటయ్య ఎద్దులు 42403 అడుగులు లాగి ద్వితీయ స్థా నంలో, దాచేపల్లి మండలం పెదగార్లపాడు గ్రామానికి చెందిన కానాల వెంకటరెడ్డి ఎద్దు లు 4037 అడుగులు లాగి తృతీయ స్థానంలో, నరసరావుపేట అగ్రహారంనకు చెందిన చందోలు చినకోటేశ్వరరావు ఎద్దులు 3927 అడుగులు లాగి నాలుగవ స్థానంలో, కొల్లిపరకు చెందిన అల్లం వేమారెడ్డి, గుదిబండి మణికంఠారెడ్డి ఎద్దులు 3750 అడుగులు లాగి ఐదవ స్థానంలో నిలిచాయి.

అలాగే 4 పళ్ల విభాగంలో ప్రకాశం జిల్లా కారంచేడుకు చెందిన నుసుం భైసిరెడ్డి ఎద్దులు 5500 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. అమరావతి మండలం లింగాపురం గ్రామానికి చెందిన వట్టిగుంట భార్గవ్ చౌదరికి చెందిన ఎద్దులు 5276.9 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో, నకరికల్లు మండలం, చల్లగుంట్ల గ్రామానికి చెందిన మేకా అంజిరెడ్డి ఎద్దులు 5800 అడుగులు లాగి మూడవ స్థానంలో, ప్రకాశం జిల్లా కారంచేడుకు చెందిన నుసుం భైసిరెడ్డి ఎద్దులు 4750 అడుగులు లాగి నాలుగవ స్థానంలో, శావల్యాపురం మండలం గుంటిపాలెం గ్రామానికి చెందిన మండాది కోటేశ్వరరావు ఎద్దులు 4679 అడుగులు లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. వీరికి ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్‌చార్జి కందుకూరి వీరయ్య బహుమతులను అందజేసి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంపై ఎంత మక్కువ చూపుతారో అదే విధంగా పశువుల పెంపకంపై కూడా మక్కువ చూపాలన్నారు. నూతలపాటి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

వైసీపీ.. అవినీతి మయం

● మంత్రి లోకేశ్‌ను విమర్శించే హక్కు వైసీపీ నేతలకు లేదు
● టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జనవరి 2: వైసీపీ అవినీతి పార్టీ అని, ఆ పార్టీ వారికి ఎవరిని చూసినా అవినీతిపరులుగా కనిపిస్తారని టీడీపీ జిల్లా అధ్యక్షులడు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంత్రి నారా లోకేశ్‌పై వైసీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. విమర్శించే వారికి దానిని నిరూపించే ధైర్యం కూడా కావాలని, వైసీపీకి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్నా మంత్రి లోకేశ్‌పై చేసిన వ్యాఖ్యలను నిరూపించేందుకు బహిరంగ చర్చకు సిద్ధమవ్వాలని సవాల్ విసిరారు. జగన్మోహన్‌రెడ్డి, అతని తండ్రి రాజశేఖరరెడ్డి ఇద్దరూ రాష్ట్రప్రజలను నిలువునా దోచుకొని రాష్ట్రాన్ని అవినీతి మయంగా మార్చారని ఆరోపించారు. లక్షకోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పనంగా కాజేసిన జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర పేరిట మరో దొంగయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలుపెరగని శ్రామికుడిగా పని చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పయనించేలా రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అండ్ కో చేస్తున్న చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని జీవీ పేర్కొన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీని, జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ రాష్ట్రంలో క్లీన్‌స్వీప్ చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా జరుగుతోందని, అన్నివర్గాల ప్రజలు ఆదరించి ఉత్సాహంగా పాల్గొంటున్నారని జీవీ అన్నారు. గతంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో దాఖలైన అర్జీలకు పరిష్కారాలు 90 శాతం పూర్తవడంతో జన్మభూమి కార్యక్రమాలకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా అధికారప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తుపాకుల కొండలరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సౌదాగర్ జానీబాషా, మండల అధ్యక్షుడు వజ్రాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ ఉద్యోగుల సస్పెన్షన్

ఏఎన్‌యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో భోదనేతర విధులు నిర్వర్తిస్తున్న ఇద్దరు ఉద్యోగులు సస్పెన్షన్‌కు గురయ్యారు. సైన్స్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న టైమ్‌స్కేల్ ఎన్ఎంఆర్ ఇ.శ్రీనివాసరెడ్డి, బాలికల వసతి గృహంలో విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరెడ్డి భార్య కె.దుర్గాంబికలపై పెదకాకాని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. గత నెల 5 వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు రిమాండ్ ఉండడంతో వర్సిటీ నిబంధనల మేరకు సంబంధిత ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తూ వర్సిటీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

5, 6 తేదీల్లో జాతీయ స్థాయి యూత్ ఫెస్ట్

● రూ. 3లక్షల నగదు బహుమతులు
● చైర్మన్ డాక్టర్ బసవపున్నయ్య


పోస్టర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

గుంటూరు(విద్య), జనవరి 2 : యువతలో నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ నెల 5, 6 తేదీల్లో చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయిలో యూత్‌ఫెస్ట్-2కె18 నిర్వహిస్తున్నట్లు కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, రాయపాటి గోపాలకృష్ణ వెల్లడించారు. మంగళవారం ఎస్‌వీఎన్ కాలనీలోని కళాశాల సిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సాంకేతిక, సాంస్కృతిక, స్పోర్ట్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీల్లో గెలుపొందిన వారికి రూ.3 లక్షల వరకు నగదు బహుమతులు ఉంటాయని వివరించారు. సివిల్ కార్నివాల్, చెస్‌సికె, సిస్సోరి, అరిస్టోజ్, ఎలక్ట్రిక్ ట్రాంగ్, మేనేజ్‌మెంట్, మెక్‌మంత్రా తదితర పోటీలలో, సాంస్కృతిక, క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక అంశాల్లో ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్, బ్యాండ్, డ్యాన్స్, డ్రామాటిక్, లిటరరీ పోటీలు ఉంటాయని కళాశాల సాంస్కృతిక విభాగం డీన్ ఆచార్య కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ విభాగంలో వాలీబాల్, బాస్కెట్‌బాల్, టెబుల్ టెన్నిస్, త్రోబాల్, టెన్నికాయిట్ పోటీలు జరుగుతాయని ఫిజికల్ డైరెక్టర్ గౌరిశంకర్ తెలిపారు. కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ బి రవీంద్రబాబు, డాక్టర్ ఆలపాటి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించి వారిలో ఆత్మవిశ్వాసం కల్పించి భవిష్యత్ ఇంజనీర్లుగా తీర్చిదిద్దడమే పోటీల లక్ష్యమని తెలిపారు. పూర్తిస్థాయి వివరాల కోసం www.rvrjc.ac.in/youth-fest2k18 అనే వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు. సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ కోట శ్రీనివాసు, రిజిస్ట్రార్ డాక్టర్ నార్నె శ్రీనివాసరావు, మీడియా విభాగం కన్వీనర్ ఆచార్య ఎంవిపి చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

'బ్యాంకు అధికారుల తీరుతో నష్టపోతున్న రైతులు'

కారంపూడి, జనవరి 2: బ్యాంకు అధికారులు రుణాల మాఫీ విషయంలో నగదు చెల్లించినా పాసు పుస్తకాలు తిరిగివ్వకుండా వేధిస్తున్నారని తెలుగురైతు ఉపాధ్యక్షుడు మక్కెన సింహాచలం, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్ని సుబ్బయ్య అన్నారు. మంగళవారం రైతులతో కలిసి తహసీల్దారు కార్యాలయం వద్ద వారు నిరసన వ్యక్తం చేస్తూ బ్యాంకు అధికారుల తీరును తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు అందజేస్తే ఆ సబ్సిడీని డిపాజిట్ చేస్తేనే రుణం అందజేస్తామని స్టేట్ బ్యాంకు మేనేజర్ అనడం దారుణమన్నారు. ప్రభుత్వం డిపాజిట్ లేకుండా సబ్సిడీ రుణాలు అందజేయాలని సూచిస్తున్నా బ్యాంకు అధికారులు మొండికేస్తున్నారన్నారు. బ్యాంకు అధికారుల తీరుపై డీటీ శ్రీనివాసశర్మకు వినతిపత్రం అందజేశారు.

విద్యాజ్యోతి పుస్తకాల పంపిణీ

దాచేపల్లి, జనవరి 2: రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించాలని జడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి కోరారు. మంగళవారం దాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 200మంది విద్యార్థులకు విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని భరోసా ఇచ్చారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కేసానుపల్లి (దాచేపల్లి) : మండలంలోని కేసానుపల్లి కస్తుర్బాగాంధీ పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయ సంఘ నాయకులు యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. వారిలో వట్టెపు నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, బండ్ల ప్రసాదరావు, పప్పుల పెరల్సన్, ఏషయ్య, జూపల్లి జ్యోతి, జ్ఞాన ప్రకాష్ణి, విజయలక్ష్మీ, సుజాత తదితరులున్నారు. రాష్ట్ర విద్యాశాఖ పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్న చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలను పంపిణీ చేశారు.

మాచవరం, మోర్జంపాడుల్లో..

మాచవరం, జనవరి 2: మాచవరం, మోర్జంపాడు ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలను ఎంపీపీ సరోజిని మంగళవా రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లాలీబాయి, ఎంపీటీసీ నరసింహారెడ్డి, మాచవరం సర్పంచ్ జయకుమారి, హెచ్ ఎంలు తాతిరెడ్డి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణులకూ.. జనరిక్

- మండల కేంద్రాల్లో దుకాణాల ఏర్పాటు
- గ్రామాల్లో అనుబంధ మాల్స్‌కు సమాయత్తం
- మహిళా సంఘాల ఆధ్వర్యంలో దుకాణాల నిర్వహణ





పిడుగురాళ్లలో ఏర్పాటు చేసిన అన్న సంజీవిని జనరిక్ మందుల షాపు, అందులో ఉన్న వస్తువులు

ఇప్పటి వరకు జిల్లా, పట్టణ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన జనరిక్ మందుల దుకాణాలు.. గ్రామీణ బాట పట్టాయి. గ్రామీణుల కోసం.. ప్రస్తుతం మండల కేంద్రాల్లో ఈ దుకాణాల ఏర్పాటు చేస్తున్నారు. వీటికి అనుబంధంగా గ్రామాల్లో మాల్స్ ఏర్పాటుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటి నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించారు. గ్రామీణులకు తక్కువ ధరకే మందులు అందివ్వడంతోపాటు.. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

పిడుగురాళ్ల టౌన్, జనవరి 1: ప్రభుత్వం మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వెలుగు శాఖ ద్వారా మండల కేంద్రాల్లో అన్న జనరిక్ మెడికల్ దుకాణాలను ఏర్పాటు చేసింది. వీటికి అనుబంధంగా గ్రామాల్లోనూ మాల్స్ ఏర్పాటు చేసేందుకు సమాయత్తమవుతోంది. వెలుగు శాఖ మహిళలచే పిడుగురాళ్లలో ఏర్పాటు చేసిన అన్న సంజీవిని జనరిక్ మెడికల్ దుకాణంలో సబ్సిడీ ధరలతో అన్ని కంపెనీలకు చెందిన జనరిక్ మందులు విక్రయిస్తున్నారు. కొన్ని మందులపై 20 నుంచి 80 శాతం వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నారు. మందులతోపాటు మహిళలకు సంబంధించిన కాస్మోటిక్స్ ఐటమ్స్‌ను ఈ దుకాణంలో 8 నుంచి 15శాతం తగ్గింపుతో విక్రయిస్తున్నారు. పిడుగురాళ్ల వెలుగు సమైక్య పరిధిలోని 14 గ్రామపంచాయతీల్లో ఉన్న 30మంది గ్రామైక్య సంఘ అధ్యక్ష, కార్యదర్శుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఈ దుకాణంపై విస్తృత ప్రచారం చేయిస్తున్నారు. దీనిద్వారా పిడుగురాళ్లలో ఏర్పాటు చేసిన అన్న సంజీవిని జనరిక్ మందుల దుకాణానికి తగిన ఆదాయం లభిస్తున్నది.

మహిళలకే పెద్దపీట



ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అన్ని మండల కేంద్రాల్లో అన్న సంజీవిని జనరిక్ మెడికల్ షాపులను వారితో ఏర్పాటు చేయించింది. వాటిపై వచ్చే ఆదాయాన్ని వారికే ఇచేలా రూపకల్పన చేసి, మహిళలకు పెద్దపీట వేస్తున్న చంద్రబాబుకు మహిళలు రుణపడి ఉంటారు. - చంద్రమ్మ, ఎంపీపీ

ఆర్థిక స్థితి బాగుంది



పొదుపు సంఘ మహిళా సమైక్య ద్వారా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పిడుగురాళ్లలో ఏర్పాటు చేసిన అన్న సంజీవిని జనరిక్ మెడికల్ షాపులో తక్కువ ధరకే వస్తువులు విక్రయించడంపై అన్ని గ్రామాల్లో ప్రచారం నిర్వహించాం. దీని ద్వారా మందులతోపాటు మహిళలకు పనికొచ్చే అనేక వస్తువులు కొనుగోలు చేయడం లాభసాటిగా ఉంది. ప్రతిరోజు మూడు నుంచి ఐదు వేల రూపాయల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. - రమాదేవి

ప్రభుత్వ పథకాలతో అభివృద్ధి సాధించాలి

- శామ్యూల్ నంద్‌కుమార్



ముగ్గులను పరిశీలిస్తున్న డివిజనల్ స్థాయి ప్రత్యేక ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్‌కుమార్, ఆర్డీవో మురళి, ఇతర ప్రజా ప్రతినిధులు

పొందుగుల(దాచేపల్లి), జనవరి 2: పేదలు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వినియోగించుకుని అభ్యున్నతి సాధించాలని గురజాల డివిజనల్ ప్రత్యేక అధికారి, ఐఏఎస్ శామ్యూల్ ఆనంద్‌కుమార్ కోరారు. ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పొందుగుల, రామాపురంలో గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేక అధి కారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది లక్ష్యాలతో జన్మభూమిని చేపట్టిం దన్నారు. నీటి పొదుపు, వ్యవసాయంలో ఆధునిక విధానాలను వివరించారు. పొందుగుల ప్రాథమిక పాఠశా లలో నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించి, విజేతలను అభినందించారు. ఆర్డీవో మురళి పాల్గొ న్నారు. నాలుగు గ్రామాలకు సాగునీరు అందిస్తున్న దండివాగు లిఫ్ట్ పథకాన్ని కృష్ణానదికి అనుసంధానం చేయాలని మాజీ చైర్మన్ వినోద్‌రెడ్డి రామాపురం సభలో కోరారు. అనంతరం చిన్నారులకు అన్న ప్రాశన, గర్భిణులకు సీమంతం చేశారు. పదో తరగతిలో ప్రతిభ చూపిన 125మంది విద్యార్థులకు ఒకొక్కరికి రూ.1,200 అందజేశారు. చంద్రన్నబీమా కింద రూ.రెండు లక్షలు, చంద్రన్న పెట్టుబడి నిధిలో భాగంగా 60వేలు వడ్డీలేని రుణాల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నవకుమార్ యార్డు చైర్మన్ నిమ్మయ్య, తహసీల్దార్ మల్లికార్జునరావు, డీటీ నెహ్రూబాబు, ఎంఈవో గోపాలరావు, ఎస్ఐ వెంకటేశ్వరరావు, తంగెళ్ల శ్రీనివాసరావు, వల్లంభొట్ల అమర్, పులిపొంగు చిట్టి, షేక్ జానీబాషా, ఎంపీటీసీ పాపమ్మ, యాకోబు, వేముల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

పిన్నెల్లి, మోర్జంపాడుల్లో జన్మభూమి గ్రామసభ



మాచవరం, జనవరి 2: సంక్షేమ పథకాలను వినియోగించుకుని పేదలు అభివృద్ధి చెందాలని ఎంపీపీ సరోజిని కోరారు. మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని మండలంలోని పిన్నెల్లి, మోర్జంపాడుల్లో నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డులు, అడంగల్, 1బి కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. పిన్నెల్లిలో గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాశనలు చేశారు. తక్కువ ఖర్చుతో పోషకహార పదార్థాలను తయారుచేసి చూపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శివానాయక్, చింతపల్లి మోహినుద్దీన్, జానీబాషా, టీడీపీ మండల కన్వనర్ జీవీఆర్ చౌదరి, చెన్నయ్య చౌదరి, పి.అమరనాధ్, ఎంపీటీసీ నరసింహారావు, ఏడుకొండలు, ఎమ్మార్వో మస్తాన్, ఎంపీడీవో రాంబాబు తదితరులు ఉన్నారు.

జన్మభూమి గ్రామసభలో గందరగోళం

- రుణ మాఫీపై అధికారులను నిలదీసిన కాచవరం గ్రామ రైతులు

కాచవరం (కారంపూడి), జనవరి 2: మూడో విడత రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ పడలేదని కాచవరం గ్రామ రైతులు జన్మభూమి-మావూరు గ్రామసభలో మంగళవారం అధికారులను నిలదీశారు. ఎంపీడీవో కె హీరాలాల్ అధ్యక్షతన ప్రాథమిక పాఠశాలలో జరిగిన గ్రామసభలో అధికారులు, పింఛన్లు ఒక వర్గానికే అందుతున్నాయని, మిగిలినవారు అర్హులు కాదా అని ప్రశ్నించారు. దీంతో గంటసేపు సభా ప్రాంగణమంతా గందరగోళం నెలకొంది. ఎంపీపీ నాగుల్ నాయక్, జడ్పీటీసీ బాలస్వామి, మాజీ ఉప ఎంపీపీ పుల్లయ్య వేదిక దిగివచ్చి, రైతులకు సర్దిచెప్పారు. అనంతరం



అధికారులతో ఘర్షణ పడుతున్న రైతులు

ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేసిన అనంతరం సభలో నేతలు ప్రసంగించే సమయంలో రైతులు ఒక్కసారిగా వేదికపైకి దూసుకొచ్చారు. రైతులకు రుణమాఫీ జరగకపోయినా డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ అందకపోయినా జన్మభూమి సభలు ఎలా నిర్వహిస్తున్నారు అని అధికారులను నిలదీశారు. ప్రతి రోజూ పొలం పనులు మానుకొని బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని గగ్గోలు పెట్టారు. రేషన్ షాపుల్లో వేలి ముద్రలు పడడం లేదని బియ్యం ఇవ్వడం లేదని కార్డుదారులు ఆరోపించారు. ఎంపీడీవో హీరాలాల్, ఎంఈవో వీరయ్యచౌదరి, సాక్షరభారతి కో ఆర్డినేటర్ సుబ్బారావు చంద్రన్న బీమా పత్రాలను పంపిణీ చేశారు. తహసీల్దారు లక్ష్మీప్రసూన, ఈవోపీఆర్డీ శంకరరావు ఆధ్వర్యంలో మండలంలోని ఇనుపరాజుపల్లెలోని పాఠశాల ఆవరణలో జన్మభూమి గ్రామసభ జరిగింది. అర్హులందరికీ పింఛన్లు అందజేస్తున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్‌నాయక్, విద్యుత్ ఏఈ షేక్ మస్తాన్‌వలి, పీఆర్ ఏఈ శ్రీలత, టీడీపీ మండల ప్రచార కార్యదర్శి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి దశలవారీ ప్రణాళికలు : చైర్‌పర్సన్



చంద్రన్న బీమా పత్రాన్ని అందజేస్తున్న చైర్‌పర్సన్ హైమావతి, కమిషనర్, కౌన్సిలర్లు

పిడుగురాళ్ల టౌన్, జనవరి 2 : పిడుగురాళ్ల పట్టణ అభివృద్ధికి దశల వారీగా ప్రణాళికలు రూపొందించామని చైర్‌పర్సన్ భవనాశి హైమావతి అన్నారు. 5వ వార్డులోని జన్మభూమి కార్యక్రమాన్ని మంగళవారం ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేశారు. పాల్గొన్న చైర్‌పర్సన్ హైమావతి మాట్లాడుతూ, సమస్యలన్నిటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ మూడేళ్ల కాలంలో పట్టణాన్ని అభివృద్ధిపథంలో తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చేస్తున్న కృషిని అందరూ గుర్తించాలన్నారు. కమిషనర్ శివరామిరెడ్డి మాట్లాడుతూ, ప్రాథమిక విద్యతో పాటు ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమంలో అంశాలవారీగా ప్రస్తావించారన్నారు. భవనాశి యల్లారావు, వైస్‌చైర్మన్ అద్దంకి రత్నాకరరావు మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాతే పిడుగురాళ్లలోని పలు ప్రాంతాలలో నివశిస్తున్న వారికి నివేశన స్థల పట్టాలు మంజూరు చేశారన్నారు. ఇప్పుడు కొత్తగా 7 వేల గృహాలు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద మంజూరయ్యాయని తెలిపారు. రేషన్ కార్డులు, చంద్రన్నబీమా పత్రాలను చైర్‌పర్సన్ హైమావతి, కమిషనర్ శివరామిరెడ్డి తదితరులు పంపిణీ చేశారు. డ్రైవర్స్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సరైన పౌష్టికాహారం పంపిణీ చేయడం లేదని కొందరు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నాయుడు, డీఎస్పీ కాలేషావలి, ఎస్ఐ రఫీ, సయ్యద్ అమీర్ అలీ, పశుసంవర్ధక శాఖ ఏడీఈ నాగేశ్వరరావు, హౌసింగ్, విద్యుత్ శాఖ ఏఈలు బంగారయ్య, వసంతరావు, వైద్యాధికారి శ్యామల, వీఆర్వో, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురండి

● తహసీల్దార్ రవిబాబు

కోనంకి(పిడుగురాళ్ల టౌన్), జనవరి 2 : గ్రామాల్లో రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ చింతలపూడి చంద్రమ్మ అన్నారు. కోనంకి, పాతగణేశునిపాడుల్లో మంగళవారం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరైన పోషకాహారం ఇవ్వడం లేదని ఆమె దుయ్యబట్టారు. తహసీల్దార్ రవిబాబు మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీవో పాండు మాట్లాడుతూ, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రభుత్వం నిధులు ఇస్తోందన్నారు. జడ్పీటీసీ రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు కొందరికే చేరువవుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఇర్ల గొల్లారావు, ధనలక్ష్మి, ఈవోపీఆర్డీ స్వామినాయక్, ఎస్ఐ ఆవుల హరిబాబు, సర్వేయర్ మాబు సుభాని, ఆర్ఐ శర్మ, తదితరులున్నారు.



కోనంకి గ్రామసభలో పాల్గొన్న ఎంపీపీ చంద్రమ్మ, తహసీల్దార్ రవిబాబు తదితరులు



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి

రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి ధ్యేయం

● పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

వెంకటాయపాలెం (బెల్లంకొండ), జనవరి 2: రాష్ట్రాభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటాయపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన జన్మభూమి-మావూరు గ్రామసభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటికే 149 మందికి పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రూ.55,06,425ల రైతు రుణమాఫీ జరిగిందన్నారు. పేదల కోసం కార్పొరేషన్ల ఏర్పాటు, ఎన్టీఆర్ జలసిరి కింద 50 బోర్లు వేసి, 500 ఎకరాలకు నీరు అందిస్తున్న ఘనత టీడీపీదేనన్నారు. సుమారుగా కోటి రూపాయలతో గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా మహిళలకు రూ. 5 లక్షల రుణమాఫీ జరిగిందన్నారు. చంద్రన్న బీమాతో ఆదుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివారెడ్డి, వెలుగు పీడీ మహ్మద్‌బాషా, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకుడు వెంకటరామిరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హసన్, వెన్నా సీతారామిరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘ ప్రధాన కార్యదర్శి ఏ జగన్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగమణిబాయి, టీడీపీ నేతలు భాస్కరరావు, తోట రామకృష్ణ, ఎం.శ్రీరామ్మూర్తి, మరికొంత మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకట్రావు మృతి టీడీపీకి తీరనిలోటు

నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వెంకట్రావు మృతి టీడీపీకి తీరని లోటని శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి వెన్నా సాంబశివారెడ్డి అన్నారు. మంగళవారం నాగిరెడ్డిపాలెంలో వెంకట్రావు మృతదేహాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట టీడీపీ నేతలు వి.సీతారామిరెడ్డి, సర్పంచ్ ఎరుకులయ్య, ఎంపీటీసీ కిచ్చారెడ్డి, బలరామిరెడ్డి, ఎ.వెంకట్రామిరెడ్డి, రాఘవరెడ్డి, జి.కొండయ్య, టీడీపీ నేతలు ఉన్నారు.



బ్రాహ్మణపల్లి జన్మభూమి సభలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ నగేష్, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ పూజల తదితరులు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట : ఎంపీపీ

రాజుపాలెం, జనవరి 2 : ప్రజాసంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ గడిచిన మూడున్నర సంవత్సరాల్లో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని ఎంపీపీ సంధ్యారాణి తెలిపారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి, మొక్కపాడు గ్రామాల్లో జన్మభూమి-మన ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రాజేష్, తహసీల్దార్ నగేష్‌ల సారథ్యంలో రెండు బృందాలు నిర్వహించిన ఈ గ్రామసభల్లో ఎంపీపీ సంధ్యారాణి మాట్లాడుతూ, 5వ విడత జన్మభూమిలో విద్యకు పెద్దపీట వేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు తీసిపోకుండా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులను నియమించారన్నారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆడబిడ్డలకు సామూహికంగా సీమంతాలు చేశారు. చంద్రన్న కానుకలు, వ్యవసాయ పనిముట్లు, డ్వాక్రా గ్రూపులకు రూ.5లక్షల సాయం అందజేశారు. వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ కార్యాలయం ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి అమలకుమారి, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ చినవెంకట కోటయ్య, సాగర్ కెనాల్ కమిటీ డైరెక్టర్ ప్రభుదాసు, అనుపాలెం సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సర్పంచ్‌లు మహబూబి, వెంకాయమ్మ, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు అనంతరామయ్య, గ్రంధి మస్తానయ్య, ఎంపీటీసీ పులిబండ్ల వెంకటేశ్వర్లు, తహసీల్దార్ నగేష్, ఎంపీడీవో రాజేష్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సాక్షరభారత్ కో ఆర్డినేటర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోవిందనామ స్మరణతో నగర సంకీర్తన

దాచేపల్లి, జనవరి 2: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని వైష్ణవాలయాల్లో గోవింద నామ స్మరణ చేశారు. మంగళవారం మారశిర పౌర్ణమి సందర్భంగా శ్రీ రామానుజ దాసులు, పల్లప్రోలు అనురాధ ఆధ్వర్యంలో నగర సంకీర్త జరిగింది. శ్రీ వేంకటేశ్వర, అంకమ్మతల్లి మహిళా మండలి, శ్రీ రామానుజ భక్తబృందం, నారాయణపురం భక్తులు పాల్గొన్నారు.

మోడల్ గ్రామంగా వెంకటాయపాలెం : కొమ్మాలపాటి



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

వెంకటాయపాలెం (బెల్లంకొండ), జనవరి 2: మండలంలోని వెంకటాయపాలెంను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం గ్రామంలో సుమారుగా రూ.95 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు రూ.75లక్షలు, ఓసీ కాలనీలకు రూ.20లక్షలు కేటాయించినట్టు చెప్పారు. అవసరమైతే అదనంగా రూ. 20 లక్షలు కేటాయిస్తానన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో మారుమూల గ్రామాల్లో కూడా సీసీ రోడ్లు వేయిస్తున్నట్టు చెప్పారు. ఆయన వెంట ఎంపీడీవో భ్రమరాంబ, తహసీల్దారు కుటుంబరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రామాదేవి, మున్ని, టీడీపీ నాయకులు రామకృష్ణ, శ్రీరామ్మూర్తి, భాస్కరరావు, సురేష్, కోటయ్య, సయ్యద్ హసన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ ఏడుకొండలు, డిసిందర్‌రెడ్డి, డాక్టర్ హనుమంతురావు పాల్గొన్నారు.

త్వరలోనే జడ్పీ రోడ్లకు మహర్దశ: మండలంలోని మన్నెసుల్తాన్‌పాలెం నుంచి వెంకటాయపాలెం వెళ్లే జిల్లా పరిషత్ రోడ్డును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే శ్రీధర్ అన్నారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాంబశివారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.



వైభవంగా ఆరుద్రోత్సవం

కారంపూడి, జనవరి 2: శివముక్కోటిని పురస్కరించుకొని నగరేశ్వరస్వామికి ఆరుద్రోత్సవం నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు 11 రకాల ఏకాదశ రుద్రాభిషేకాలు, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం ఉత్తర ద్వారంలో గంగా పార్వతి సమేత నగరేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ ధర్మకర్త కొత్త మురళి హరనాథ్, వాసవీ దేవస్థానం అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గుండా ఉమామహేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు కరాలపాటి సుబ్బారావు, ఇమ్మడి వీర్వేరరావు, కాసుల చలమయ్య, పోలూరి మహేశ్వరరావు, దేవరశెట్టి మల్లికార్జునరావు, బవిరిశెట్టి రామారావు, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొలిశెట్టి మల్లికార్జునరావు, వెచ్చా వరలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పిడుగురాళ్ల, జనవరి 2 : తమకున్న సంపాదనలో కొద్దిపాటి ఆదాయాన్ని పేదల సంక్షేమానికి ఖర్చుపెట్టడం మానవీయతను చాటుతుందని సత్తెనపల్లి డీఎస్పీ కాలేషావలి అన్నారు. మంగళవారం పట్టణంలోని శరణ్య సపోర్టు వ్యవస్థాపకులు తాళ్లూరి రాధాకృష్ణమూర్తి, రమాదేవిల కుమార్తె ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని జానపాడు రోడ్డులోని గురునాథం మెడికల్ షాపు వద్ద దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 250మందికి దుప్పట్లు, కండువాలు పంపిణీచేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో భవనాశి యల్లారావు, బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం సంచాలకురాలు బి.కె. సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇల్లు, స్థలం మార్పు విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు ఊరటనిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కీలక సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ, బోధన, పర్యాటక రంగాల వారికి శుభప్రదం. వాహన సౌకర్యం కలుగుతుంది. విద్యార్థులు పట్టుదలతో కృషి చేసి లక్ష్యాలు సాధిస్తారు.




మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. వాయిదా పద్ధతులపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో విజయం సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి. వేడుకలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. లక్ష్య సాధనలో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): చేపట్టిన పనులను సమీక్షించుకుంటారు. గత అనుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. డైటింగ్, యోగధ్యానాలపై దృష్టి పెడతారు. సహోద్యోగులకు సంబంధించిన రహస్య సమాచారం అందుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పొదుపు పథకాల నుంచి మంచి ప్రతిఫలం అందుకుంటారు. స్నేహానుబంధాలు వికసిస్తాయి. ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బదిలీలు, మార్పులకు అనుకూల సమయం. పెద్దల సహకారంతో వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. ప్రభుత్వ సంస్థలు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. కళలు, సాహిత్యం, ప్రణాళికలు, టూరిజం రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. డ్రైవింగ్‌లో జాగ్రత్తలు అవసరం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. మ్యూచువల్ ఫండ్స్ లావాదేవీలు లాభిస్తాయి. భీమా, గ్రాట్యుటీ, పెన్షన్ వ్యవహారాలకు అనుకూలం. రుణప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితిని సమీక్షించుకుంటారు. విందుల్లో ఖర్చులు అధికం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): జనసంబంధాలు విస్తరిస్తాయి. పందాలు, పోటీలపై దృష్టి పెడతారు. భాగస్వామి విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. న్యాయ, రక్షణ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఖర్చులు అధికం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పనివారి నియామకానికి అనుకూలం. వృత్తి, వ్యాపార విషయాలను సమీక్షించుకుంటారు. ఆహార నియమాలు పాటిస్తారు. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలపై దృష్టి పెడతారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్య, క్రీడలు, బ్యాంకుల రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్పం నెరవేరుతుంది. ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవల వివరాలు(సాయంత్రం 6 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం) టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం: జనవరి 8 నుంచి 11, 19 నుంచి 22వరకు, 28, 29, 30తేదీలు, ఫిబ్రవరి1 నుంచి 28 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు: కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,

సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి మార్చి 3, 4 తేదీలకు బుధవారం జారీ చేస్తారు.(ఫిబ్రవరి 1 నుంచి 24 వరకు ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవలు ఖాళీలు ఉన్నాయి)

కాటేజీలు: ఫిబ్రవరి 14, 15, 16, 21, 22, 26, 27, 28 తేదీలలో ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు: సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

13 నుంచి ఆరేపల్లి ముప్పాళ్ళలో జాతీయ కబడ్డీ పోటీలు

ఈపూరు, జనవరి 2 : మండలంలోని ఆరేపల్లి ముప్పాళ్ళలో ఈనెల 13 నుంచి 1 వరకు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని రైతుమిత్ర కమిటీ సభ్యుడు తల్లపనేని రామారావు సోమవారం తెలిపారు. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో డే అండ్ నైట్ పోటీలు జరు గుతాయన్నారు. మొత్తం 12 బహుమతులు అందజేస్తామని, వాటి విలువ రూ.2.50 లక్షలు ఉంటుందన్నారు. మొదటి బహుమతి రూ.60వేలు, రెండో బహుమతి రూ.50వేలు, మూడో బహుమతి రూ.40 వేలు తదితర బహుమతులు ఉంటాయని తెలిపారు. క్రీడాకారులకు భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. అదనపు సమాచారం కోసం 9849150567 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రేపు అంధుల సమావేశం

గుంటూరు(పాతగుంటూరు), జనవరి 2 : ప్రపంచ లూయిబ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం బృందావన్ గార్డెన్స్‌లోని లూయి బ్రెయిలీ అంధుల, విభిన్న ప్రతిభావంతుల ప్రాంగణంలో అంధుల సమావేశం జరుగుతుందని జిల్లా విజువల్లి ఛాలెంజ్ ఎం ప్లాయిస్ అసోషియేషన్ అధ్యక్షుడు కె సుబ్బారావు మంగళవారం తెలి పారు. బ్రెయిలీ జయంతి కార్యక్రమం జరుగుతుందని, అనంతరం అంధులకు అమలవుతున్న పథకాలు, తీసుకోవలసిన చర్యలుపై విస్తృత స్థాయిలో చర్చించడం జరుగుతుందన్నారు. అంధులు పాల్గొనాలని కోరారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	94.00, 102.00, 113.00
చికెన్ విత్ స్కిన్	182.00
చికెన్ స్కిన్‌లెస్	192.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	91.00
రిటైల్ లైవ్	113.00
విత్‌స్కిన్	164.00
స్కిన్‌లెస్	186.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు, జనవరి 2: జిల్లాలో బుధవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 32 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 16 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 33-14, తెనాలి 32-17, మాచర్ల 33-14, బాపట్ల 32-19, నరసరావుపేట 32-16 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు, జనవరి 2: స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి బుధవారం రాత్రి బయల్దేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 99590 61597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు-కేపీహెచ్‌బీ-గరుడ(ఏసీ)-39, రాత్రి 10.50-గుంటూరు- కేపీహెచ్‌బీ- అమరావతి (ఏసీ)-0, రాత్రి 10.15-గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 9.45- గుంటూరు-కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)-39, రాత్రి 8.30-గుంటూరు-చెన్నై-సూపర్ లగ్జరీ-26 అని తెలిపారు.

సాగర్‌లో 541.30 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్, జనవరి 2: నాగార్జున సాగర్ నీటిమట్టం మంగళవారం నాటికి 541.30 అడుగులుంది. ఇది 191.04 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 2200 క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 9354 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7029 క్యూసెక్కులు, డైవర్షన్ టన్నెల్ ద్వారా 10 క్యూసెక్కులు, రివర్స్‌బుల్ పంపు ద్వారా 4398 క్యూసెక్కులు, లాసెస్ ద్వారా 110 క్యూసెక్కుల మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 23101 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 1167 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 869.80 అడుగులుంది. ఇది 140.98 టీఎంసీలకు సమానం.

పులిచింతలలో 5.66 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, జనవరి 2: పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం 5.66 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి 885 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. పులిచింతల వద్ద 2 వేల 391 క్యూసెక్కుల నీటిని స్లూయిజ్‌ల ద్వారా దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామన్నారు.

పశ్చిమ డెల్టాకు 1,016 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 2: కృష్ణాపశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 1016 క్యూసెక్కుల నీటిని మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 11.2 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి కొమ్మమూరు కాల్వకు 766 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 50 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 51 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

39,428 టిక్కీల మిర్చి విక్రయం

గుంటూరు, జనవరి 2: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి మంగళవారం 36,143 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 39,428 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 3,414 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో మంగళవారం నాన్ ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్ 334కి క్వింటాల్ ధర కనిష్టంగా రూ.3,000, గరిష్టంగా రూ.7,900, నెంబర్. 5కు రూ.3,000, రూ.8,300, నెంబర్.273కి రూ.5,200, రూ.8,800, నెంబర్ 341కి రూ. 4,000, రూ.9,300, సూపర్ 10కి రూ.5,700, రూ.6,200 ధర లభించింది. నాన్ ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ. 2,800, రూ.12,000, బ్యాడిగికి రూ.3,000, రూ.10,800, దేవనూరు డీలక్స్‌కి రూ.2,800, రూ.11,000, తెల్లకాయలు రూ.1000, రూ.5,000 ధర లభించింది. ఏసీ కామన్ వెరైటీలైన నెంబర్ 334కి రూ.2,100, రూ.7.700, నెంబర్. 5కి రూ.3,200, రూ.8,200, నెంబర్. 273కి రూ.3,600, రూ.7,200, నెంబర్ 341కి రూ.4,000, రూ.8,700, సూపర్ 10కి రూ.6,300, రూ.6,400 ధర లభించింది. ఏసీ స్పెషల్ వెరైటీలైన తేజకు రూ.3,800, రూ.9,000, బ్యాడిగికి రూ. 3,500, రూ. 8,600, దేవనూరు డీలక్స్‌కి రూ.6,000, రూ.8,500, తెల్లకాయలకు రూ.500, రూ.4,500 ధర లభించినట్లు తెలిపారు.

176 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, జనవరి 2: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో ఈ-నామ్ ద్వారా 176 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు మంగళవారం విక్రయించారు. కొమ్ములు, కాయ ఒకే ధరలు పలికాయి. క్వింటాల్‌కు కనిష్ట ధర రూ.5004, గరిష్ట ధర రూ. 6800, మోడల్‌ధర రూ. 6800 పలికాయి.

రాయపూడి నిమ్మ మార్కెట్ ధరలు

తుళ్లూరు, జనవరి 2: రాయపూడి నిమ్మకాయల మార్కెట్ మంగళవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ, లావురకం టిక్కీ రూ.450నుంచి 500 వరకు ఉంది. పండు కాయ, సన్నరకం రూ.300 నుంచి 400 వరకు ధరలు పలికాయి.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

• స్పీకర్ డాక్టర్ కోడెల

నరసరావుపేట, జనవరి 2 : ప్రజల అవసరాలను తెలుసుకొనేందుకే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. స్థానిక డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. ఆర్థిక లోటు వున్నా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నదని కోడెల చెప్పారు. అర్హులందరికీ పింఛన్‌లు, రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని చెప్పారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీ మాఫీ కింద ఒక్కొక్కరికి రూ.6వేల వంతున ప్రభుత్వం అందజేసిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా స్కూల్‌కు పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం పంపిణీతోపాటు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తుండటం పరిపాలన సమర్థతకు నిదర్శనమని అన్నారు. అందరూ సంతోషంగా పండుగలు జరుపుకొనేందుకే క్రిస్మస్, సంక్రాంతి, రంజాన్ చంద్రన్న కానుకలను అందజేస్తున్నట్టు చెప్పారు. పేదల కోసం పెద్దఎత్తున గృహాల నిర్మాణం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇంతకు ముందెన్నడూ లేనివిధంగా నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలను అభివృద్ధి చేశామన్నారు. అర్హులందరికీ గృహాల నిర్మాణం, సంక్షేమ పథకాలను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ షేక్ షరీఫ్ మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. చంద్రన్న బీమా పథకం చెక్కులను, స్కాలర్ షిప్‌లను, పింఛన్‌లను డాక్టర్ కోడెల, ఎమ్మెల్సీ షరీఫ్ పంపిణీ చేశారు. సభలో మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, వైస్ చైర్మన్ షేక్ మీరావలి, కమిషనర్ ఎ.భానుప్రతాప్, ఎంఈఓ జి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ విజయజ్యోతికుమారి తదితరులు పాల్గొన్నారు. సభ వద్ద అంగన్‌వాడీ చిన్నారుల చేత కోడెల అక్షరాభ్యాసం చేయించారు. వైద్య ఆరోగ్య, పశు వైద్య శిబిరాలు నిర్వహించారు.



జన్మభూమి సభలో మాట్లాడుతున్న శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

• మంత్రి ఆనందబాబు

కూచిపూడి (అమృతలూరు) జనవరి 2 : రైతు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్ల అని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కూచిపూడిలో 5వ విడత జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీవో శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల మధ్యకు వచ్చి వారి సమస్యల పరిష్కారంతోపాటు గ్రామాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ఆర్థిక లోటులో దాన్ని అధికమించి రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళ్లుతున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలును అమలుచేస్తూ, ప్రజలకు మంచి పరిపాలన అందిస్తున్న వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. 54 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.24 వేల కోట్లు రుణమాఫీ చేశారన్నారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా రాష్ట్రంలో 46లక్షల మంది లబ్ధిపొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాల్లో నాటికి 85 నుంచి 90 శాతం మంది లబ్ధిపొందిన కుటుంబాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాల్లో నెలకు కనీసం రూ.10 వేలు ఆదాయం ఉండేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పట్టిసీమ ద్వారా డెల్టా ప్రాంతం సుభిక్షంగా ఉందన్నారు.


లబ్ధిదారుకు చంద్రన్న కానుక అందజేస్తున్న మంత్రి ఆనందబాబు

అనంతరం 16 మందికి రేషన్‌కార్డులు, 1బి అడంగళ్లు 50 మందికి, 164 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, 99 డ్వాక్రా గ్రూపులకు 28లక్షల 97వేల రూపాయలు వడ్డీ రాయితీ వారి ఖాతాల్లో జమ చేశారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. సంక్రాతి చంద్రన్న కానుక పంపిణీ చేశారు. తెలుగు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బొమ్మల కొలువును తిలకించారు. చిన్నారులకు భోగిపళ్ల పోసి, బాలింతలను ఆశీర్వదించారు. బాపట్ల గురుకుల పాఠశాల విద్యార్థుల నృత్యం ఆకట్టుకుంది. నియోజకవర్గ పరిశీలకులు సుధాకర్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ కూచిపూడి విజయ, ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి, సర్పంచ్ యలవర్తి బ్రహ్మానందం, నియోజకవర్గ ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, మండల ప్రత్యేక అధికారి రామ్మోహనరావు, ఎంపీటీసీ మేకా విజయకుమారి, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వారంలోగా మూడోవిడత రుణమాఫీ జమ

• మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 2 : మరో వారంలోపు ప్రభుత్వం మూడో విడత రైతు రుణమాఫీ నగదు జమ చేయనున్నదని పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని సాతులూరు, సొలస, గొట్టిపాడు గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలోపు 4, 5 విడతల రైతు రుణమాఫీ నగదును రైతు ఖాతాలలో వడ్డీతో సహా జమచేస్తామన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు పంచాయతీరాజ్‌శాఖమంత్రి నారా లోకేష్ రూ.10 వేల కోట్లను కేటాయించారన్నారు. ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారిస్తామన్నారు. దీంతోపాటు గ్రామాల్లో భూగర్భ డ్రైనేజి వ్యవస్థ, నెలకు రూ.149కే అత్యంత వేగంతో కూడిన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, టెలిఫోన్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు వివరించారు. ఉగాది నుంచి వెనుకబడిన వర్గాలవారికి చంద్రన్న పెళ్లికానుక అందుబాటులోకి తీసుకురానున్నట్టు వివరించారు. వేల కోట్ల ఆర్థికలోటు లోనూ ప్రతియేటా రూ.65 వేల కోట్లు సంక్షేమ రంగంపై వ్యయం చేయడం వంటి సాహసోపేతమైన నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమయిందన్నారు. రూ.10వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్‌ను తొలిసారిగా దేశంలో ప్రవేశపెట్టిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అసంఘటితరంగ కార్మికులకు చంద్రన్న బీమా అమలు చేస్తున్నట్టు వివరించారు. కుటుంబ వికాసం, సమాజ వికాసం లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


సాతులూరులో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్ కోన శశిధర్

సాతులూరులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కోన శశిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. నూతన రేషన్‌కార్డులు, పెన్షన్లు పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. పలు పథకాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు. ఆయా సభల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమ జిల్లా ప్రత్యేక అధికారిణి హేమ మునివెంకటప్ప, నరసరావుపేట ఆర్డీవో గంధం రవీందర్, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అత్తోటలో మంత్రి లోకేష్

పర్యటన వాయిదా

కొల్లిపర, జనవరి 2 : మండల పరిధిలోని అత్తోటలో బుధవారం జరగాల్సిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాకపోవడంతో వాయిదాపడింది. 4వ తేదీ అత్తోట లేక 5వ తేదీ తెనాలిలోనా మంత్రి పర్యటనపై అధికారులు సందిగ్ధంలో పడ్డారు. లోకేష్ పర్యటన విషయంలో సరైన సమాచారం లేకపోవడంతో అధికారులు తలలు పట్టుకున్నారు. అయితే 3న అత్తోటలో జరగాల్సిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని 4వ తేదీకి వాయిదా వేశారు. 4న జరగాల్సిన పిడపర్రు, పిడపర్తిపాలెం జన్మభూమి కార్యక్రమాలను 3వ తేదీ జరపటానికి అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

ఘనంగా 'స్మైల్' డెంటల్ క్లినిక్ వార్షికోత్సవం

• ఉచితంగా దంత పరీక్షలు


దంత పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గుంటూరు, జనవరి 2 :గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని స్మైల్ డెంటల్ క్లినిక్ నాలుగో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని క్లినిక్ ఎదుట ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. స్మైల్ గ్రూప్ ఆఫ్ డెంటల్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ గోళ్ళ కిరణ్ మాట్లాడుతూ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేతుల మీదుగా ప్రారంభించిన స్మైల్ డెంటల్ క్లినిక్ అంతర్జాతీయస్థాయి దంత చికిత్సలతో గుంటూరు జిల్లా ప్రజలకు చేరువకావటం ఆనందంగా ఉందన్నారు. నెల్లూరులో 16సంవత్సరాల అపార అనుభవంతో ఒంగోలు, గుంటూరు, బెంగళూరులో రెండు శాఖలు ఏర్పాటు చేశామన్నారు. ఉచిత దంత పరీక్షలకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో డాక్టర్ మానసారెడ్డి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.


సంతోషాలు రెట్టింపు
చేయడానికి సరికొత్త
ఆఫర్లతో
మీ ముందుకు వచ్చాయి
సంతోషాల
సంక్రాంతి
వేడుకలు
BUY 1 GET 2
1+1
For ₹999 GET 3
FLAT 20% OFF
BUY 1 GET 1
FLAT 50% OFF
ఇంకా మరెన్నో
ఉచిత బహుమతులు
*ప్రతి ₹1000 కొనుగోలు నుండి ప్రారంభం
BAJAJ FINSERV
బజాజ్ EMI కార్డ్ అనుమతించబడును
SBI Card
Extra 5% Cashback*
SOUTH INDIA shopping mall
హోటల్ గ్రాండ్ నాగార్జున ప్రక్కన,
మెయిన్ రోడ్, బ్రాడీపేట, గుంటూరు - 2
Ph : 0863 2323900

కేబుల్ టీవీ సంస్థకు రూ.10 వేలు పరిహారం.. ఫోరం ఆదేశం

చిలకలూరిపేట, జనవరి 2 : పట్టణంలోని వెంకటరెడ్డినగర్‌కు చెందిన వి రాధాకృష్ణమూర్తి అనే వినియోగదారుడికి కేబుల్ టీవీ ప్రసారాల విషయంలో అసౌకర్యం కలిగించి మానసిక క్షోభకు గురిచేసినందుకు గాను రూ.10వేలు పరిహారం చెల్లించవలసినదిగా జిల్లా వినియోగదారుల ఫోరం ఆదేశించింది. నాలుగు వారాల్లో పరిహారం చెల్లించకపోతే 9శాతం వడ్డీతో చెల్లించవలసి ఉంటుందని ఫోరం తీర్పు ఇచ్చింది. దీనికితోడు వెంటనే కేబుల్ టీవీ కనెక్షన్‌ను పునరుద్ధరించాలని కూడా మద్దినగర్‌లోని మదీనా కేబుల్ టీవీ నెట్‌వర్క్ సంస్థను ఫోరం ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. ఫోరం అధ్యక్షుడు బి.రామారావు, ఫోరం సభ్యులు టి.సునీత జారీ చేసిన తీర్పు ప్రతిని మంగళవారం వినియోగదారుడు రాధాకృష్ణమూర్తి ఇక్కడ అందచేశారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 2: పట్టణంలోని కృష్ణనగర్‌లో రూ.3.5కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న ఇండోర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్‌లైన్లు ఏర్పాటు చేస్తుండటంతో బుధవారం సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏడీఈ వై.ఏడుకొండలు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పండరీపురం, కృష్ణనగర్, నరసరావుపేట రోడ్డు, సంతరోడ్డు, బ్యాంకు కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైసీపీ నూతన కార్యాలయం ప్రారంభం

యడ్లపాడు, జనవరి 2 : మండలంలోని సంగంగోపాలపురంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్ సోమవారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్ చింతారావు, మండల అధ్యక్షుడు కల్లూరి విజయ్ కుమార్, గ్రామ అధ్యక్షుడు సైదులు, నాయకులు బి.శివరామకృష్ణ, ప్రసాద్, అంజయ్య, అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

యడ్లపాడు మండలం

తహసీల్దార్	:	9849904026
ఎంపీడీవో	:	9849903371
మండల వ్యవసాయాధికారి	:	8886614172
మండల విద్యాధికారి	:	9440240602
యడ్లపాడు ఎస్ఐ	:	9440796256
పోలీస్‌స్టేషన్	:	08647-276633
ఎలక్ట్రికల్ ఏఈ	:	9440817542
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	:	9966510314
పీహెచ్‌సీ డాక్టర్ -1	:	9440465388
పీహెచ్‌సీ డాక్టర్-2	:	9441479789

వారధులు.. సాధికార మిత్రలు..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 42 రకాల పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే పర్యవేక్షణను డ్వాక్రా సంఘాలకు అప్పగించారు. ఈ క్రమంలో ప్రతి 35 కుటుంబాలకు ఒక సాధికారమిత్రను ఎంపిక చేశారు. వీరు ప్రభుత్వ శాఖలు, లబ్ధిదారులకు సాధికార మిత్రలు అనుసంధానంగా వ్యవహరిస్తారు.



శిక్షణ పొందుతున్న సాధికార మిత్రలు

(చిలకలూరిపేట, జనవరి 2)

చిలకలూరిపేట మండలంలో 21 పంచాయతీల పరిధిలో మొత్తం 1,143 డ్వాక్రా సంఘాలు ఉండగా 11,220 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో 567 మందిని సాధికార మిత్రలుగా ఎంపిక చేశారు. వీరికి శిక్షణ అందించారు. మంగళవారం నుంచి గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి-మాఊరు సభల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించేపనిలో నిమగ్నమయ్యారు.

● శిక్షణ పూర్తిచేసుకున్న 567మంది

● జన్మభూమి-మాఊరు సభల నుంచి అవగాహన ప్రారంభం

పథకాల్ని ప్రజలకు చేరువ చేసేలా..

అన్ని రకాల సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే అంశాన్ని సాధికారమిత్రలు పర్యవేక్షిస్తారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకు వస్తారు. పథకాలపై సంతృప్తి శాతాన్ని పెంచడమే లక్ష్యంగా వీరు పనిచేయవలసి ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న పెళ్లికానుక, బీమా, ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం, ఆడపడుచులకు పసుపు, కుంకుమ, వెనుకబడిన తరగతులు, కాపులు, ముస్లింలు, క్రిస్టియన్లు, మహిళలు, వికలాంగులు, బ్రాహ్మణ, కార్మిక సంక్షేమం, రుణ ఉపశమన పథకం, వ్యవసాయశాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు వీరు తెలుసుకుంటారు. ఉద్యానశాఖ రాయితీ పథకాలు, ఎన్టీఆర్ జలసిరి, ప్రజాపంపిణీ వ్యవస్థ, ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు, మరుగుదొడ్ల నిర్మాణం, చెత్తనుంచి సంపద తయారీ, బెల్టు షాపుల రద్దు, విద్యారుణాలు, ఉచిత విద్య, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం, విద్యుత్ రంగం, ఉపాధిహామీ పథకం, తాగునీరు, పంచాయతీ సేవలు తదితర 42 రకాల పథకాలు పర్యవేక్షించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం అందించాలి.

శిక్షణ ఎంతగానో ఉపయోగం



ప్రభుత్వం అందించిన శిక్షణతో పథకాల అమలు తీరు తెలుసుకున్నాను. నాకు అప్పగించిన కుటుంబాల్లో వాటి గురించి ప్రచారం చేసి అవగాహన కలిగిస్తాను. క్షేత్రస్థాయిలో సమాచారాన్ని అధికారులకు తెలియపరుస్తాను.

- ఎస్ లక్ష్మీప్రభావతి, గొట్టిపాడు

బాధ్యతగా భావిస్తున్నా..



ప్రభుత్వం అప్పగించిన సాధికార మిత్ర విధినిర్వహణను నా బాధ్యతగా భావిస్తున్నాను. గ్రామంలో ఏమేమి పథకాలు అమలవుతున్నాయి. ఎంతమందికి చేరువలో ఉన్నాయనే వివరాలు సేకరిస్తాను. అర్హులందరికి అందేలా కృషి చేస్తాను.

- సావిత్రి, వేలూరు

శిక్షణ అందించాం



సాధికార మిత్రలందరికీ శిక్షణ అందించాం. వీరందరూ గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించాల్సి ఉంది. వీరి సేవలను ప్రజలు సద్వినియోగం చుకోవాలి. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పథకాలు అందించాలనే లక్ష్యంతో సాధికారమిత్రలందరికీ శిక్షణ ఇచ్చాం.

- ఫణికుమార్, వెలుగు ఏపీఎం

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం బుధవారం యడ్లపాడు పీహెచ్‌సీ పరిధిలో ఉదయం తిమ్మాపురం, మధ్యాహ్నం దింతెనపాడు గ్రామాల్లో సేవలు అందిస్తుంది.

నేటి కార్యక్రమాలు

చిలకలూరిపేట పట్టణంలో 6, 7, 8, 9 వార్డుల్లో జన్మభూమి సభలు జరుగుతాయి. 6వవార్డు సభ శివజ్యోతి రైసుమిల్లు వద్ద, 7వవార్డు సభ ఆర్‌సీఎం స్కూలు ఆవరణలో, 8, 9 వార్డుల సభ మద్దినగర్ కమ్యూనిటీ హాలు వద్ద జరుగుతాయి.

సినిమా గైడ్

కృష్ణమహల్	రాజా ది గ్రేట్
విజయభాస్కర్	ఒక్క క్షణం
కేఆర్ మినీ	టైగర్ జిందాహై
భాస్కర్	ఎంసీఏ
మంగాడీలక్స్	ఖాకీ
శ్రీనివాసా	జవాన్
విజయలక్ష్మి	ఆక్సీజన్
విశ్వనాథ్	నెక్స్ట్‌నువ్వే
రామకృష్ణ	మాతంగి
కళామందిర్	హలో
వెంకటేశ్వర	అదిరింది
సిటీ సెంటర్‌స్క్రీన్-1	జుమాంజి 3డి తెలుగు
సిటీ సెంటర్‌స్క్రీన్-2	2 కంట్రీస్

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్	హలో/ఎంసీఏ

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా-రూ.10, వంకాయ-రూ.30, బెండకాయలు-రూ.30, పచ్చిమిర్చి-రూ.24, కాకరకాయలు-రూ.30, బీరకాయలు- రూ.20, దొండకాయలు-రూ.24, గోరుచిక్కుళ్లు -రూ.20, చిక్కుళ్లు-రూ.40, దోసకాయలు -రూ.20, పొట్లకాయ- రూ.20, సొరకాయ -1రూ.20, మునగకాయ-1రూ.10, అరటి- 1 రూ.10, బంగాళదుంప-రూ.18, క్యారెట్- రూ.50, క్యాబేజి-రూ.20, క్యాలీఫ్లవర్- రూ.24, బీట్‌రూట్-రూ.40, ముల్లంగి-రూ.40, చేమదుంప-రూ.40, ఉల్లిపాయలు- రూ.45

ఎన్ఎంసీ బిల్లుతో ప్రజలకు నష్టం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్థానిక అధ్యక్షుడు డాక్టర్ పెద్దబ్బాయి



నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

చిలకలూరిపేట టౌన్, జనవరి 2 : కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లు(ఎన్ఎంసీ)తో ప్రజలకు జరుగుతున్న వైద్యసేవల్లో నాణ్యత లోపిస్తోందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చిలకలూరిపేటశాఖ అధ్యక్షుడు డాక్టర్ వెల్లటూరి పెద్దబ్బాయి అన్నారు. ఎన్ఎంసీ బిల్లుకు నిరసనగా స్థానిక ప్రైవేటు వైద్యశాలల్లో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్యసేవలు నిలిపివేసిన వైద్యులు నల్ల బ్యాడ్జిలతో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెద్దబ్బాయి మాట్లాడుతూ ఎన్ఎంసీ బిల్లు ప్రకారం స్వయం ప్రతిపత్తిగల బోర్డులు ఏర్పాటు అవుతాయన్నారు. ఇవి వైద్యవిద్య, మెడికల్ కళాశాలల అనుమతులు, రెన్యువల్స్, వైద్యుల ప్రాక్టీసుకు సంబంధించిన అంశాలను ప్రభావితం చేస్తాయన్నారు. హోమియో డాక్టర్లు కూడా అల్లోపతి వైద్యం చేసేందుకు అవకాశం కల్పిస్తుందని వాపోయారు. ఐఎంఐ కార్యదర్శి డాక్టర్ లావు అరుణ మాట్లాడుతూ వైద్యులు, వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు తీవ్రంగా నష్టపోతారన్నారు. వైద్య విద్యలోని సబ్జెక్టులపై పట్టు సాధించకుండానే వైద్యులుగా చలామణి అవుతారన్నారు. విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించే వారు ఇక్కడ ఎటువంటి అర్హత పరీక్ష లేకుండానే వైద్యులుగా కొనసాగే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరాలోచించి బిల్లును రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీ రాయపాటి సాంబశివరావును కలిసి వినతిపత్రం అందించామన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు కొమ్మినేని వీరశంకరరావు, ముద్దన రమేష్‌బాబు, ము ప్పాళ్ల హనుమంతరావు, కొల్లాఅమర్, లావు సతీష్, ఏపీఎస్ సురేష్‌కుమార్, కొల్లా సతీష్ కుమార్, వై.మధులత, రాణి, జి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ ఉపాధ్యక్షుడిగా గోపిదేశి అశోక్

చిలకలూరిపేట అర్బన్, జనవరి 2 : చిలకలూరిపేట నియోజకవర్గ బీసీ సంక్షేమసంఘం ఉపాధ్యక్షుడిగా గోపిదేశి అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు నిడమానూరు సాంబశివరావు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఉప్పాల భాస్కర్, పొన్నూరు కోటయ్య,క తుపాకుల అప్పారావు, ఆదినారాయణ, శ్రీనివాసరావు, సింగరయ్య, దామర్ల మనోహర్, గోరంట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందిస్తున్న బీసీ సంక్షేమనాయకులు

యూటీఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

యడ్లపాడు, జనవరి 2 : మండలంలోని సొలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌లను ఎంఈవో పిల్లి డేవిడ్ రత్నం మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఈవీవీ శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు ఎం. చింతయ్య, ఆర్ రోశయ్య, ఎస్ఎం ఈసా, టి.మధుసూదనరావు, ఎ.లక్ష్మీతులసి, గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్ వెల్ఫేర్ సొసైటీకి తప్పిపోయిన పిల్లల అప్పగింత

చిలకలూరిపేట టౌన్, జనవరి2 : తప్పిపోయిన చిన్నారులను పోలీసులు చేరదీసిన సంఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ కోటయ్య తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన వెంకయ్య, పోలమ్మ, భవాని అనే చిన్నారులు తమ బంధువులు చిలకలూరిపేట పట్టణంలో ఉన్నారన్న సమాచారంతో అక్కడకు వచ్చారు. కళామందిర్ సెంటర్‌లో తచ్చాడుతుండగా ట్రాఫిక్ పోలీసులు గమనించి స్టేషన్‌కు తరలించారు. వివరాలు సేకరించగా చిన్నారుల తండ్రి చనిపోయాడని, తల్లి ఆచూకీ తెలియలేదని వివరించారు. దీనితో గుంటూరు చిల్డ్రన్ వెల్ఫేర్ సొసైటీకి సమాచారం అందించడంతో వారు పట్టణానికి చేరుకుని చిన్నారులను గుంటూరు తరలించారు.



చిల్డ్రన్‌వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులకు చిన్నారులను అప్పగిస్తున్న ఎస్ఐ కోటయ్య

ఆంధ్రజ్యోతి
4
నరసరావుపేట
గుంటూరు। బుధవారం 3 జనవరి 2018
నరసరావుపేట । నకరికల్లు । రొంపిచర్ల । ఫిరంగిపురం

నేడు వీరవట్నంలో జన్మభూమి - మా ఊరు

పాల్గొననున్న స్పీకర్ కోడెల

రొంపిచర్ల, జనవరి 2: మండలంలోని అలవాల, వీరవట్నం, తుంగపాడు గ్రామాలలో బుధవారం జన్మభూమి, మా ఊరు కార్యక్రమం జరగనుంది. వీరవట్నంలో జరిగే కార్యక్రమానికి శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు హాజరవుతారని సాగు నీటి సంఘం అధ్యక్షుడు వెలగటూరి వెంకట నారాయణ, టీడీపీ నాయకులు జాష్టి ప్రసాదు, జాష్టి శ్రీనివాసరావు, జాష్టి నాగేశ్వరరావు, బోయపాటి వాసులు మంగళవారం తెలిపారు. మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు

స్పీకర్ కోడెల శివప్రసాదరావు



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల, ఎంపీపీ కే ప్రభాకరరావు

నరసరావుపేట రూరల్, జనవరి 2: రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో అన్ని సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తున్నదని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. సోమవారం మండలంలోని ములకలూరులో ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది.

ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు అధికంగా ఉన్నారని, వారందరికీ మరుగుదొడ్లు, పింఛన్‌లు, ఇతర సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని చెప్పారు. 80 శాతం గ్రామంలో సీసీ రోడ్లు పూర్తయ్యాయని, మిగిలిన 20 శాతం రోడ్లు నాలుగు నెలల్లో పూర్తవుతాయన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభించి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ షరీఫ్, మార్కెట్ యార్డు చైర్మన్ బొడ్డపాటి పేరయ్య, ఎంపీడీవో జీ శివప్రసాద్, హెచ్‌ఎంలు బీఎం సుభానీ, సుందరరావు, శ్రీనివాసరావు, ఆనంద్ కుమార్, సర్పంచ్ మేళం సౌమ్య, ఎంపీటీసీ జిలేకాబీ, గేరా ప్రాంక్లిన్, షేక్ ఖాదర్ మస్తాన్, మద్దుకూరి బ్రహ్మయ్య, కంచేటి వెంకటేశ్వర్లు, షేక్ జాన్‌వలి, బాజానీ, షేక్ ఉమర్, గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు. రైతు రథం కింద ట్రాక్టర్ పంపిణీ చేసి గ్రామంలో ద్విచక్ర వాహనం నడిపి అభిమానుల్లో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆనందాన్ని నింపారు. ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ డాక్టర్ కోడెలకు ఘన స్వాగతం లభించింది.

శారదా కళాశాల అధ్యాపకులకు డాక్టరేట్



బాలాజీ యాదవ్, గుత్తా సుబ్బారావు

నరసరావుపేట టౌన్, జనవరి 2: మండలంలోని కోటప్పకొండలోని శారదా ఫార్మా స్యూటికల్ కళాశాల అధ్యాపకులకు డాక్టరేట్లు వచ్చినట్లు ప్రిన్సిపాల్ గుత్తా సుబ్బారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుత్తా సుబ్బారావు బీపీ (హైపర్ టెన్షన్)పై చేసిన పరిశోధనకు ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, మద్దిన బాలాజీ యాదవ్ పెద్ద పేగు క్యాన్సర్‌పై పరిశోధనకు మహర్షి మార్కండేశ్వర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు.

ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు డీజే సతీష్ బాబు, కార్యదర్శి బీ మేరీ నిర్మల, అనీల్ కుమార్, అధ్యాపకులు తదితరులు అభినందించారు.



ర్యాలీలో పాల్గొన్న కేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రాధాకృష్ణ, అధ్యాపకులు జీ ఐసన్ హావర్ తదితరులు

జన్మభూమి-మా ఊరుపై

అవగాహనకు కళాశాల విద్యార్థుల ర్యాలీ

నరసరావుపేట రూరల్, జనవరి 2: మండలంలోని రావిపాడులో కొత్త రఘురామయ్య జూనియర్ కళాశాల విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం నిర్వహించే జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో సంక్షేమం, సంతృప్తిపై అవగాహన కోసం ఈ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ రాధాకృష్ణ, అధ్యాపకుడు జీ ఐసన్ హావర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా పీఎన్‌సీ కేఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంపై అవగాహన కోసం మండలంలోని కేసానుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. సంక్షేమం, సంతృప్తి అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగాల నాగమణి, కార్యదర్శి పీ శివయ్య, పీఎన్‌సీ కేఆర్ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు ఎం గోపాలకృష్ణ, ఎం అనీల్ కుమార్, కే శ్రీదేవి, కళాశాల ట్రెజరర్ ఎం అన్నపూర్ణ, జాయింట్ సెక్రటరీ పి శ్రీనివాస ప్రసాదు, ప్రిన్సిపల్ జీ వెంకటేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

నలగార్లపాడులో సమస్యలపై నిలదీత

అధికారులను ప్రశ్నించిన స్థానికులు



నలగార్లపాడులో రేషన్ కార్డు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఎం రామారావు తదితరులు

రొంపిచర్ల, జనవరి 2: మండలంలోని గ్రామాల్లో మంగళవారం ఐదో విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. నలగార్లపాడులో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో అధికారులకు స్థానికుల నుంచి ప్రశ్నలు ఎదురయ్యాయి. వ్యవసాయ శాఖ నుంచి అందవలసిన ఎరువులు, విత్తనాలు ఒక వర్గం వారికి ఇస్తున్నారని ఆరోపించారు. అంతేగాక మరుగు దొడ్ల నిర్మాణం జరిగి పూర్తయినా నిధులు మంజూరు చేయటం లేదని, గృహ నిర్మాణాలు, పింఛన్‌లు, రేషన్ కార్డు మంజూరులో వివక్ష చూపుతున్నారన్నారు. తహసీల్దార్ కోమటినేని నాసరయ్య మాట్లాడుతూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. జన్మభూమి కమిటీ సభ్యులు కొన్ని సమస్యలను ప్రస్తావించారు. మాచవరం, నలగార్లపాడు గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ ఎం రామారావు, యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు, డీసీ చైర్మన్ కొలికొండ కొండలు, మండల టీడీపీ అధ్యక్షుడు మెట్టు వెంకటేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఎంపీపీ ఎం రామారావు మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో వివిధ రకాల ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. యార్డు చైర్మన్ లింగా వెంకటేశ్వర్లు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, డ్వాక్రా మహిళలకు రుణాలు పంపిణీ చేశారు. రొంపిచర్ల, మర్రిచెట్టుపాలెం పీహెచ్‌సీల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు జరిగాయి. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శనలో ఉంచారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో కే మాధ్యూబాబు, ఏవో సరళ, ఏఈలు బాషా, శేషప్పయ్య, ఆదినారాయణరావు, ఐకేపీ ఏపీఎం భరత్ కుమార్, ఏపీవో ఆంజనేయ రాజు, సర్పంచ్‌లు డి రాజేశ్వరి, ఎం వెంకట రమణమ్మ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



రైల్వే శాఖ నిర్మించిన రైల్వే భూగర్భ బ్రిడ్జి

అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి ఏర్పాట్లు

మంగళవారం నాటికి పూర్తయిన రైల్వే శాఖ పనులు

నరసరావుపేట, జనవరి 2: ప్రకాష్ నగర్ రైల్వే గేటు వద్ద రైల్వే శాఖ చేపట్టిన రైల్వే భూగర్భ బ్రిడ్జి నిర్మాణం మంగళవారంతో పూర్తయ్యాయి. రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు పూర్తి చేశారు. రైల్వే ట్రాక్ కింద బ్రిడ్జి నిర్మాణాన్ని గత నెల 29న ఏడు గంటల వ్యవధిలో పూర్తి చేసిన విషయం తెలిసిందే. రైల్వే శాఖ పనులను పూర్తి చేయటంతో అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించేందుకు పబ్లిక్ హెల్త్ శాఖ సమాయత్తమైంది. గాంధీ పార్కులో నుంచి స్టేషన్ రోడ్డు వరకు, మరో వైపు ఆర్ అండ్‌బీ కార్యాలయ స్థలంలో నుంచి టౌన్ హాల్ వెనుక ఉన్న రోడ్డు వరకు భూగర్భ రైల్వే బ్రిడ్జి నుంచి అప్రోచ్ రోడ్లు నిర్మించాల్సి ఉంది. ఇందుకోసం పురపాలక సంఘం రూ.3.50 కోట్లు నిధులు కేటాయించింది. మార్చికల్లా ఆర్‌యూబీని వినియోగంలోకి తీసుకు వచ్చేవిధంగా పురపాలక సంఘం, పబ్లిక్‌హెల్త్ శాఖలు కసరత్తు చేస్తున్నాయి.

బ్రిడ్జి మంజూరు, నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయించటంలో శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేసిన కృషికి ప్రకాష్‌నగర్ వాసులు ఆయనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	జవాన్
విజేత	ఎంసీఏ
చిత్రాలయ	2 కంట్రీస్
శారదాంబ	ఒక్క క్షణం
రవికళామందిర్	హలో
లక్ష్మీనరసింహ	ప్రాజెక్ట్‌జెడ్

నరసరావుపేట — కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:10, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:30, బీర:40, పచ్చిమిర్చి:30, క్యారెట్:60, బంగాళదుంప:25, దోస:20, దొండ:20, క్యాబేజి:25, కాకర:40, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:50, క్యాలీఫ్లవర్:20, కీరదోస:30, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.8

పట్టణానికి నూతన ఎస్‌ఐలు

నరసరావుపేట లీగల్, జనవరి 2: మొదటి, రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లకు ఇరువురు నూతన ఎస్‌ఐలు బదిలీపై వచ్చారు. వీరు త్వరలో పదవీ బాధ్యతలు స్వీకరించనున్నట్టు సమాచారం. వీఆర్ నుంచి మొదటి పట్టణ ఎస్‌ఐగా ఏ గోపీకృష్ణ, రెండో పట్టణ ఎస్‌ఐగా కే వెంకటాద్రి నాయుడులు బదిలీ అయ్యారు. వీరిద్దరు ర్యాంకర్లేనని సమాచారం. గతంలో మొదటి పట్టణ ఎస్‌ఐగా పనిచేసిన జీ ఏడుకొండలు, రెండో పట్టణ ఎస్‌ఐగా పని చేసిన జీ అస్సాన్‌లు ఆరోపణలు నేపథ్యంలో వీఆర్‌కు వెళ్ళారు. వారిరువురిలో ఒకరు రిక్రూటీ, మరొకరు ప్రమోటీలు. కాగా ప్రస్తుతం బదిలీపై వచ్చిన ఇరువురు ప్రమోటీలే.

మందు బాబులకు జరిమానా

నరసరావుపేట లీగల్, జనవరి 2: మద్యం తాగి మోటారు సైకిళ్ళను నడిపిన కేసులో నేరం అంగీకరించటంతో నిందితులు కారంపూడి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన వజ్రాల సీతారామిరెడ్డి, నకరికల్లు మండలం నరసింగపాడుకు చెందిన ఆవుల అంకిరెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.2 వేలు జరిమానా విధిస్తూ స్థానిక రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సీ సురేష్ మంగళవారం తీర్పు వెలువరించారు. గత నెల 30వ తేదీన నకరికల్లులోని కారంపూడి జంక్షన్ వద్ద నకరికల్లు ఎస్‌ఐ జీ అనీల్ కుమార్ రాత్రి 8 గంటల సమయంలో వాహన తనిఖీ నిర్వహిస్తుండగా నిందితులు పట్టుబడ్డారు. వారిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా నేరం అంగీకరించారు.

నిర్లక్ష్యంగా ఆటో నడిపిన డ్రైవర్‌కు ...

నరసరావుపేట లీగల్, జనవరి 2: ఆటోను నిర్లక్ష్యంగా మితిమీరిన వేగంతో నడిపినట్టు నేరం అంగీకరించటంతో నిందితుడు బొల్లాపల్లి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన జరపాల శ్రీకాంత్ నాయక్‌కు రూ.250 జరిమానా విధిస్తూ స్థానిక రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సీ సురేష్ మంగళవారం తీర్పు వెలువరించారు. ఈ సంఘటన గత నెల 29న నకరికల్లులోని కారంపూడి జంక్షన్ వద్ద చోటు చేసుకుంది.

మాల మహానాడు పట్టణ కార్యదర్శిగా బుల్లెబ్బాయి

నరసరావుపేట రూరల్, జనవరి 2: మాల మహానాడు పట్టణ కార్యదర్శిగా పుస్తెల బుల్లెబ్బాయి, మండల ఉపాధ్యక్షుడుగా ముచ్చు బ్రహ్మయ్యలను నియమించారు. సోమవారం అరండల్‌పేటలోని మాల మహానాడు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోదా జాన్‌పాల్, దేవదానం, పుస్తెల డేవిడ్, సుంకర జయపాల్, యడ్ల ముత్యాలరావు, జన జాగృతి అధ్యక్షురాలు పిడతల రమాదేవి, కర్రి అనీల, ప్రసాదు, రాయపూడి కోటిస్వామి, స్వర్ణ శ్రీను, కారుమంచి కమల్, రవీంద్ర బాబు, మాలె రాజు, వీ ప్రేమ్ కుమార్, జొన్నలగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

ఫిరంగిపురం, జనవరి 2: పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి, మా ఊరు కార్యక్రమ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు. ప్రతి పేద వాడి అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దీనిని ప్రజలు గుర్తించి చంద్రబాబుకు మద్దతును ఇవ్వాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, పింఛన్‌లు, ఎన్టీఆర్ గృహాలు, దీపం పథకం, చంద్రన్న బీమా, డ్వాక్రా రుణాల మాఫీ, రైతు రుణాల మాఫీ, వ్యక్తిగత మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్, ఆర్థికాభివృద్ధి కై ఎస్సీ, ఎస్టీలకు రుణాలు, మహిళలకు డ్వాక్రా రుణాలు, మైనార్టీ రుణాలు, దుల్హన్ పథకం లాంటి పథకాలు దేశంలోనే ఇస్తున్న ప్రథమ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన తెలిపారు. మండలంలో జాతీయ రహదారి ఉండటం వలన రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎస్‌ఐ ఎం ఆనంద్ తెలపగా ఎమ్మెల్యే స్పందించి త్వరిత గతిన విచారణ జరిపించి రహదారి భద్రతను పెంచాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పీ లక్ష్మీనరసింహంను ఆదేశించారు. వైద్య శిబిరాన్ని సందర్శించి రోగుల జబ్బుల విషయాలను అడిగి తెలుసుకున్నారు. సరైన సమయంలో రైతు సమస్యల పై స్పందించి ఎక్కువ దిగుబడులు సాధించే విధంగా కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి బీ బ్రహ్మారెడ్డిని ఆదేశించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణిలకు సీమంతాలను ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమా ర్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెరికల అన్నమ్మ, యార్డు చైర్మన్ షేక్ మహమ్మద్ యాకూబ్, చిట్టా బాపూజీరెడ్డి, మాజీ ఎంపీపీ కే సుశీల, సర్పంచ్ పి సాంబయ్య, జోనల్ కో-ఆర్డినేటర్ మల్లేశ్వర కుమార్, మండల స్పెషల్ అధికారి పీ కుమార్, ఎంపీడీవో బీ శ్యామలాదేవి, తహసీల్దార్ జే పార్థసారథి, ఫరూక్ అహమ్మద్, ఎం ఆంజనేయులు, వై ప్రకాష్, కే ఆనంద్, హౌసింగ్ డీఈ ఆర్‌ఎస్‌కే రాజు తదితర మండల అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



గొల్లపాలెంలో పింఛన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

హేతుబద్ధంగా ఆలోచించేలా బోధించండి

ఉపాధ్యాయులతో నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్



కండ్లగుంటలో శాస్త్రవేత్తల విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న యండమూరి, పాఠశాల ఉపాధ్యాయులు

నకరికల్లు, జనవరి 2: విద్యార్థులు హేతుబద్ధంగా ఆలోచించేలా విద్యను బోధించాల నవలా రచయిత, సినీ దర్శకుడు యండమూరి వీరేంద్రనాథ్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కండ్లగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉపాధ్యాయులకు, మండల పరిధిలోని పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. జంపని ఆంజనేయులు స్మారకార్థం లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులు కండ్లగుంట శ్రీనివాసరావు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులతో యండమూరి మాట్లాడుతూ న్నారు. అబ్దుల్ కలాం లాంటి వాళ్లను తయారుచేయాలన్నదే తన లక్ష్యమన్నారు. మనసు, బుద్ధి ఒక్కటిగా ఉండటమే నిర్వాణ యోగమన్నారు. ఖమ్మంలో శర్మ, కాకినాడలో పార్థసారథి, హైదరాబాద్‌లో హుస్సేన్ గురువుల బోధనలతో ఉన్నతస్థితికి చేరగలిగానన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, ఉదాహరణలతో మనసుకు హత్తుకునేలా బోధించగలిగితే ఎందరినో ఉన్నత రంగాల్లో భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రశ్నావళి నిచ్చి ఉపాధ్యాయుల నుంచి, విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులలోని సృజనాత్మకతను వెలుగుచూసేలా బోధన సాగాలన్నారు. పిరమిడ్ విధానం ఆవశ్యకతను, ఎంచుకున్న రంగంలో ఎలా ఉన్నతస్థాయిని పొందవచ్చో వివరించారు. విద్యార్థుల్లో మానసిక స్థైర్యం, సూక్ష్మ నైపుణ్యాలను, విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా వ్యక్తిత్వ వికాసం దోహదపడుతుందని నరసరావుపేట ఉప విద్యాశాఖాధికారి పీవీజే రామారావు అన్నారు. యండమూరి వీరేంద్రనాథ్‌కి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రతిభ చూపిన విద్యార్థిని గడ్డం మల్లేశ్వరిని యండమూరి అభినందించి, సన్మానం చేశారు.

శాస్త్రవేత్తలు ఎంఎస్ స్వామినాథన్, హెచ్‌జే బాబా, సీవీ రామన్, గెలీలియో, థామస్ ఆల్వా ఎడిసన్, మోక్షగుండం విశ్వేశ్వరయ్యల విగ్రహాలను యండమూరి, ఉప విద్యాశాఖాధికారి పీవీజే రామారావు, నిర్మాణదాత పెమ్మసాని బ్రహ్మయ్యలు ఆవిష్కరించారు. శాస్త్రవేత్తఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్టా కోటేశ్వరరావు, శాస్త్రవేత్తల విగ్రహాల నిర్మాణ దాత పెమ్మసాని బ్రహ్మయ్య, దేచవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దొండేటి రేవతి, గాలి వెంకట్రావు మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



యండమూరిని సత్కరిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు



మాచవరం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ షరీఫ్

పేద పజ్రల అభ్యున్నతే సీఎం లక్ష్యం

ఎమ్మెల్సీ షరీఫ్

రొంపిచర్ల, జనవరి 2: పేద ప్రజల అభివృద్ధే ముఖ్యమంత్రి లక్ష్యమని ఎమ్మెల్సీ షరీఫ్ పేర్కొన్నారు. మండలంలోని మాచవరం గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయి వేల కోట్ల రూపాయలు అప్పుల్లో ఉన్నా పింఛన్‌దారులకు రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు అందజేస్తున్నారన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రుణాల మంజూరు పత్రాలను ఆయన అందజేశారు. శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధి పనులు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు యాంపాటి కోటిరెడ్డి, అంజిరెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ప్రత్యేకాధికారి ఆషారాణి

నకరికల్లు, జనవరి2: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జన్మభూమి-మావూరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని మండల ప్రత్యేకాధికారి సీహెచ్ ఆషారాణి తెలిపారు. మంగళవారం మండలంలోని చాగల్లు, కండ్లగుంట గ్రామంలో జన్మభూమి-మావూరు గ్రామసభలు నిర్వహించారు. చాగల్లుకు వీఆర్వో ఎం చంద్రశేఖర్‌ను, కండ్లగుంటకు పీఎస్ ఎం శైలేంద్రను జన్మభూమి-మావూరు కార్యక్రమానికి ప్రత్యేకాధికారిగా నియమించినట్లు తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి తెలిపారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను వారి దృష్టికి తీసుకొస్తే, ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధికారులు తీసుకున్నారు. తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్‌లు జాన్‌బీ, పమిడి రామయ్య, ఈవోపీఆర్‌ఆర్డీ కేవీఆర్ విజయ్‌కుమార్, ఆర్‌ఐ షేక్ జానీభాషా, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరేపల్లిలో చంద్రన్న కానుకల పంపిణీ

రొంపిచర్ల, జనవరి 2: మండలంలోని ఆరేపల్లి గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను మంగళవారం పంపిణీ చేశారు. మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు కనకదుర్గ వీటిని కార్డు దారులకు అందించారు. ప్రతి ఒక్కరు పండుగలను సంతోషాల నడుమ జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బాల మురళీకృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

నరసింగపాడులో పుష్యమాస పౌర్ణమి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అన్నపూర్ణాదేవి, కాశీవిశ్వేశ్వరస్వామి

నకరికల్లు, జనవరి2: మండలంలోని నరసింగపాడులో పుష్యమాస పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిపూజ, కలశస్థాపన, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, ఉత్సవమూర్తులకు అభిషేకం, అన్నపూర్ణాదేవికి మహిళాభక్తులచే లలిత సహస్రనామ కుంకుమార్చనలు చేశారు. కాశీవిశ్వేశ్వరునికి, అన్నపూర్ణాదేవిని విశేషంగా అలంకరించారు.పూజా కార్యక్రమాలను కే పవన్ కుమార్‌శర్మ, కే కేశవశర్మలు నిర్వర్తించారు.

రైతుబంధు పథకంపై కళాజాత

పెదకూరపాడు, జనవరి 2: రైతులు పండించే పంటలైన ధాన్యం, కందులు, మినుములు తదితర పంటలకు సంబంధించి దళారుల ప్రమేయం లేకుండా డైరెక్ట్‌గా రైతుకు మార్కెట్‌లో అమ్ముకోవచ్చనే విషయం పై వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కళాజాత సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని 75 తాళ్ళూరులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రైతుబంధు పథకం ముఖ్య ఉద్దేశం, రైతులు పండించే పంట సరైన ధరరాక రైతులు నష్టాలకు గురవుతున్నారని, పండించిన పంటలను గోదాములలో నిల్వ ఉంచి రుణాలను పొందవచ్చన్నారు. రైతులు తీసుకున్న రుణాలకు ఆరు నెలల వడ్డీ ఉండదని, రైతులు సరుకులను అమ్ముకోవచ్చని ఈ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.

40 ఏళ్ళలో లేని అభివృద్ధి.. 40 నెలల్లోనే..

● రానున్న కాలంలో నాగవరంపై మరింత శ్రద్ధ
● ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ భరోసా


నాగవరంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు, జనవరి 2: నాగవరం గ్రామ ప్రజలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి అండగా నిలిచారు. ఆ గ్రామానికి ఎంత చేసినా రుణం తీరదు. 40 ఏళ్లలో లేని అభివృద్ధి నాలుగేళ్లలోనే చేసి చూపించామని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మంగళవారం సాయంత్రం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎంపీపీ వల్లాల సుబాషిణి సభకు అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నాగవరం గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామన్నారు. దొడ్లేరు నుంచి హైదరాబాద్ మెయిన్ రోడ్డు వరకు నాగవరం మీదుగా తారురోడ్డు నిర్మించామన్నారు. నాలుగో విడత జన్మభూమిలో హామీ ఇచ్చిన విధంగా రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మించామని, అవసరమైతే మరో 20 లక్షలు కేటాయిస్తామన్నారు. గ్రామంలో 99 శాతం మహిళలకు డ్వాక్రా రుణాలు రద్దు చేయడమేకాక కొత్తగా రుణాలు కూడా ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో నాగవరంపై మరింత శ్రద్ధ చూపడమేకాక గ్రామస్థులు ఏది కోరినా ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు టీడీపీకి మరోసారి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మహిళల సంక్షేమం కోసం డ్వాక్రా రుణాలు రద్దు చేయటమేకాక పెళ్లికానుక, అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం, తల్లిబిడ్డ సంరక్షణ, చంద్రన్న బీమా, గర్భిణులకు సీమంతాలు మొదలైనవి నెరవేర్చామన్నారు. రైతు సంక్షేమం టీడీపీతోనే సాధ్యమవుతుందని, పట్టిసీమ ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత టీడీపీదేనన్నారు. రైతుల సంక్షేమం కోసం సబ్సిడీపై విత్తనాలు, పురుగు మందులు, రైతురథం పథకం కింద ట్రాక్టర్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, రాజుపాలెం మార్కెట్‌యార్డు ఛైర్మన్ పూజల వెంకటకోటయ్య, మండల అధ్యక్షుడు కూరపాటి సైదా, జడ్పీటీసీ చిలకా విల్సన్‌గ్లోరీ, టీడీపీ నాయకులు నలజాల సదాశివరావు, కోటేశ్వరరావు, పెదబాబు, తెలుగు మహిళా జిల్లా కార్యదర్శి వేగుంట రాణి, పఠాన్ మస్తాన్‌వలి, నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ విగ్రహావిష్కరణ


ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు, జనవరి 2 : పెదకూరపాడు మండలంలోని నాగవరంలో మంగళవారం సాయంత్రం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌గీ రామారావు విగ్రహాన్ని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టి రామారావు ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికి జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి వల్లాల సుభాషిణి, జడ్పీటిసి చిలకా విల్సన్‌గ్లోరీ, మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, పూజల వెంకటకోటయ్య, కూరపాటి సైదా, గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ కళావేదిక ప్రారంభం


నాగవరంలో కళావేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి

క్రోసూరు, జనవరి 2 : గ్రామాల్లో జరిగే సభలు, సమావేశాల నిర్వహణకు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు కళావేదికలు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నాగవరంలో 5 లక్షల రూపాయల వ్యయంతో యాదవ సంఘం వారు నిర్మించిన శ్రీకృష్ణ కళావేదికను మంగళవారం ఆయన ప్రారంభించారు. గ్రామంలో వేదిక నిర్మాణం జరుపుకోవటం అభినందనీయమన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ


ఎస్టీయు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న క్రోసూరు ఎంఈవో పాములు

క్రోసూరు, జనవరి 2: ఎస్టీయూ ప్రచురించిన క్యాలండర్లు, డైరీలు, ప్రభుత్వ ఉత్తర్వుల పుస్తకాలను మంగళవారం క్రోసూరు ఎంఈవో బి.పాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీయూ ప్రచురించిన క్యాలండర్లలోను, డైరీలను ఉపాధ్యాయులకు, విద్యావ్యవస్థకు ఉపయోగపడే విలువైన సమాచారాన్ని పొందుపరచటం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తిరిగి శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ అధ్యక్ష కార్యదర్శులు రాముడు, సిహెచ్ రవిగోవర్ధన్, నాయకులు సదాశివరెడ్డి, మంగితినాయక్, శ్రీనివాస్, రాధాకృష్ణ, రత్నంరాజు, ప్రవీణ, గ్రేసీకమల తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

టీడీపీ నాయకుడు మాదినేని సుబ్బయ్య


కంభంపాడు జన్మభూమి కార్యక్రమంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సుబ్బయ్య, పద్మావతి, కృష్ణ తదితరులు

పెదకూరపాడు, జనవరి 2: గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని నీరు, పారిశుధ్య కమిటీ ఛైర్మన్, నియోజకవర్గ టీడీపీ నాయకులు మాదినేని సుబ్బయ్య అన్నారు. మండలంలోని కంభంపాడులో మంగళవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అర్హులందరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారన్నారు. తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు మాట్లాడు తూ ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా గతంలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి కార్డులను అందించటంతో పాటు పింఛన్లు మంజూరు అయినవారికి మార్చి నుంచి పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. ఎంపీటీసీ అర్తిమళ్ళ పద్మావతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయటంతో పాటు అంతర్గత రోడ్లను సిమెంట్ రోడ్లుగా చేశారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 13 మందికి రేషన్‌కార్డులు, 26 మందికి ప్రభుత్వ పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ షేక్ మస్తాన్‌షరీఫ్, టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచి అత్తోట బాలశౌరి, 75 తాళ్ళూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మేడికొండ అంబేద్కర్, గృహ నిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి, పశువైద్యాధికారి రోజర్‌బిన్నీ, వ్యవసాయశాఖ అధికారి కె.అంజిరెడ్డి, మాజీ సర్పంచి దుప్పటి రామలక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, నాగేశ్వరరావు, వెలుగు సీసీలు నాగేశ్వరరావు, కనకారావు, తెలుగు మహిళా నాయకురాలు పద్మావతి, కృష్ణకుమారి, 75 తాళ్ళూరు స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి జొన్నలగడ్డ శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మహిళ మృతి

అచ్చంపేట, జనవరి2 : మండలంలోని తాడువాయి గ్రామ ఎస్సీ కాలనీలో టీడీపీకి చెందిన వేమవరపు సువార్త (23) సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ముగ్గురు కుమారులు, భర్త సీమోన్ ఉన్నారు. చంద్రన్న బీమా ద్వారా 5 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. పలువురు టీడీపీ స్థానిక నాయకులు సువార్త మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళి అర్పించిన వారిలో అచ్చంపేట మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు, క్రోసూరు మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ నందిగం ఆశీర్వాదం, ఎంపీపీ గుడేటి మార్తమ్మ అరుణ్, ఎంపీటీసీ ఎస్‌కే రసూల్, తాడువాయి మాజీ సర్పంచి మాడావత్ బాలూనాయక్, సందెపోగు శ్రీనివాసరావు, వి.సాగర్, బీమామిత్ర ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	: 9949098618
ఎస్‌ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్‌ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	: 9949098611
ఎస్‌ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482

పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకే జన్మభూమి


జన్మభూమి- గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎంపీడీవో అనురాధ

క్రోసూరు, జనవరి 2: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని క్రోసూరు ఎంపీడీవో అనురాధ అన్నారు. పీసపాడులో జరిగిన ఐదో విడత జన్మభూమి, గ్రామసభలో మంగళవారం ఆమె ప్రసంగించారు. సర్పంచి విప్పల వెంకటరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. గ్రామంలో వృద్ధాప్య పింఛన్లు, అంతర్గత రహదారులు, పక్కా గృహాల సమస్యల గురించి చర్చించటంతో పాటు ప్రజల నుంచి అర్జీలు కూడా స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు సాగునీటి సంఘం అధ్యక్షుడు కంచేటి నరసింహారావు, మాజీ సర్పంచ్ దానయ్య, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ మండల కార్యదర్శికి సత్కారం

క్రోసూరు, జనవరి 2: మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నలజాల కోటేశ్వరరావును క్రోసూరులోని ఏఈఎల్‌సీలో మంగళవారం ఘనంగా సత్కరించారు. చర్చి నిర్మాణ అభివృద్ధికి కోటేశ్వరరావు కృషి చేశారని చర్చి పాస్టర్ కటికల ఏసుదానం అన్నారు. కార్యక్రమంలో డెలిగేట్ మనోహర్, గాదెయ్య, కిషోర్ పాల్గొన్నారు.

నేడు తాడువాయి, పుట్లగూడెంలో జన్మభూమి

అచ్చంపేట, జనవరి2 : మండలంలోని తాడువాయి, పుట్లగూడెంలో బుధవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం జరుగుతున్నట్లు ఎంపీడీవో డీజీ నాయక్ తెలియజేశారు.

చల్లగరిగలో 98 శాతం పింఛన్లు

- 99 శాతం మరుగుదొడ్లు పూర్తి
- సామూహిక సీమంతాలు
- జన్మభూమి-మాఊరులో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



చల్లగరిగలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏసురత్నం

అచ్చంపేట, జనవరి 2 : మండలంలోని చల్లగరిగ గ్రామంలో 98 శాతం పింఛన్లు ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే నని ఎంపీటీసీ బేబిరాణి ఏసురత్నం అన్నారు. మంగళవారం మండలంలోని మాదిపాడు, చల్లగరిగ గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. మాదిపాడులో ఎంపీడీవో డీజీ నాయక్ టీం, చల్లగరిగలో తహసీల్దార్ జి.కరుణకుమార్ టీం పాల్గొన్నాయి. మాదిపాడులో జరిగిన కార్యక్రమానికి జన్మభూమి - మాఊరు కార్యక్రమ ప్రత్యేక అధికారి మురళీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐదో విడత జన్మభూమి- మా ఊరు కార్యక్రమాల్లో పలువురు అధికారులు మాట్లాడారు. మాదిపాడులో జింక్‌లోపం ఎక్కువగా ఉందని, కావాల్సినవారు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఐదుగురు రైతులు ఒక గ్రూపుగా ఏర్పడితే వారికి రుణాలు అందిస్తామని అన్నారు. మాదిపాడులో 75 గృహాలు మంజూరుకాగా ఇప్పటికి 45 గృహాలు పూర్తయ్యాయన్నారు. 17 గృహాలు మొదలుపెట్టాల్సి ఉందన్నారు. మిగిలిన గృహాలు వివిధ నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మాదిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో 15 మంది మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి వైద్య, పశుసంవర్ధక శాఖ, అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడేటి మార్తమ్మ, ఎంపీడీవో నాయక్, పీఏసీఎస్ రాయిడి విశ్వేశ్వరరావు, జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు, క్రోసూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నంది గం ఆశీర్వాదం, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే రంజాన్, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచి పాతూరి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, తాళ్ళూరి సుబ్బారావు, బోదెల సాంబిరెడ్డి, చల్లా అనూపకళ, కొరివి వెంకటరామయ్య, ఎస్‌కె.రంజాన్ పాల్గొన్నారు.



మాదిపాడులో సామూహిక సీమంతాల్లో పాల్గొన్న ఎంపీపీ గుడేటి మార్తమ్మ

చల్లగరిగలో 99 శాతం మరుగుదొడ్లు పూర్తిచేసుకొని 98 శాతం లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని ఎంపీటీసీ బేబి రాణి ఏసురత్నం అన్నారు. అర్హతగల వారందరికి పింఛన్లు, రేషన్‌కార్డులు ఇస్తున్నామని తెలిపారు. 36 లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటు కానున్నాయని, గ్రామంలో ఇప్పటికే 10 లక్షల రూపాయలతో శ్మశానవాటిక పూర్తయిందన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. మండలంలోని ప్రతి పాఠశాల ప్రహరీలకు నిధులు అందజేస్తున్నట్లు విద్యాశాఖ అధికారి తెలిపారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ జి.కరుణకుమార్, ఈవోపీఆర్‌డీ ప్రసాద్‌బాబు, పసుపులేటి పాపిరెడ్డి, ఎస్‌కే రసూల్, బి.రామయ్య, సరిమళ్ళ రామిరెడ్డి, హరనాధరెడ్డి, కన్నెగంటి బాబురావు, నెల్లూరు శ్రీనివాస్, బొంతు వెంకటేశ్వర్లు, సందెపోగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

అచ్చంపేట, జనవరి 2 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. 164 మంది విద్యార్థులు ఉండగా, వీరిలో 30 మంది ఇంగ్లిష్‌మీడియం వారు ఉన్నట్లు పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, ఎస్‌ఎంసీ చైర్మన్ వీరవల్లి భారతి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, యలమంద పాల్గొన్నారు.

సంక్రాంతి చంద్రన్న కానుక పంపిణీ



సంక్రాంతి చంద్రన్న కానుకను పంపిణీ చేస్తున్న పద్మావతి, కృష్ణ

పెదకూరపాడు, జనవరి 2: ప్రతి కుటుంబం సంతోషంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని, సంక్రాంతి చంద్రన్న కానుకను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పెదకూరపాడు నియోజకవర్గ టీడీపీ నాయకులు మాదినేని సుబ్బయ్య అన్నారు. మండలంలోని కంభంపాడులో మంగళవారం చంద్రన్న కానుకలను కార్డుదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అర్తిమళ్ళ పద్మావతి, సర్పంచి అత్తోట బాలశౌరి, మాజీ ఉపసర్పంచి అర్తిమళ్ళ కృష్ణ, మాజీ సర్పంచి దుప్పటి రామలక్ష్మయ్య, తెలుగు మహిళా నాయకురాలు పద్మావతి, సరిపూడి కృష్ణకుమారి, అర్తిమళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

పెదకూరపాడు, జనవరి 2 : విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు నిర్వ హించటం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అన్నారు. ఇటీవల పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాణ విశిష్టత, స్వచ్ఛభారత్, ఎన్నికల్లో ఓటుహక్కు, విద్యార్థులపాత్ర, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు మంగళవారం పెదకూరపాడులోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ ద్వారా విద్యార్థుల్లో పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ప్రతినిధులు హరివెంకట్, డివిజన్ కార్యదర్శులు కార్తీక్, వినయ్, యుటిఎఫ్ మండలశాఖ కార్యదర్శి ఓంకార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బలుసుపాడులో జన్మభూమి- మా ఊరు



బలుసుపాడులో పించన్ మంజూరు పత్రాన్ని పంపిణీ చేస్తున్న రామగోపాలరావు, శివమ్మలు

పెదకూరపాడు, జనవరి 2: మండలంలోని బలుసుపాడులో జన్మభూమి- మా ఊరు గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు మాట్లాడుతూ తమ కుటుంబ, సమాజ వికాసం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, జన్మభూమి కార్యక్రమం ద్వారా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి గీతారాణి, జడ్పీటీసీ షేక్ మస్తాన్‌షరీఫ్, మాజీ ఎంపీపీ మద్దినేని కోటేశ్వరరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, 75 తాళ్ళూరు సొసైటీ డైరెక్టర్ కల్లేపల్లి వెంకటేశ్వరరాజు, టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, గ్రామసర్పంచి బచ్చు హనుమంతరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు గంగినేని లీలావతి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు, దేవాదాయశాఖ ఈవో రంగిశెట్టి నాగమల్లేశ్వరరావు, విద్యుత్‌శాఖ ఏఈ నూతక్కి చిలకరాజు, పంచాయతీరాజ్ ఏఈ కిషోర్, ఉద్యానశాఖ అధికారి శిరీష, ఎస్ఐ జి.నాగేశ్వరరావు, ఆర్ఐ సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 26 మందికి పింఛన్ మంజూరు పత్రాలను, 19 మందికి రేషన్‌కార్డులను, చిన్నారులకు స్కాలర్‌షిప్‌ను పంపిణీ చేశారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసన కార్యక్రమాలు

అచ్చంపేట, జనవరి 2 : తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రస్తుత శీతాకాల పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణను డిమాండ్ చేస్తూ కార్యాలయాల వద్ద ఈ నెల 5వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందెపోగు నాగేశ్వరరావు, తుడుం రమేష్, కంభంపాటి నల్లయ్య, గొర్రెపాటి కళ్యాణ్, బత్తుల కోటేశ్వరరావు, సందెపోగు శ్రీనివాసరావు (నామాల), సీహెచ్ బాబు, దుద్ధుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేదలకు భరోసా



చంద్రన్న బీమాను పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ ముంతాజ్

పెదకూరపాడు, జనవరి 2: చంద్రన్న బీమా పేదలకు భరోసా అని ఎంపీటీసీ షేక్ ముంతాజ్ అన్నారు. పెదకూరపాడులో షేక్ మహ్మద్ షరీఫ్ మంగళవారం గుండెపోటుతో మృతిచెందాడు. నామిని జహీరాబికి చంద్రన్న బీమా నగదు ఐదు వేల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా ముంతాజ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు యజమాని చనిపోతే ఆ కుటుంబానికి పెద్దకొడుకుగా ఆదుకునేందుకు చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. చంద్రన్న బీమాలో సభ్యులుగా ఉండి ప్రమాదం జరిగిన కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. బీమామిత్ర వేమవరపు సుమలత పాల్గొన్నారు.

జన్మభూమి- మా ఊరు విజయవంతానికి విద్యార్థుల ర్యాలీ



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల ర్యాలీ

అచ్చంపేట, జనవరి 2 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జన్మభూమి- మా ఊరు కార్యక్రమం విజయవంతం కావాలంటూ ర్యాలీ నిర్వహించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుంచి ఎన్‌టీఆర్ విగ్రహం వరకు అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సీహెచ్ శోభన్‌బాబు, నెల్లూరి అనిల్‌కుమార్, బంకా తిరుపతిరావు, ఎస్‌కె హుస్సేన్, బి.నరసింహారావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : సర్పంచి కొల్లా

అన్నపర్రు(పెదనందిపాడు), జనవరి 2: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సర్పంచి కొల్లా ఉమామహేశ్వరి అన్నారు. మండల పరిధిలోని అన్నపర్రు కేఎస్‌ఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా వాలీవాల్ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలు ప్రారంభించి సర్పంచి మాట్లాడుతూ గెలుపొందిన క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం వరగాని, అన్నపర్రు జట్ల మధ్య పోటీ జరుగగా అన్నపర్రు జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సత్యం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.మోహన్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో మౌలిక వసతులకు ప్రాధాన్యం



అభివృద్ధి పనుల భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్ తదితరులు

పొన్నూరుటౌన్, జనవరి 2 : పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తెలిపారు. పట్టణంలోని 1, 2 వార్డుల్లో స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. 1వ వార్డులో రూ. 16.17 లక్షలతో రహదారి వెడల్పు, ఇరువైపులా మురుగునీటి కాల్వల నిర్మాణం, 2వ వార్డు వైష్ణవి నగర్‌లో రూ. 9.40 లక్షలతో నిర్మించనున్న రహదారులకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఈ రెండు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్ స్థానికులను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత, వైస్ ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, కౌన్సిలరు తానికొండ పద్మావతి, కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు, డీఈఈ పాములపాటి సాంబశివరావు చౌదరి, ఏఈ రాజా ఫణీంద్ర, టీడీపీ పట్టణాధ్యక్షుడు అహ్మాద్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ చౌదరి, వివిధ వార్డుల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య

పెదనందిపాడు, జనవరి 2 : ప్రభుత్వ, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలు అభివృద్ధి దిశలో పయనిస్తాయని మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య అన్నారు. మండలంలోని అబ్బినేనిగుంటపాలెం, పమిడివారిపాలెంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, ఎంపీపీ ముద్దన నగరాజకుమారి మాట్లాడుతూ వినూత్న పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అబ్బినేనిగుంటపాలెంలో చెరువుకు ఫెన్సింగ్ వేయాలని, డంపింగ్‌యార్డుకు స్థలం కేటాయించాలని అధికారులను రత్తయ్య కోరారు. అంగన్‌వాడీ వారు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పరీక్షలు చేసి మందులను అందచేశారు. అనంతరం అర్హులైనవారికి తొమ్మిది రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బత్తిని శారద, సర్పంచులు రావిపాటి నాగసరళ, ప్రత్తిపాటి మాధవీరవీంద్ర, ఎంపీడీవో షేక్ ఖాజాబీ, మండల ప్రత్యేకాధికారి షేక్ అస్రి, తహసీల్దార్ కె.మోహన్‌రావు, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఎస్సై సిహెచ్.సింగయ్య, ఆయా గ్రామాల కార్యదర్శులు, వీఆర్వోలు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి - మా ఊరు

ఎమ్మెల్యే నరేంద్రకుమార్



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరుటౌన్, జనవరి 2 : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి, దండమూడి, ఆరెమండ, గాయంవారిపాలెం గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే నరేంద్ర జన్మభూమి ప్రతిజ్ఞను చేయించారు. గ్రామ సభల వద్ద ఉచిత వైద్య శిబిరాలను, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే పశు వైద్య కేంద్రాల వద్ద పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. జన్మభూమి గ్రామ సభల్లో నూతన రేషన్‌కార్డుల పంపిణీ చేశారు. మామిళ్లపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ హాజరై మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో అత్యధికంగా రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహ నిర్మాణాల కోసం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దరఖాస్తులు వస్తున్నాయన్నారు. వీటిని పరిష్కరించే దిశగా జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గృహ నిర్మాణ పథకం కోసం అర్హులు దరఖాస్తు చేసుకుంటే తక్షణమే మంజూరు పత్రాలను అందిస్తున్నట్లు చెప్పారు. చంద్రన్న బీమా పథకం ద్వారా పేదల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ చంద్రన్న బీమా పథకంలో నమోదు కావాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ముస్లింపేద మహిళలకు వివాహ ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ. 50 వేలు అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ ఏడాది నుంచి ముస్లింలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కూడా ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పేదలందరూ సుఖసంతోషాలతో పండుగలు చేసుకోవాలని ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా పండుగ కానుకలను అందజేస్తుందన్నారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చే విజ్ఞాపనలను దరఖాస్తుల రూపంలో సేకరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ద్వారా గర్భిణులకు సీమంతం చేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి సలీమ్, మండల ప్రత్యేక అధికారిణి ఏడీఏ సీహెచ్.తిరుమలా దేవి, ఎంపీపీ బొర్రు సీతమ్మ, జన్మభూమి మండల కమిటీ సభ్యుడు బొర్రు రామారావు, ఏఎంసీ ఛైర్మన్ నన్నపనేని ప్రభాకరరావు, వైస్‌ఛైర్మన్ బండ్లమూడి బాబురావు, సర్పంచ్ లంకపోతు పద్మ, ఏఎంసీ డైరెక్టర్లు ఇక్కుర్తి సుబ్బారావు, బి.నారాయణ స్వామి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, హౌసింగ్ డీఈఈ రమేష్ బాబు, ఏఈ కోటేశ్వరరావు, ఏఓ శిరీష, సీడీపీఓ సుజాతా దేవి, ఎంఈవో శోభాచంద్, తదితరులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు, గ్రామ సభల్లో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి - ఛైర్‌పర్సన్ డాక్టర్ హేమలత



లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న ఛైర్‌పర్సన్ హేమలత

పొన్నూరు, జనవరి 2: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. స్థానిక లయన్స్ పాలీసర్వీస్ సెంటర్, ఏఎస్ఎం మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం జరిగిన ఐదో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఛైర్‌పర్సన్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక 1, 2, 3 వార్డులో జరిగిన జన్మభూమి సభకు స్థానిక మున్సిపల్ కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సజ్జా హేమలత మాట్లాడుతూ ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కృషితో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన జరిగిందన్నారు. రూ. 64 కోట్లతో పట్టణంలో డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం ద్వారా ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. రానున్న కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి పట్టణ ప్రజలు అండగా నిలవాలన్నారు. తొలుత జన్మభూమి సభలో ఏర్పాటుచేసిన అంగన్‌వాడీ పౌష్టికాహారం స్టాల్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సభలో సీఎం సందేశాన్ని కమిషనర్ అన్నం వెంకటేశ్వర్లు చదివి వినిపించారు. సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ జన్మభూమి సభలో పట్టణం, మండలంలో 526 కొత్త రేషన్‌కార్డులు మంజూరయ్యాయన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు 31 వేల మంది లబ్ధిదారులకు అందచేస్తున్నామన్నారు. అనంతరం లయన్స్ పాలీసర్వీస్‌సెంటర్ తరపున అధ్యక్షుడు ఆకుల సాంబశివరావు జన్మభూమి సభలో పాల్గొన్నవారికి పెరుగు అన్నం పెట్టారు. జన్మభూమి సభలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రత్నరాజు పర్యవేక్షణలో వల్లభరావుపాలెం ప్రభుత్వ ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ డాక్టర్ ఈశ్వర్ ఆధ్వర్యంలో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, సేవలు అందించారు. రోగులకు ఉచితంగా అలోపతి, ఆయుర్వేదిక్ మందులు అందచేశారు. గ్రామసభలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆకుల సాంబశివరావు, వార్డు కౌన్సిలర్లు టి.పద్మావతి, కామంచి వెంకటసుబ్బారావు, షేక్ షర్మిల, దాసరి శ్రీనివాసరావులతో పాటు పట్టణ టీడీపీ, యువత అధ్యక్షులు అహ్మాద్‌ఖాన్, తోట ప్రసాద్, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి టి.లక్ష్మీనారాయణచౌదరి, టి.దుర్గయ్య, వేజండ్ల హనుమంతరావు, కొండవీటి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ పి.వీరాంజనేయులు, ఆర్‌వో డి.సోమశేఖరయాదవ్, మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పిలు, హ్యాబిటేషన్ ఆఫీసర్లు, జన్మభూమి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బులియన్ మర్చంట్స్ అధ్యక్షుడిగా ఆలపాటి ఎన్నిక



ఆలపాటి ఓంకార్‌నాథ్

పొన్నూరు, జనవరి 2: పొన్నూరు ది బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ పాలక వర్గ సభ్యుల ఎన్నిక స్థానిక బులియన్ మర్చంట్ అసోసియేషన్ హాలులో మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా ఆలపాటి ఓంకార్‌నాథ్, కార్యదర్శిగా 28 వార్డు కౌన్సిలర్ షేక్ మహ్మాద్‌గౌస్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ మేరకు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ప్రకటించింది. రెండేళ్ళ పాటు వీరు అధ్యక్ష, కార్యదర్శులుగా కొనసాగుతారు. బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్య క్ష, కార్యదర్శులను అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖు లు, అభిమానులు అభినందనలు

అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్‌లు

కాకుమాను, జనవరి 2 : అర్హులైనవారందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్లు టీడీపీ ప్రభుత్వం ఇస్తున్నట్లు జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్ అన్నారు. మండల పరిధి లింగంగుంటపాలెంలో మంగళవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. తహశీల్దార్ జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జానీమూన్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాలు అభివృద్ధి జరగాలని ఆమె ఆకాంక్షించారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ఎంపీపీ శైలజ మాట్లాడుతూ డ్వాక్రా రుణ మాఫీ, రైతు రుణ మాఫీ చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.అనంతరం అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వేమూరి రవీంద్ర, ఏపీఎంలు సుధీర్, సంతోష్, ఎంఈవో కెన్నడీ, ఏఈలు ఆనందరావు, కిరణ్‌కుమార్, డాక్టర్ వినీల పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	హలో
పీవీఎస్	ఎంసీఏ - మిడిల్ క్లాస్ అబ్బాయి
శ్రీనివాస	టు కంట్రీస్
సుబ్బరాయ	ఒక క్షణం

ప్రత్తిపాడు వార్తలు

రెండువర్గాలు ఒక్కటవుతాయి

- ఇరువర్గాలతో శాంతి కమిటీలు ఏర్పాటు చేస్తాం
- గొట్టిపాడు ఘటనపై ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు

ప్రత్తిపాడు, జనవరి 2: గొట్టిపాడుకు చెందిన రెండు వర్గాలు రెండు రోజుల్లో ఒక్కటవుతాయని ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు స్పష్టం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక నేతలతో కలిసి గొట్టిపాడుకు చెందిన ఒక వర్గం నాయకులతో చర్చలు జరిపారు. మరో వర్గంతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇరువర్గాలు ఘర్షణకు దిగి పొరపాటు చేశాయన్నారు. గ్రామంలో ఎప్పుడూ శాంతియుత వాతావరణం ఉండాలన్నారు. పుకార్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దన్నారు. దీనిని కొందరు రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఒక్కో వర్గానికి చెందిన 10 మందితో శాంతి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. దాడులు అనే విధానానికి స్వస్తి పలకాలని ఇరువర్గాలకు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయత్నాలు చేస్తున్నామన్నామన్నారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కలెక్టర్‌తో మాట్లాడానన్నారు. రెండు రోజుల్లోనే సమస్యను సామరస్యం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, జడ్పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు ఇతర నేతలు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం : మన్నవ



ఆరోగ్య బీమా కార్డులు పంపిణీ చేస్తున్న మిర్చియార్డు ఛైర్మన్ సుబ్బారావు

వట్టిచెరుకూరు, జనవరి 2 : ప్రవాసాంధ్రుల సహకారంతో పేద వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. వట్టిచెరుకూరు మండలం చింతపల్లిపాడులో ప్రవాసాంధ్రుల ఆధ్వర్యంలోని నాట్స్, ఏపీఎన్‌ఆర్‌టీ సంస్థలు పేదలకు ఉచిత వైద్య బీమా కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహన్ కృష్ణ ఉచిత వైద్య బీమా పథకానికి ఆర్థిక సహాయం చేశారు. ఏపీఎన్‌ఆర్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నారై డాక్టర్ మాధవి, ఆ సంస్థ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మంచాల భారతి, మిర్చి యార్డు డైరెక్టర్ మన్నవ వెంకటేశ్వరరావు, ఏసుబాబు, లేపాక్షి డైరెక్టర్ వట్టికూటి హర్షవర్ధన్, తెలుగుయువత నాయకుడు మన్నవ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందున్నాం : సుబ్బారెడ్డి

ప్రత్తిపాడు, జనవరి 2 : అభివృద్ధిలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఎంతో ముందున్నదని జీడీసీసీబీ వైస్ ఛైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని చినకోండ్రుపాడు, నిమ్మగడ్డవారిపాలెం గ్రామాలలో జన్మభూమి - మా ఊరు గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినకోండ్రుపాడులో జరిగిన సమావేశంలో కుర్రి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రావెల కిషోర్‌బాబు అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజారంజక పాలన సాగిస్తూ ప్రతి పేదవానికి లబ్ధిచేకూరే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. జడ్‌పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు మాట్లడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి కానుక పంపిణీ, అడంగళ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. అన్ని శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చాయి. ఎంపీడీవో పావులూరి బాలమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ పోతురాజు పద్మావతి తదితరులు పాల్గొన్నారు. కోండ్రుపాడు సర్పంచ్ నేలపాటి శౌరీలు, ఎంపీటీసీ జయరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో ఏపీ ముందంజ

పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర కుమార్



శేకూరు జన్మభూమి - మా ఊరు గ్రామసభలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

చేబ్రోలు, జనవరి 2: అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రాల్లో నవ్యాంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉందని పొన్నూరు ఎమ్మెల్యే, సంగండెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండలంలోని శేకూరు గ్రామంలో మంగళవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభ శివాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఆన్‌లైన్ విధానంలో అమలు చేస్తున్నామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో సాంకేతికను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 103 సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా 48 మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఉపాధి కూలీలకు గడ్డ పలుగులు అందించారు. సంక్రాంతి చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందించారు. బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించి వారికి పౌష్టికాహారం అందించి ఆశీర్వదించారు. జడ్పీ పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి కెజీయాకుమారి, ఎంపీడీవో బి.శివనారాయణ, ఎంపీపీ షేక్ ఖాదర్‌బాషా, మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ వరప్రసాద్, పీఆర్‌ఏఈ మోషా, ఆర్‌డబ్లుఎస్ ఏఈ సాంబశివరావు, ఏఈ సంధ్యారాణి, ఎంఈవో రామనరసింహారావు, సర్పంచి జి.సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు వడ్లమూడిలో జన్మభూమి - మా ఊరు

జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వడ్లమూడి గ్రామంలో జన్మభూమి మా ఊరు గ్రామసభ జరుగుతుందని ఎంపీడీవో బి.శివనారాయణ మంగళవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు వడ్లమూడి పంచాయతీ ఆవరణలో గ్రామసభ జరుగుతుందని వెల్లడించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జవహర్‌రాణి ఎంపిక



పెదనందిపాడు, జనవరి 2: స్థానిక కొత్తపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా చేస్తున్న మక్కెన జవహర్‌రాణి రాష్ట్రస్థాయి ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు మంగళవారం ఉత్తర్వులు అందించినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు బుధవారం సావిత్రిబాయిఫూలే జయంతి సందర్భంగా విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి అవార్డును రాష్ట్రప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. జవహర్‌రాణి ఎంపిక పట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి : ఎంపీపీ

వట్టిచెరుకూరు, జనవరి 2 : క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టిందని వట్టిచెరుకూరు మండల అధ్యక్షురాలు జి శ్రీదేవి సూచించారు. మండలంలోని కోవెలమూడి, కారంపూడి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మన ఊరు గ్రామ సభను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన సభలకు సర్పంచ్‌లు తోట సంతోష కుమారి (కోవెలమూడి), నాగిశెట్టి కోటేశ్వరమ్మ (కారంపూడిపాడు) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభల్లో పెన్షన్‌లు, రేషన్ కార్డులు, చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేక అధికారి రజిని ప్రియ, ఎంపీడీవో సుధాకర్, తహసీల్దార్ రాములు నాయక్, డిటి సీతామహాలక్ష్మి, ఇవోపిఆర్‌డి సాయిలీల తదితరులు ప్రసంగించారు.

వైన్ షాపు తనిఖీ

పెదనందిపాడు, జనవరి 2 : స్థానిక శ్రీశ్రీ వైన్ షాపును మంగళవారం రాత్రి ఎక్సైజ్ సీఐ సుకన్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాకు రిజిస్టర్‌ను, స్టాక్‌ను పరిశీలించారు. దుకాణంలో లూజు అమ్మకాలు గుర్తించామని, దీనిలో భాగంగా షాపు మూయించివేసినట్లు ఆమె తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



స్కాలర్‌షిప్ అందజేస్తున్నస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్, ఎంపీపీ శైలజ

కాకుమాను, జనవరి 2: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్ ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని కొల్లిమర్లలో మంగళవారం ఐదో విడత జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జానీమూన్, ఎంపీపీ నక్కల శైలజ పాల్గొన్నారు. జానీమూన్ మాట్లాడుతూ జిల్లాలో 386 ఉన్నత పాఠశాలలో 40 వేల మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారన్నారు. చంద్రన్న విద్యా జ్యోతి పథకం ద్వారా విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందచేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ నక్కల శైలజ మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు పేద గృహాలలో వెలుగులు నింపారన్నారు. గత జన్మభూమిలో 35 అర్జీలు రాగా 32 పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొల్లిమర్ల రామకోటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి మోహన్ రావు, ఎంఆర్‌ఐ బాలాజీ, ఈవోపీఆర్డీ వరప్రసాద్, నాయకులు సంగండెయిరీ మాజీ ఛైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి, అగస్టీన్‌చౌదరి, అగస్టీన్‌బాబు, సునీల్‌చౌదరి పాల్గొన్నారు.

చేబ్రోలులో ఘనంగా శివముక్కోటి

చేబ్రోలు, జనవరి 2: చేబ్రోలు శ్రీ నాగేశ్వరస్వామి, శ్రీ భీమేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివ ముక్కోటి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవస్థానాలలో స్వామివార్లను భక్తులు దక్షిణ ద్వార దర్శనం చేసుకున్నారు. భక్తులకు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి గట్టుపల్లి పాండురంగారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో సంగండెయిరీ టెక్నీషియన్ మృతి



మృతుడు ఫణేంద్ర (25)

పెదకాకాని, జనవరి 2 : పెదకాకాని సమీపంలోని ఎన్టీఆర్ మానస సరోవరం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సంగండెయిరీలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్న వడ్లమూడి గ్రామానికి చెందిన జొన్న ఫణేంద్ర (25) మృతి చెందాడు. మంగళవారం తన తాతయ్యను పెదకాకాని సమీపంలోని శంకర కంటి ఆసుపత్రిలో కంటి పరీక్షలు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వడ్లమూడి నుంచి బయల్దేరాడు. మార్గం మధ్యలోనే జాతీయ రహదారిపై ఎన్టీఆర్ మానస సరోవరం వద్ద ఆగి ఉన్న టిప్పర్ లారీని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో ఫణేంద్ర అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన తన తాతయ్యను మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతుని మేనమామ శివన్నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పదిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి: జడ్పీటీసీ

చెరుకుపల్లి, జనవరి 2: పదో తరగతి పరీక్షల్లో మండలంలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని జడ్పీటీసీ పిట్టు శ్రీనివాసరెడ్డి అన్నారు. గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2017-18 విద్యా సంవత్సరానికిగాను 153 మంది విద్యార్థులకు పదో తరగతి మెటీరియల్‌ను మంగళవారం అందచేశారు. కార్యక్రమానికి హెచ్‌ఎం పులిలాజర్ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా సాయంత్రం వేళల్లో అదనపు తరగతులను ఏర్పాటు చేయాలని శ్రీనివాసరెడ్డి కోరారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, అనుపమ, కాటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి చంద్రబాబు

ఎమ్మెల్యే అనగాని

అద్దంకివారిపాలెం (నగరం), జనవరి 2: సీఎం చంద్రబాబు రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం అద్దంకివారిపాలెంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ పోలవరం అనేది ప్రజల ఆకాంక్ష అయితే పట్టిసీమ రైతులకు తక్షణం ప్రయోజనం కల్గించిందన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా రైతులు 40 బస్తాల దిగుబడి సాధించటంలో పట్టిసీమ పాత్ర ప్రధానమైందన్నారు. వైద్యం, ప్రజారోగ్యానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఒకే మండలంలో రెండు సీహెచ్‌సీలు (సామాజిక ఆరోగ్య కేంద్రాలు) నిర్మించటం ఇందుకు నిదర్శనమన్నారు. ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చి 24 గంటలు వైద్యసేవలందే విధంగా ఏర్పాటు చేశామని, రూ.3 కోట్లతో భవన సముదాయం నిర్మించేందుకు శంకుస్థాపన చేశామన్నారు. రూ.37 కోట్లతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫర్నిచర్, ప్రహరీ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు విద్యాశాఖ అనుమతి ఇచ్చిందన్నారు. నియోజకవర్గ జన్మభూమి ఇన్‌చార్జి, ఐపీఎస్ అధికారి కేటీ ఉజాలా మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల్లో సామాజిక, ఆర్థిక సమస్యలతోపాటు వ్యక్తిగత సమస్యలపై దరఖాస్తులు అందచేయవచ్చన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్స్‌ను అందించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీసీపీఎస్ యూనియన్ నాయకులు బాలకోటేశ్వరావు, మురళీమోహన్‌లు వినతిపత్రాన్ని ఎమ్మెల్యే అనగానికి అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ విచారపు వీరయ్య, జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ, గ్రామసర్పంచ్ విచారపు పావని, మండల ప్రత్యేక అధికారి ధనుంజయరావు, ఎంపీడీవో ఉప్పలపు గణేష్‌బాబు, ఏడీఏ మేకపోతుల వెంకటేశ్వర్లు, పశువైద్యాధికారి రమణమ్మ, ఏఈలు ఫిరోజ్‌లాల్, గోపాలకృష్ణ, ఎంఈవో హరిబాబు పాల్గొన్నారు.


పల్లపట్లలో స్కాలర్‌షిప్ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

పల్లపట్లలో జన్మభూమి

నిజాంపట్నం, జనవరి 2: 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని మంగళవారం పల్లపట్ల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నవ్యాంధ్రప్రదేశ్‌లో పేదరికాన్ని రూపుమాపే దిశగా ఉన్నతమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు.

ఈ సందర్భంగా 30 గ్రూపులకు కోటి 30 లక్షల వడ్డీలేని రుణాలు అందించారు. 111 మంది విద్యార్థులకు 132 వేల ఉపకార వేతనాలను అందించారు. సాధికార మిత్రలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఐజీ ఉజ్వల్, ప్రత్యేక అధికారులు వెంకటేశ్వర్లు, ధనుంజయ, తహసిల్దార్ వహిద్, ఎంపీడీవో పృధ్వీరాజ్, వెంకట్‌యాదవ్, సర్పంచ్ ద్వారయ్య, బీఆర్‌కె, రమణ పాల్గొన్నారు.

మోళ్లగుంటలో...

మోళ్ళగుంట (రేపల్లె), జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారానికే 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని జడ్పీటీసీ కాగితాల సుబ్బారావు అన్నారు. మంగళవారం మండలంలోని మోళ్ళగుంట గ్రామంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు ఈవోపీఆర్‌ఆర్డీ తాతా శివశంకరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ కాగితాల సుబ్బారావు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా జన్మభూమి కార్యక్రమాన్ని తలపెట్టి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే జన్మభూమి కార్యక్రమంలో రేపల్లె మండలానికి 450 పింఛన్లు, 280కు పైగా రేషన్‌కార్డులు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మండలంలో కామరాజుగడ్డలో ఎంపీడీవో శోభారాణి, గంగడిపాలెంలో తహసీల్దార్ రమణకుమారి ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని 55 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.

కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సీహెచ్ సాయి ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మోహన్‌రావు, సర్పంచ్‌లు రాజారావు, పచ్చిగళ్ళ సుజాత, తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, చోడాయపాలెం ఎస్‌ఐ సీహెచ్ సాంబయ్య, ఎంఈవో నవీన్ కుమార్, కార్యదర్శులు పుష్పకుమారి, దాసరి శ్రీనివాసరావు, షేక్ గౌస్ బాషా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


అద్దంకివారిపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రసాద్


మోళ్లగుంటలో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడుతున్న జడ్పీటీసీ కాగితాల సుబ్బారావు

పాలిటెక్నిక్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

నిజాంపట్నం, జనవరి 2: ఐటీఐ కోర్సులో ఫిట్టర్, ఎలక్ట్రికల్ పూర్తి చేసిన విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని నిజాంపట్నం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌సీహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు నిజాంపట్నం, తెనాలి కళాశాలల్లో సంప్రదించాలని కోరారు.


డ్వాక్రా గ్రూపు సభ్యులకు లింకేజీ రుణాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు, కౌన్సిలర్ దేవగిరి రంగారావు

ప్రజలు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

చైర్మన్ తాడివాక

రేపల్లె, జనవరి 2: మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు సాంకేతికతలను అందిపుచ్చుకోవటం ద్వారా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా దోహదపడుతుందని చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఒకటి, రెండు, మూడో వార్డులో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాలకు అర్హులై ఉండి అందని వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం అర్హులైన వారికి రేషన్‌కార్డులు, డ్వాక్రా గ్రూప్ లింకేజీ రుణాలు పంపిణీ చేశారు. బాలింతలకు పౌష్టికాహారం, పింఛన్లు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో వైస్‌చైర్మన్ టీకేవీ గుప్త, కౌన్సిలర్లు దేవగిరి రంగారావు, డొక్కు వీరయ్య, తాడిబోయిన ఆశీర్వాదం, కమీషనర్ మారుతీ దివాకర్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపన

నగరం, జనవరి 2: నగరం శివారు అనగాని రంగారావు ఎస్టీ కాలనీలో 33 ఎన్టీఆర్ గృహాలకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పాలనలో పీడితతాడిత దళిత బహుజనులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి పక్కా గృహ నిర్మాణాలు చేపట్టామన్నారు. ముత్తుపల్లిలో కాల్వ గట్లపై కాలం గడిపే 33 యానాది కుటుంబాల కోసం కాలనీ ఏర్పాటు చేసి పక్కాగృహాలు నిర్మిస్తున్నామన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో పేదలకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆర్డీ సంస్థ ముందుగానే కాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో పూర్తి సహకారం అందించిందని ఆయన తెలిపారు. అనంతరం అనగాని రంగారావు ఎస్టీ కాలనీ రోడ్డును 29 లక్షల రూపాయలతో నిర్మించే సిసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అమర్తలూరి దీనకుమారి, లోకం మోషే, ఎంపీపీ విచారపు వీరయ్య, జడ్పీటీసీ మేకా వెంకట శివరామకృష్ణ, హౌసింగ్ పీడి శివరాం, ఈఈ బసవయ్య, వీఆర్వో, అసోసియేట్ డైరెక్టర్ ఫాదర్ వేలాంగి, కొమరగిరి నాగేశ్వరరావు, కంతేటి వెంకట రమణ పాల్గొన్నారు.


గిరిజన గృహాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనగాని



షటిల్ విజేతలకు బహుమతుల పంపిణీ

రేపల్లె, జనవరి 2: మున్సిపల్ ఔట్ డోర్ స్టేడియంలో నూతన సంవత్సరం సందర్భంగా షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. నాగళ్ళ సాయి సుధ జ్ఞాపకార్థం మేనల్లుడు మాగంటి నితీష్ సహకారంతో ఈ పోటీలను నిర్వహించారు. విజేతలకు మంగళవారం పరిటాల యువసేన అధ్యక్షుడు డి ధరణి కుమార్ బహుమతులను అందచేశారు.

సమస్యలు పరిష్కరించుకోండి

నోడల్ అధికారి

చెరుకుపల్లి, జనవరి 2: జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించుకోవాలని జన్మభూమి నోడల్ అధికారి శ్రీనివాసరావు అన్నారు. నడింపల్లి పంచాయితీ ఆవరణలో సర్పంచ్ గోగినేని వసుధ అధ్యక్షతన మంగళవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. 17 అర్జీలు అందినట్లు తెలిపారు. అదేవిధంగా కుంచాలవారిపాలెంలో ఎంపీడీవో సుభాని అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్టు శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శేషకుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి చేనేత హస్తకళా మేళా

రేపల్లె, జనవరి 2: పట్టణంలోని మైనేని సీతారామయ్య కల్యాణ మండపంలో బుధవారం నుంచి 13వ తేదీ వరకు అఖిల భారత చేనేత హస్తకళా మేళా ప్రదర్శన నిర్వహించటం జరుగుతుందని హస్తకళా మేళా అధ్యక్షుడు ఎం.సుఖేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేళాలో పోచంపల్లి, హైదరాబాద్, ఎంబ్రాయిడరీ చీరలు, కొండపల్లి బొమ్మలు, ఆయుర్వేద ఔషధాలు, కళాత్మక ఆభరణాలు తదితర వస్తువులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలు సందర్శించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

చంద్రన్న కానుకల పంపిణీ

నిజాంపట్నం, జనవరి 2: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకలను బావోజీపాలెం గ్రామంలో సర్పంచ్ నజీర్ అహ్మద్ మంగళవారం పంపిణీ చేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండలంలో అన్ని రేషన్ దుకాణాల్లో చంద్రన్న కానుకలు లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.

సినిమా గైడ్

శ్రీకృష్ణా	ఎంసీఏ
రాజ్యలక్ష్మి	హలో

ఆంధ్రజ్యోతి
సత్తెనపల్లి
4
గుంటూరు ● బుధవారం 3 జనవరి 2018
సత్తెనపల్లి। ముప్పాళ్ల। మేడికొండూరు

చంద్రన్న బీమా నగదు అందజేత

ముప్పాళ్ళ, జనవరి 2: మండలంలోని లంకెలకూరపాడులో చంద్రన్న బీమా 5 వేల రూపాయల నగదును పబ్బా గోపయ్య కుటుంబసభ్యులకు మలిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం అందజేశారు. గోపయ్య కుటుంబసభ్యులకు 2 లక్షల రూపాయలు చంద్రన్న బీమా మంజూరైనట్లు బీమామిత్ర శకుంతల తెలిపారు.

నేడు ప్రమాణ స్వీకారం

సత్తెనపల్లి, జనవరి 2: పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం బుధవారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కళ్యాణ మండపంలో జరుగుతుందని సంఘ అధ్యక్షురాలు జవ్వాజి లక్ష్మీ మంగళవారం తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి : జేసీ



జంగంగుంట్లపాలెంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న జేసీ కృతికా శుక్లా తదితరులు

మేడికొండూరు, జనవరి 2 : ప్రజల సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. మంగళవారం మండలంలోని జంగంగుంట్లపాలెంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు అందజేయాలని సూచించారు. గ్రామాలలో రాజకీయాలకు సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందించాలని కోరారు. జడ్పీటీసీ సభ్యుడు గుంటుపల్లి సాంబశివరావు మాట్లాడుతూ చంద్రన్న బీమా నిరుపేదల కుటుంబాలకు వరమని చెప్పారు. ప్రతి ఒక్కరికీ పెన్షన్‌ను అందజేస్తామని, రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మసీదు షలీమాబి, తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు, జంగంగుంట్లపాలెం సర్పంచ్ దాసరి ఇంద్రజ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ర్యాలీ

సత్తెనపల్లి, జనవరి 2 : జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ సత్తెనపల్లి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీకి రూ. 37 లక్షలు మంజూరు

ముప్పాళ్ళ, జనవరి 2: మండలంలోని పలుదేవర్లపాడు ఎస్సీ కాలనీకి ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద 37 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రామారావు తెలిపారు. ఈ నిధులతో పైపులైను నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే పనులు చేపట్టనున్నామన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జన్మభూమి- మా ఊరు గ్రామసభలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు



కొత్తగా మంజూరైన రేషన్‌కార్డు అందిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

భట్లూరు(సత్తెనపల్లిరూరల్), జనవరి 2: అర్హులకు సంక్షేమ ఫలాలు అందించటం, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేదుకే ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని భట్లూరు, దీపాలదిన్నెపాలెం, కట్టమూరులో మంగళవారం జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలు జరిగాయి. భట్లూరులో జరిగిన గ్రామసభలో స్పీకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్‌టీఆర్ గృహాలను ఇప్పటికే మంజూరు చేశామని, మిగిలిన వారికి కూడా అందజేస్తామన్నారు. భట్లూరులో ఈ మూడున్నరేళ్లలో 4 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామసభల్లో రేషన్‌కార్డులు, పింఛన్లు, వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలను అందించారు. ముందుగా గ్రామంలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని స్పీకర్ ప్రారంభించారు. వివిధ పోటీల్లోని విజేతలకు ప్రశంసా పత్రాలు అందించారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు అందించారు. సీఎం సందేశాన్ని గ్రామసభల్లో వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శంకరబాబు, ఎంపీడీవో పద్మాకర్, ఏవో నరేంద్రబాబు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు మోహన్‌రావు, కోమటినేని రాఘవయ్య, ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మక్కెపాటి రామచంద్రరావు, సంగం డెయిరీ డైరెక్టర్ పోపూరి కృష్ణారావు, సర్పంచ్ మందడపు అనసూర్యమ్మ, ఎంపీటీసీ యాటగిరి సుబ్బాయమ్మ, టీడీపీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి కొణికినేని సత్యనారాయణ, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆళ్ళ సాంబయ్య, టీడీపీ నాయకులు చెంబేటి బొల్లయ్య, తదితరులు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే .....

సత్తెనపల్లి, జనవరి 2: ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు ప్రభుత్వం జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని 1, 11, 21 వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన మంగళవారం జన్మభూమి, వార్డు సభలు జరిగాయి. సభల్లో పాల్గొన్న రామస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్లు, రుణాలు అందిస్తూ, పక్కా గృహాలు మంజూరు చేస్తోందన్నారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆధ్వర్యంలో పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. సభల్లో ప్రార్థనా గీతంతో పాటు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. డ్వాక్రా రుణమాఫీ పత్రాలను రామస్వామి వార్డుల్లో మహిళలకు అందించారు. అర్హులైన వారికి పింఛన్లు మంజూరు పత్రాలను అందించారు. వివిధ సమస్యలపై ప్రజలు అధికారులకు అర్జీలు అందించారు. ఆటల పోటీలను నిర్వహించారు. 1వ వార్డులో కిలారి పద్మ మృతిచెందగా ఆమె కుమార్తె నందినికి చంద్రన్న బీమా కింద తక్షణ సహాయంగా 5 వేల రూపాయలను రామస్వామి అందించారు. రామస్వామితో పాటు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, టీపీవో వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్వో రంగారావు, టీపీఎస్ అనూరాధ, డీఈ చంద్రశేఖర్, కౌన్సిలర్లు చెంచిరెడ్డి, గుజ్జర్లపూడి మీనాసతీష్, కొతరపు సావిత్రి శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు మారెళ్ళ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



11వ వార్డులో జరిగిన సభలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి

ఆఫీసర్స్ వాయిస్

వ్యాపారులు, డీలర్లు నిబంధనలు పాటించాలి

తూనికలు, కొలతల శాఖ అధికారి రాందాసు



సత్తెనపల్లి, జనవరి 2 : వ్యాపారులు, డీలర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సత్తెనపల్లి తూనికలు, కొలతలశాఖ అధికారి బి రాందాసు తెలిపారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తమ పరిధిలో 18 మండలాలు ఉన్నాయన్నారు. మండల పరిధిలో అన్నిరకాల వ్యాపారులు ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలన్నారు. కాటాలలో వినియోగదారులను మోసం చేయకూడదన్నారు. ప్యాకేజి నిబంధనలు పాటించాలన్నారు. ప్యాకింగ్ వస్తువులపై తయారీ అడ్రస్, ప్యాకింగ్ చేసిన తేదీ కస్టమర్ కేర్ నంబర్ ఉండాలన్నారు. బియ్యం వ్యాపారులు 25 కేజీల గోతంలో 25 కేజీలు ఉండేలా చూడాలన్నారు. 24 కేజీలు ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నెలరోజుల్లో 30 కేసులు నమోదు చేశామన్నారు.

9 నుంచి వైఎస్సార్ మెమోరియల్ ముగ్గుల పోటీలు

కంటెపూడి(సత్తెనపల్లిరూరల్), జనవరి 2: సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని 4 మండలాల్లో డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నలంద విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఆరిమండ వరప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని కంటెపూడి వద్ద గల నలంద ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు ఆయా మండలాల్లో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా 5 వేలు, 4 వేలు, 3 వేలతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు తగిన బహుమతి ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు 9989034144, 7093914948 నెంబర్లను సంప్రదించాలన్నారు.

వైభవంగా ఆరుద్రోత్సవం

కారంపూడి, జనవరి 2: శివముక్కోటిని పురస్కరించుకొని నగరేశ్వరస్వామికి ఆరుద్రోత్సవం నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి మంగళవారం ఉదయం 6 గంటల వరకు 11 రకాల ఏకాదశ రుద్రాభిషేకాలు, అన్నాభిషేకం నిర్వహించారు. ఉదయం ఉత్తర ద్వారంలో నగరేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు

విద్యార్థినులకు కరాటేలో శిక్షణ

నందిగామ(సత్తెనపల్లిరూరల్), జనవరి 2: మండలంలోని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్‌ఎంఎస్‌ఏ ఆధ్వర్యంలో సభల కరాటే అకాడమీ వారిచే మంగళవారం కరాటే శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. స్వీయ రక్షణలో భాగంగా కరాటేలో శిక్షణ ఇస్తున్నట్టు హెచ్‌ఎం సోమనాథ్ తెలిపారు. అనంతరం విద్యార్థులకు శిక్షకులు సాయి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు లాకు పిచ్చయ్య, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ధనుర్మాస పూజలు

నందిగామ(సత్తెనపల్లిరూరల్), జనవరి 2: మండలంలోని నందిగామలో వేంచేసివున్న రుక్మిణి సత్యభామసమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని గ్రామస్థుల సహకారంతో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ పూజారి ఆధ్వర్యంలో దేవతామూర్తులను అలంకరించారు. అమ్మవారికి శ్రీ చక్ర కుంకుమార్చన, హోమాలు, స్వామివారికి లక్ష తులసీదళంలతో ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ చెంబేటి నాగమల్లేశ్వరి బొల్లయ్య, ఎంపీటీసీ మక్కెన సుజాత మృత్యుంజయరావు, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆళ్ళ సాంబయ్య, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కూరగాయల ధరలు

టమాటా : 4-7 వంకాయ-28 బెండకాయ-22, బీరకాయ - 36, కాకరకాయ -26 పచ్చిమిర్చి -29, క్యారెట్ - 53, క్యాబేజీ-16 గోరుచిక్కుడు 30, దోసకాయ -20, పొట్లకాయ-17, క్యాలీఫ్లవర్-18, బీట్‌రూట్ -31, కీరదోస -22 క్యాప్సికం- 49 బీన్స్ - 42, దొండకాయ- 18-29, సొరకాయ-9 చిక్కుడుకాయలు- 43-54, ఉల్లిగడ్డలు - 42, అరటికాయ- 5-6, మునగకాయ-10-12 ఆకు కూరకట్ట- రూ.6

సినిమా గైడ్

శ్రీలక్ష్మీ టాకీస్	ఒక్క క్షణం
ఈశ్వరసాయి	ప్రాజెక్ట్
శ్రీనివాసా	ఎంసీఏ
సాయికృష్ణ	హలో
నాజ్(పేరేచర్ల)	హలో



ప్రజల వద్దకే ప్రభుత్వ శాఖలు : స్పీకర్



జన్మభూమి వార్డు సభలో మాట్లాడుతున్న శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి, జనవరి 2: జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ శాఖలన్నీ ప్రజల ముందుకు వచ్చాయని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో మంగళవారం రాత్రి జరిగిన జన్మభూమి కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి సరైన వేదిక జన్మభూమి అన్నారు. సేవ చేయటానికే ప్రజలు అధికారం ఇచ్చారన్నారు. అంత్యోదయ మిషన్ కింద దేశవ్యాప్తంగా 83 అత్యుత్తమ గ్రామాలు ఎంపికవగా రాష్ట్రంలోని గ్రామాలు 33 ఉన్నాయన్నారు. ఆర్థిక లోటులో సైతం 24 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత ప్రభుత్వానిదే అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో 70 ఏళ్లలో జరగని అభివృద్ధి మూడున్నరేళ్లలో జరిగిందన్నారు. పిల్లలకు యూనిఫాం, చంద్రన్న బీమా బాండ్స్, సంక్రాంతి కానుకలను స్పీకర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మోహన్ రావు, మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, వివిధ శాఖల అధికారులు, పలువురు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు, పింఛన్ల పంపిణీ

పట్టణంలోని 21వ వార్డులో మంగళవారం రాత్రి జరిగిన జన్మభూమి వార్డు సభల్లో అర్హులైన వారికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల మంజూరు పత్రాలను, చంద్రన్నబీమా చెక్కులను అందించారు. రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. వార్డు కౌన్సిలర్ కౌతరపు సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన శ్రీమంత కార్యక్రమంలో గర్భిణీని ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, కమీషనర్ శ్రీనివాసరావు, డిఎస్పీ కాలేషావలి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, కార్యదర్శి మస్తాన్‌వలి, సయ్యద్ పెదకరిముల్లా, కౌతరపు శ్రీనివాసరావు, పెద్దింటి వెంకటేశ్వర్లు, మారెళ్ళ మల్లేశ్వరరావు, మోహన్ నాయక్, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న విద్యాజ్యోతి మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు మెటీరియల్ అందజేస్తున్న ఆళ్ళ సాంబయ్య, చెంబేటి బొల్లయ్య

నందిగామ(సత్తెనపల్లిరూరల్), జనవరి 2: ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని మార్కెట్‌యార్డు కమిటీ మాజీ ఛైర్మన్ ఆళ్ళ సాంబయ్య అన్నారు. మండలంలోని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం చంద్రన్న విద్యాజ్యోతి మెటీరియల్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని ఉత్తమ జీపీఏ సాధించాలని విద్యార్థులకు సాంబయ్య సూచించారు. అనంతరం మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమల్లేశ్వరి, ఎంపీటీసీ సభ్యులు బొక్కా జ్యోతి, మక్కెన సుజాత, విద్యాకమిటీ ఛైర్మన్ అనంత దుర్గ ప్రహ్లాద, టీడీపీ నేతలు చెంబేటి బొల్లయ్య, మక్కెన మృత్యుంజయరావు, బొక్కా ప్రభుదాసు, హెచ్‌ఎం సోమనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అతివేగం-ఆటో ప్రమాదాలకు మూలం

సత్తెనపల్లి, జనవరి 2 : త్వరగా గమ్యస్థానానికి చేరటం, వీలైనన్నీ ఎక్కువ ట్రిప్పులు వేయటం, టార్గెట్ మేరకు డబ్బులు సంపాదించటం ఇవే ఆటోలు, జీపు డ్రైవర్ల ముఖ్య లక్ష్యాలు. సత్తెనపల్లి, ముప్పాళ్ల, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లో అధిక సంఖ్యలో ఆటోలు, జీపులు ఉన్నాయి. ఆయా మండలాల్లోని గ్రామాల నుంచి నిత్యం ప్రయాణీకులను సత్తెనపల్లి, వ్యవసాయ పనులకు తీసుకువెళుతూ తిరిగి గమ్యస్థానాలకు ఆటోలు, జీపుల డ్రైవర్లు చేరుస్తూ ఉంటారు. అతివేగం వల్ల అనర్థాలు జరుగుతాయని ప్రయాణీకులతో పాటు తమ ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందన్న భయంలేదు. నిబంధనలను పూర్తిగా అతిక్రమిస్తున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నామమాత్రపు దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ఎక్కువమంది చనిపోతే ఒకటి, రెండు రోజులు హడావిడి చేసి మిన్నకుండి పోతున్నారు. రాజుపాలెం మండలం అనుపాలెం వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం నాలుగు కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నామమాత్రంగానే చర్యలు తీసుకుంటున్నారు. దీనివల్ల అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాలలో ఎక్కించుకోవటం, ఆటోడ్రైవర్ పక్కన ఎవరిని కూర్చోపెట్టుకోకూడదు కానీ ఆటోలలో పక్కనే ఇద్దరు, ముగ్గురిని ఆటో డ్రైవర్లు కూర్చోపెట్టుకుంటున్నారు. ఆటో, జీపులలో నిబంధనలను అతిక్రమించి ప్రయాణీకులను ఎక్కించుకోవటం, అతివేగంగా వెళ్ళటం వల్ల ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోతుండగా, కొంతమంది కాళ్ళు, చేతులు కోల్పోతున్నారు. సత్తెనపల్లి సర్కిల్ పరిధిలోని సత్తెనపల్లి , ముప్పాళ్ల, అచ్చంపేట, క్రోసూరు మండలాల్లో 2016 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల వల్ల 40 మంది చనిపోగా, 75 మంది క్షతగాత్రులయ్యారు.



పరిమితికి మించి ప్రయాణీకులతో వెళుతున్న ఆటో

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ఆటోడ్రైవర్లు నిబంధనలను పాటించాలని రూరల్ సీఐ వీరయ్యచౌదరి తెలిపారు. ముందు సీటులో డ్రైవర్ ప్రక్కన ప్రయాణీకులను కూర్చోపెట్టకూడదు. ప్రయాణీకులు ఎడమవైపు నుంచి మాత్రమే ఆటోలో ఎక్కేలా, కుడివైపు స్టీల్ రాడ్లను ఏర్పాటు చేయాలి. చిన్న ఆటోలో డ్రైవర్‌తో కలిపి నలుగురు, పెద్ద ఆటోలో డ్రైవర్‌తో కలిపి ఏడు గురు మాత్రమే ప్రయాణించాలి. డ్రైవింగ్ లైసెన్స్, వాహనం రికార్డులు, యూనిఫారం తప్పనిసరిగా ఉండాలి. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు. ఆటో వెనుకభాగంలో సామాగ్రి పెట్టుకునే ప్రదేశంలో ప్రయాణీకులను ఎక్కించుకోకూడదు. నిర్దేశిత ప్రదేశాల్లో తప్ప ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలపకూడదు.



- వీరయ్యచౌదరి, రూరల్ సీఐ

మృతదేహం గుర్తింపు

సత్తెనపల్లిరూరల్, జనవరి 2: అమరావతి మేజర్‌లో మండలంలోని లక్ష్మీపురం వద్ద గత నెల 31వ తేదీన లభించిన మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు పట్టణంలోని 5వ వార్డుకు చెందిన పిల్లుట్ల శ్రీనివాసరావు అని రూరల్ పోలీసులు తెలిపారు. శ్రీశైలం వెళుతున్నానని చెప్పి గత నెల 29వ తేదీన శ్రీనివాసరావు ఇంటినుంచి బయటకు వెళ్ళాడని కుటుంబసభ్యులు చెప్పారు. క్షౌరవృత్తి కావటంతో ఏదైనా పని నిమిత్తం అమరావతి మేజర్ వద్దకు వెళ్ళి స్నానానికి దిగి ప్రమాదంబారిన పడి మృతిచెంది ఉండవచ్చని బంధువులు తెలిపారు.

టీడీపీ నాయకుడు ఫ్రాన్సిస్ మృతి



సత్తెనపల్లి, జనవరి 2: పట్టణంలోని క్రిస్టియన్ పేటకు చెందిన టీడీపీ నాయకుడు బుల్లా ఫ్రాన్సిస్ (65) మంగళవారం మృతిచెందాడు. ఇటీవల ఫ్రాన్సిస్ కుమార్తె పాముకాటుకు గురై మృతిచెందటంతో ఆయన తీవ్ర మనస్తాపానికి గురై అనారోగ్యం పాలయ్యాడు. ఫ్రాన్సిస్ మృతదేహాన్ని కుటుంబసభ్యులు స్వగ్రామమైన భృగుబండకు తరలించారు.

ఫ్రాన్సిస్ మరణం బాధాకరం : శివరాం

టీడీపీ పట్టణ ఎస్సీ సెల్ నాయకుడు బుల్లా ఫ్రాన్సిస్ మరణం బాధాకరమని టీడీపీ నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరాం అన్నారు. మంగళవారం రాత్రి ఆయన మాట్లాడుతూ వారంరోజుల క్రితం ఫ్రాన్సిస్ కుమార్తె సంధ్యారాణి పాముకాటుకు గురై మృతిచెందిన సంఘటన మరువకముందే ఫ్రాన్సిస్ మరణించటం ఆ కుటుంబసభ్యులకు బాధాకరమన్నారు. బుధవారం ఉదయం భృగుబండలో ఫ్రాన్సిస్ మృతదేహాన్ని సందర్శించనున్నట్టు ఆయన తెలిపారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

పిడుగురాళ్ల, జనవరి 2 : తమకున్న సంపాదనలో కొద్దిపాటి ఆదాయాన్ని పేదల సంక్షేమానికి ఖర్చుపెట్టడం మానవీయతను చాటుతుందని సత్తెనపల్లి డీఎస్పీ కాలేషావలి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఒక మెడికల్ షాపు వద్ద దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోండి



పలుదేవర్లపాడులో జరిగిన జన్మభూమి- మా ఊరు గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ జి సుజాత,

ముప్పాళ్ళ, జనవరి 2: ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీపీ సీహెచ్ ఉమాదేవి అన్నారు. మండలంలోని పలుదేవర్లపాడు, నార్నెపాడు గ్రామాల్లో జన్మభూమి- మా ఊరు గ్రామసభలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీపీ ఉమాదేవి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పలుదేవర్లపాడులో ఉపాధిహామీ పనులు చేసి 9 నెలలు అవుతున్నప్పటికీ తమకు అకౌంట్‌లో నగదు జమకాలేదని, ఆఫీసుకు వెళితే పట్టించుకోవటంలేదని, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నామని తెలిపారు. చంద్రన్న పశుగ్రాసం కింద తమ పేరును ఎంపిక చేయాలని, పశు వైద్యశాల చుట్టూ తిరిగినా పట్టించుకోవటంలేదని, కనీసం సమాధానం కూడా చెప్పటంలేదని పాతూరి అయోధ్య అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పలుదేవర్లపాడు ఎస్సీ కాలనీలో మంచినీటి సరఫరా జరగటంలేదని, ఎన్నిసార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవటంలేదని గ్రామసభ దృష్టికి కాలనీవాసులు తీసుకువచ్చారు. సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రసంగాన్ని గ్రామసభలకు వినిపించారు. గ్రామసభలను ఆరుబయట ఏర్పాటు చేయటం, టెంట్లు కూడా సక్రమంగా వేయకపోవటంతో ఎండలోనే గ్రామస్తులు కూర్చొని ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వం గ్రామసభల నిర్వహణకు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ ఏర్పాట్లను సక్రమంగా చేయటంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కార్యక్రమంలో పలుదేవర్లపాడు సర్పంచ్ కంచేటి శైలజ, నార్నెపాడు సర్పంచ్ పాతూరి కోటేశ్వరమ్మ, ఎంపీడీవో ఉషారాణి, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని యువకుడి మృతి

తెనాలి క్రైం, జనవరి 2 : పట్టణ రైల్వేస్టేషన్ సమీపంలోని శ్రీనివాస మడతమంచాల లాడ్జి గల్లీలో మంగళవారం ఉదయం 7.30 గంటల సమయంలో యువకుడు(30) మృతిచెంది ఉన్నాడని త్రీటౌన్ ఎస్ఐ హజరత్తయ్య తెలిపారు. మృతుడి వివరాలు తెలియరాలేదు. ఆ మేరకు మృతదేహాన్ని తెనాలి జిల్లా ప్రభుత్వ శాలకు తరలించారు. ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాలని సూచించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న 11వ అదనపు జిల్లా జడ్జి ఎంవీ రమణకుమారి

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

తెనాలి క్రైం, జనవరి 2 : బార్ అసోసియేషన్ హాలులో మంగళవారం నూతన సంవత్సర క్యాలెండర్-2018ను 11వ అదనపు జిల్లా జడ్జి ఎంవీ రమణకుమారి, ఇతర న్యాయమూర్తులు ఆవిష్కరించారు. న్యాయవాదులకు జిల్లా జడ్జి రమణకుమారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తొలుత అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మద్ది మల్లిఖార్జునరావు సభకు అధ్యక్షత వహించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

తెనాలి టౌన్, జనవరి 2 : స్థానిక ఉడా కాలనీకి చెందిన కటకంశెట్టి వీరయ్య 14వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కటకంశెట్టి ఏడుకొండలు, మల్లేశ్వరి దంపతులు మంగళవారం మహాత్మాగాంధీ సేవా శాంతి ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వేమూరు తహసీల్దార్‌కు పితృవియోగం

కొల్లిపర, జనవరి 2: మండల కేంద్రంలోని వేమూరు తహసీల్దార్ ఆరిమండ కోటిరెడ్డి తండ్రి హనుమంతురెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. హనుమంతురెడ్డి మృతదేహానికి పలువురు నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



మెడికల్ కౌన్సిల్ బిల్లు వల్ల గందరగోళం తలెత్తుతుందని ఐఎంఏ అధ్యక్షుడు కె.సతీష్ చెప్పారు. ఐఎంఏ హాలులో మంగళవారం ప్రసంగించారు. వైద్య ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చే బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. వైద్యులు అనీల్, శ్రీకాంత్, సుబ్బారావు, కృష్ణారావు, సాంబశివరావు పాల్గొన్నారు.

తెనాలి అర్బన్, జనవరి 2

‘ప్రజా సమస్యల పరిష్కారానికే ‘జన్మభూమి- మా ఊరు’

తెనాలి టౌన్, జనవరి 2 : ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. పట్టణంలోని 1, 2, 3, 4వ వార్డులలో జరిగిన జన్మభూమి గ్రామ సభలలో పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడారు.పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. పథకాలు ప్రజలకు చేరువ చేయడం, ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కరించడమే జన్మభూమి ముఖ్య ఉద్దేశమన్నారు. తొలి విడతలో 1,152, రెండో విడతలో 1,250 మంజూరు చేసినట్లు చెప్పారు. జన్మ భూమి ప్రత్యేక అధికారి కె.ప్రసన్నలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె.శకుంతల ప్రసంగించారు. జన్మభూమి మా ఊరు వ్యాసరచన పోటీల విజేతలకు ధ్రువపత్రాలు పంపిణీ చేసి, దాతలను సత్కరించారు. తొలుత ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రేషన్ కార్డులు, పెన్షన్లు, డ్వాకారుణాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, నియాజుద్దీన్, కృష్ణ బలిజ ఫెడరేషన్ చైర్ పర్సన్ కావేటి సామ్రాజ్యం, యార్డు చైర్మన్ గడవర్తి సుబ్బయ్య, కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



తెనాలి టౌన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆలపాటి



కొల్లిపర దావులూరు జన్మభూమిలో ప్రసంగిస్తున్న దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సాంబిరెడ్డి

ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● తెనాలి క్రైం, జనవరి 2 : ప్రజల సంక్షేమంపై, అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని సోమసుందరపాలెం, కంచర్లపాలెం గ్రామాలలో నిర్వహించారు. కంచర్లపాలెంలో రూ.15 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ కార్యాలయ భవనం, రెండు సీసీ రోడ్లను ప్రారంభించారు. కంచర్లపాలెంలో ప్రభుత్వం ఏర్పడిన మూడేళ్లలో 45 సీసీ రోడ్లు వేసినట్లు చెప్పారు. చంద్రన్న సంక్రాంతి కానుక, నూతన రేషన్, పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ప్రసన్నలక్ష్మి, ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, యార్డు చైర్మన్ గడవర్తి సుబ్బయ్య, సర్పంచ్ కె.నిర్మలకుమారి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో జి.వాణి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

● దావులూరు (కొల్లిపర), జనవరి 2 : సంక్షేమం, అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం అని దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరు పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ప్రసంగించారు. కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కట్టా భారతీ, ఎంపీటీసీ విజయ లక్ష్మణ్, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, డీసీ చైర్మన్ కొల్లి రాఘవరెడ్డి, ఎంపీటీసీ అంబటి మరియమ్మ, పార్టీ నాయకులు కంచర్ల అమృతరాజు, బడుగు డేవిడ్ ఈశ్వర్‌లాల్, కొండూరు కృష్ణారావు, మార్కెండేయులు పాల్గొన్నారు.

● అన్నవరంలంక (కొల్లిపర), జనవరి 2 : ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటరమణమూర్తి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నవరంలంకలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పందిపాటి నల్లయ్య, ఎంపీపీ తోడేటి చంటి, టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మురుగునీటి పంపింగ్ స్టేషన్ ప్రారంభం

తెనాలి టౌన్, జనవరి 2 : స్థానిక 29వ వార్డులోని మార్కెట్ యార్డు సమీపంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన మురుగునీటి పంపింగ్ స్టేషన్ మంగళవారం ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడుతూ, పట్టణంలో మురుగు నీటి పారుదల సమస్య పరిష్కారం కోసం పంపింగ్ స్టేషన్ ఏర్పాటు అభినందనీయమన్నారు. యడ్లలింగయ్యనగర్, ఉడా కాలనీ, ప్రభుత్వ వైద్యశాల, చెంచుపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీటి ప్రధాన కాల్వపై పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం ద్వారా అంతర్గత కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా ఉంటుందన్నారు. మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు మాట్లాడుతూ, 6 వార్డులలోని మురుగు నీటిని ఈ పంపింగ్ స్టేషన్ ద్వారా తరలించవచ్చన్నారు. కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ, సుల్తానాబాద్‌లో ప్రయోగాత్మకంగా పంపింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామని, దీని పని తీరును పరిశీలించి పట్టణంలో మరికొన్ని చోట్ల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, యార్డు చైర్మన్ గడవర్తి సుబ్బయ్య, ఎంఈ సత్యనారాయణ, డీఈ ఏసయ్య, రావి కృష్ణమోహన్, రావి కిరణ్‌తేజ, వైస్ చైర్మన్ నియాజుద్దీన్, దేవినేని రమాదేవి, పాల్గొన్నారు.



పంపింగ్ స్టేషన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి

స్వచ్ఛ తెనాలి పై ప్రజల్లో చైతన్యం రావాలి

● తెనాలి టౌన్, జనవరి 2 : స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో ప్రతినెలా 2న నిర్వహిస్తున్న స్వచ్ఛ తెనాలి కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నాంది కావాలని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. 30వ వార్డులో పురపాలక సంఘ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. పారిశుధ్య పనులు పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. పలువురు అధికారులు, పార్టీ నాయకులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూరగాయల సాగు పనులను పరిశీలించారు.



కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈ నెల 27 నుంచి సమ్మె చేయనున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె.బాబుప్రసాద్ తెలిపారు. స్థానిక అమరవీరుల స్థూపాల వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళవారం ప్రదర్శన చేశారు.

తెనాలి అర్బన్, జనవరి 2

సేల్స్ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఎన్నిక

తెనాలి అర్బన్, జనవరి 2 : సేల్స్ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఎన్నికను మంగళవారం గంగానమ్మపేటలోని శశి వేదికలో నిర్వహించారు. అధ్యక్షుడిగా బొమ్మిశెట్టి సారయ్య, ఉపాధ్యక్షుడిగా గోపాలకృష్ణ, కార్యదర్శి సూర్యనారాయణమూర్తి, సహకార్యదర్శిగా కృష్ణకాళీ ప్రసాద్, కోశాధికారిగా ఎస్ఎం బాబు, ప్రమాణ స్వీకారం చేశారు.



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- టు కంట్రీస్, **స్వరాజ్**- సప్తగిరి, **వీనస్**- టెన్, **గెయిటీ** - ఆక్సీ జన్, **ప్రియ**- ఎంసీఏ, **శ్రీప్రియ** - హలో, **అలంకార్** - చిరుత, **లక్ష్మీ** - ప్రాజెక్ట్, **శ్రీలక్ష్మి** - మిడిల్ క్లాస్ అబ్బాయి, **సంగమేశ్వర్**- టైగర్ జిందా హై, **మినీ సంగమేశ్వర్**- జూమంజీ

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

రైతు బజారులో

కూరగాయల ధరలు : కిలో రూపాయల్లో

టమోటా 9 వంకాయ 20, బెండ 24, మిర్చి 20, కాకర 18, బీర 36, క్యాబేజి 15, క్యారెట్ 50, దొండ 22, బంగాళాదుంప 15, ఉల్లిపాయలు 46, గోరుచిక్కుడు 24, దోస 20, పొట్ల 12, సొర 10, అరటి(1) 6, పెద్దచిక్కుడు 30, చామ 34, ములక్కాయ 12, ఆకుకూర-కట్ట 3, బీట్ రూట్ 26, కీర 18, బీన్స్ 38, క్యాప్సికం 42, నిమ్మకాయలు (డజను) 10

నేడు పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రమాణం

తెనాలి అర్బన్, జనవరి 2 : పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం మారీసుపేటలో నిర్వహించనున్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ, 100 మంది పేదలకు ఐదు కిలోల బియ్యం, దుప్పట్లను పంపిణీ చేస్తామని హేమశ్రీనివాసరావు తెలిపారు. సంఘ అధ్యక్షుడిగా కెవి.మల్లిఖార్జునరావు, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణశెట్టి, కోశాధికారిగా తాతా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు.

ఐటీఐ అభ్యర్థులకు బ్రిడ్జి కోర్సు

తెనాలి కొత్తపేట, జనవరి 2 : పాలిటెక్నిక్‌లో నేరుగా చేరేందుకు ఐటీఐ అభ్యర్థులకు బ్రిడ్జి కోర్సు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ జి.సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈ నెల 9 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు నిర్వహించే కోర్సులో అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

ఉత్తర ద్వార దర్శనం

- ఘనంగా ముక్కోటి
- కిటకిటలాడిన శివాలయాలు



పాత శివాలయంలో స్వామి వారి ఊరేగింపు

తెనాలి అర్బన్, జనవరి 2 : శివ ముక్కోటిని పురస్కరించుకొని పలు శివాలయాలలో మంగళవారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. స్వామి వారికి ఏకాదశ రుద్ర అన్నాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగానమ్మపేటలోని పాత శివాలయంలో రామేశ్వర స్వామి వారికి అన్నాభిషేకం జరిపారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉత్తర ద్వారంలో దర్శించుకునేందుకు భక్తులు బారులు దీరారు. ధర్మకర్తలు ఎస్‌బి శివ, భాస్కరరావు, మేనేజర్ ఈమని అశోక్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని జంగమ దేవర అన్నదాన సమాజం నిర్వాహకులు బదరీ నారాయణ, ప్రకాశరావు, సుబ్బారావు, పెండేల సుబ్బారావు, తదితరులు పర్యవేక్షించారు. మారీసుపేటలోని శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో అన్నాభిషేకం, ఉత్తర ద్వార దర్శనం జరిపారు. కమిటీ అధ్యక్షుడు గ్రంధిసేతు మాధవరావు, కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు. 14న సంక్రాంతి రిత్యా మకర జ్యోతి దర్శన కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

తెనాలి అర్బన్, జనవరి 2 : ఎస్‌బీఐ బజార్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం ఐతానగర్ మున్సిపల్ స్కూల్‌లో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. మేనేజర్ కిరణ్‌కుమార్, ప్రసాద్, ప్రవీణ్‌పాల్, సోని, మోషే, బోసు, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రసాద్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

తెనాలి కొత్తపేట, జనవరి 2 : మారీసుపేట రాఘవేంద్ర విద్యానికేతన్ ఉపాధ్యాయుడు కెకె సాయిప్రసాద్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. అన్‌ఎయిడెడ్ విభాగంలో ఈ అవార్డు పొందిన ఆయనను ప్రిన్సిపాల్ శివకుమారి అభినందించారు.

విప్ర ధర్మస్థలికి రూ.75 వేల విరాళం

తెనాలి అర్బన్, జనవరి 2 : వేదిక్ బ్రాహ్మణ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విప్ర ధర్మస్థలికి దాతలు రూ.75 వేల విరాళం అందించారు. కావూరి రామమోహనరావు రూ.50 వేలు, కంచిబొట్ల సాయికుమార్ రూ.15 వేలు, జొన్నలగడ్డ రాధాకృష్ణ రూ.10 వేల చెక్కులను అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంకు మంగళవారం అందజేశారు.

వృద్ధులకు కళ్లజోళ్ల పంపిణీ

పాంచాళవరం (అమృతలూరు), జనవరి 2 : చదలవాడ బాపయ్యచౌదరి, స్వరాజ్యలక్ష్మి చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు చదలవాడ భానుప్రసాద్, శంకరప్రసాద్ ఆధ్వర్యంలో నేత వైద్య శిబిరంలో గుర్తించిన 39 మందికి కళ్లజోళ్లను టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గొట్టిపాటి గంగాధర్, సర్పంచ్ జ్యోతిసుజాతదేవి అందజేశారు. కార్యక్రమంలో మైనేని రత్నప్రసాద్, గోవాడ నీటి పారుదలశాఖ డీసీ గవిని వెంకటేశ్వరరావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



జంపని రామేశ్వరాలయంలో..

వైభవంగా ముక్కోటి

వేమూరు, జనవరి 2 : మండలంలోని శివాలయాలలో మంగళవారం శివ ముక్కోటి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. జంపని రామేశ్వరాలయాలు, పెరవలి, కుచ్చెళ్లపాడు, బూతుమల్లి, చంపాడు గ్రామాల్లోని ఆలయాలలో వార్షిక ఉత్సవాలు జరిపారు. శైవ ఆగమ ప్రకారం తెల్లవారుజాము సుప్రభాత సేవ అనంతరం శివునికి అర్చనలు, రుద్రాభిషేకాలు జరిపారు. ఉత్తర ద్వారంలో గంగా పార్వతి సమేత పరమేశ్వరుడి ఉత్సవ మూర్తులను నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. చావలి, జంపని ఆలయాలు భక్తులతో కిటకిటలాడారు.

రేపు బాలకోటేశ్వరస్వామి ఆలయలో కొబ్బరి చిప్పల వేలం

అమృతలూరు, జనవరి 2 : శ్రీబాలకోటేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ దొప్పలపూడి ప్రసన్నకుమార్, ఈవో అశోక్‌కుమార్ తెలిపారు. కొబ్బరి చిప్పలు, కొబ్బరి కాయలు అమ్ముకునే హక్కు, దేవస్థానం ఖాళీస్థలం వినియోగించడానికి వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆలయ ప్రాగంణంలో జరిగే వేలంలో పాల్గొనాలని కోరారు.

ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

అమృతలూరు, జనవరి 2: స్థానిక శ్రీభావన్నారాయణ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. 108 సార్లు మహిళా బృందం పఠించింది. కార్యక్రమంలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

రాజ్యలక్ష్మి అమ్మవారికి లక్ష కుంకుమార్చన

కొల్లూరు, జనవరి 2 : రాజ్యలక్ష్మి అమ్మవారికి లక్ష కుంకుమార్చనను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం కొల్లూరులోని వైష్ణవ ఆలయంలో పుష్యమాస పౌర్ణమి పురస్కరించుకొని రాజ్యలక్ష్మి అమ్మవారికి మహిళలు కుంకుమార్చన, డోలోత్సవం నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహధికారి పరిశా సాంబశివరావు పర్యవేక్షించారు. అర్చకులు వెంకటశేషరంగనాథ్, శ్రీరామ్‌కుమార్, కృష్ణమాచార్యులు పూజలను నిర్వహించారు.

డాక్టర్ మహేంద్రదేవ్‌ను సత్కరించిన తుమ్మపూడి గ్రామస్థులు

దుగ్గిరాల, జనవరి 2: జాతీయ ఆర్థిక సంఘం అధ్యక్షుడిగా నియమితులైన ఆర్థికవేత్త డాక్టర్ సూరదేవర మహేంద్రదేవ్‌ను మండలంలోని తుమ్మపూడిలో ఆయన స్వగృహంలో గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. మహేంద్రదేవ్‌ను మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి, కలిసి బొకే అందించి, అభినందనలు తెలిపారు. జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, యార్డు మాజీ చైర్మన్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, వైసీపీ మండల అధ్యక్షుడు యడ్లసాయికృష్ణ, వాసిరెడ్డి కుశలప్రసాద్, కొరిటాల సురేష్, కొప్పుల శ్రీనివాస్, మత్తె ఆనంద్, వడ్డీశ్వరపు రజనీకాంత్, బన్నారావూరి రాంబాబు తదితరులతో పాటు, గ్రామస్థులు సత్యనారాయణప్రసాద్, కొత్తపల్లి సాంబశివరావు, ఉపసర్పంచ్ మహబూబ్ సుభాని, మాజీఉపసర్పంచ్ మక్కె శివలింగప్రసాద్, వల్లభనేని సాంబశివరావు, వాసిరెడ్డి సాంబశివరావు, సూర్యదేవర వెంకటకృష్ణ, ఎస్‌కె అబ్దుల్లా, గుంటుపల్లి రమేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలి



దుగ్గిరాల.. పెదకొండూరులో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో విద్యార్థులకు చంద్రన్న విజ్ఞానజ్యోతి ప్రతులను అందిస్తున్న చిత్రం



వేమూరులో .. జన్మభూమిలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంఎంసీ చైర్మన్ విజయబాబు, ఎంపీపీ రాఘవరావు

వేమూరు, జనవరి 2 : ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని ఎంఎంసీ చైర్మన్ జె.విజయబాబు కోరారు. జన్మభూమి - మా ఊరు 5వ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం చదలవాడ-కాకర్లమూడి గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన జరిగిన సభలో విజయబాబు మాట్లాడారు. చంద్రన్న బీమా అందరికీ ఉపయోగకరంగా ఉందన్నారు. ఎంపీపీ చవ్వాకుల రాఘవరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి, మండల ప్రత్యేక అధికారి సువర్చల, ఈవోపీఆర్డీ సత్యకుమార్, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖాధికారి ఆర్.విజయబాబు, ఎలక్ట్రికల్ ఏఈలు సేవానాయక్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఏపీఎం జయశ్రీ, మేరిగ్రేస్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొల్లిముంత కోటేశ్వరరావు, ఉపసర్పంచ్ కిషోర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.

● దుగిరాల, జనవరి2 : మండలంలోని పెదకొండూరుగొడవర్రు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కొత్తగా పింఛన్‌ల పంపిణీ లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా రెండుగ్రామాల్లో కేవలం 23 మాత్రమే మంజూరుకావడంతో నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ చల్లపల్లి భారతీదేవి, జడ్పీటీసీ యేళ్ల జయలక్ష్మి, సర్పంచులు తోట పిచ్చయ్య, చౌడవరపు నల్లమ్మ, ఎంపీటీసీలు పతంవీరరాఘవయ్య, నడకుదురు సుబ్రహ్మణ్యం, మంగళగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గంజి చిరంజీవి, పార్టీ మండల అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు, నేతలు, ట్రైనీకలెక్టర్ స్వప్నిల్ పూండికర్, తహశీలార్ ఎం. స్వర్ణలత, అధికారులు పాల్గొన్నారు.

దుండిపాలెం, యడ్లపల్లిలో..

● చుండూరు, జనవరి 2 : జన్మభూమి మా ఊరు గ్రామ సభలు మంగళవారం దుండిపాలెం, యడ్లపల్లిలో ఆసక్తికరంగా జరిగాయి. దుండిపాలెం గ్రామ సభకు తహసీల్దార్ ఎడ్వర్డ్, యడ్లపల్లి గ్రామసభకు ఎంపీడీవో శ్రీదేవి అధ్యక్షత వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థులకు వివరించారు. యడ్లపల్లిలో ఇళ్ల స్థలాల కోసం 83, ఇళ్ల నిర్మాణం కోసం 19, రేషన్ కార్డులకు 7, పింఛన్ల కోసం 43, అడంగల్ కోసం 5 తదితర అర్జీలు అందినట్లు చెప్పారు. దుండిపాలెంలో ఇళ్ల స్థలాల కోసం 7, రేషన్ కార్డుల కోసం 3, పింఛన్ కోసం 8 దరఖాస్తులు అందాయి. స్పెషల్ ఆఫీసర్ ఉషాకిరణ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డులో సభ్యులు పాల్గొన్నారు.

● కొల్లూరు, జనవరి 2 : అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చిలుమూరులో ఐదో విడత జన్మభూమిని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. అనంతవరంలో జన్మభూమి కార్యక్రమాన్ని తహసీల్దార్ శ్రీకాంత్ కే దార్‌నాథ్, ఈవోపీఆర్డీ మల్లికార్జున నిర్వహించారు.

దేశంలోనే ఏపీని ప్రథమ స్థానంలో నిలిపేందుకు సీఎం కృషి : మంత్రి ఆనందబాబు

భట్టిప్రోలు, జవనరి 1 : ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు.మంగళవారం 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో నిర్వహించారు. పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కార్పొరేషన్‌లను ఏర్పాటు చేసి, రుణాలను అందిస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. జీడీసీసీబీ చైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య మాట్లాడారు. లంక గ్రామాల్లో శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని సీఐటీయూ నాయకులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వేమూరు మార్కెట్‌యార్డు చైర్మన్ జొన్నలగడ్డ విజయ్‌బాబు, సర్పంచులు గోగినేని విజయలక్ష్మి, పెదపూడి ప్రమీలారాణి, అధికారులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు

భట్టిప్రోలు, జనవరి 2: ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగళవారం తెల్లవారుజామునే ఉత్తర ద్వారం దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. రథం సెంటర్‌లో, అద్దేపల్లి మద్దులవారి శివాలయంలో, ఐలవరంలోని శివాలయంలో ఉత్తర ద్వారం ద్వారా స్వామివార్లను భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వాసవి క్లబ్ అధ్యక్షుడిగా రాంప్రసాద్

భట్టిప్రోలు, జనవరి 2: వాసవి క్లబ్ భట్టిప్రోలు అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన బూర్లె రాంప్రసాద్ ఎన్నికయ్యారు. స్థానిక రమాగుప్త కల్యాణమండపంలో నూతన కమిటీ ఎన్నిక ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.

సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన జిల్లా అధికారులు

దుగ్గిరాల, జనవరి 2: మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో సేంద్రియ పద్ధతులతో సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను జిల్లా అధికారులు మంగళవారం సందర్శించారు. 13 జిల్లాల నుంచి వచ్చిన రైతులకు డాక్టర్ సుభాష్ పాలేకర్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయంపై 8వ తేదీ వరకూ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సేంద్రియ వ్యవసాయ హైకమిషనర్ జగదీష్ గోబర్ధన్, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రామ్మోహనరావు తదితరులు సందర్శిచారు. వ్యవసాయ విధానం సేంద్రియ ఎరువులు తదితర అంశాలను రైతులతో చర్చించారు. జడ్‌బీఎన్‌ఎఫ్ ఏడీఏ ఆంజనేయులు, ఏఈవోలు సౌజన్య, రమేష్, ఎంపీఈవోలు, రైతులు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

యజ్ఞం ప్రారంభం

అమృతలూరు, జనవరి 2 : మండల పరిధిలోని పెదపూడిలో ఆది బాలాత్రిపుర సుందరి శ్రీసోమేశ్వరస్వామి ఆలయంలో సిద్ధాంతి అప్పికట్ల వెంకటేశ్వరరావు హనుమాన్ ఉపాసకులు సుందరకాండ నవాహ ప్రవచన యజ్ఞం మంగళవారం ప్రారంభించారు. వారం రోజులు పాటు ఈ ప్రవచ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ చైర్మన్ ధూళిపాళ్ళ వెంకట సుబ్బారావు తెలిపారు.



వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాయితీపై ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15 రైతురథాలను మండలంలోని కూచిపూడి రైతులకు రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యలవర్తి బ్రహ్మానందం, ఎంపీపీ నాగమల్లేశ్వరి, ఏవో లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.
- అమృతలూరు, జనవరి 2



గ్రామాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న సర్పంచ్ యలవర్తి బ్రహ్మానందాన్ని రాష్ట్ర సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు మంగళవారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని కూచిపూడిలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రభుత్వ పథకాల అమలులో గ్రామం ముందున్నందున సర్పంచ్‌ను పూలమాలలతో, శాలువాతో సత్కరించారు.
-అమృతలూరు, జనవరి 2



బోడపాడు సహకార సంఘం సభ్యుడు బరిగే మహేశ్వరరావు ఇటీవల మృతి చెందగా బీమా కింద రూ. లక్ష చెక్కును నామినీగా ఉన్న భార్య ఈశ్వరమ్మకు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు మంగళవారం మోపర్రులో అందజేశారు. అనంతరం 249 మంది రైతులకు 3 శాతం రాయితీ వడ్డీ రూ. 3 లక్షలా 11 వేల చెక్కులను రైతులకు అందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు క్రాప మహేంద్ర, ఉపాధ్యక్షుడు కొరటాల లీల సత్యసాయి, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.
అమృతలూరు, జనవరి 2



ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని మంగళవారం కొల్లూరులో ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ ప్రతినిధి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు -కొల్లూరు, జనవరి 2

టీటీడీ ప్రచార రథం ప్రారంభం

దుగ్గిరాల, జనవరి 2: టీటీడీ ప్రచార రథాన్ని ప్రారంభించి, ఆపై శ్రీనివాస కల్యాణంకు సంబంధించిన పోస్టర్లను జిల్లా టీటీడీ ధార్మిక మండలి ప్రధానకార్యదర్శి సీహెచ్‌వీఎన్ ప్రసాద్, మాజీసర్పంచ్, చెన్నకేశవస్వామి ఆలయ చైర్మన్ జంపాల వెంకటకృష్ణారావు తదితరులు ఆవిష్కరించారు. ఈనెల 7న జరిగే కల్యాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శ్మశాన వాటిక పరిశీలన

శావల్యాపురం, జనవరి 2: మండలలోని బొందలిపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో డివిజన్ స్పెషలాఫీర్ పి.ఎన్.ఎన్.మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎస్సీ కాలనీవాసులు శ్మశానవాటికకు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకురాగా, అవసరమైన పనులకు ఎన్ఆర్ఈజీఎస్‌లో ప్రతిపాదనలు పంపాలని ఏపీవో నాగేశ్వరరావును ఆదేశించారు. సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. కాలనీని సందర్శించిన ఆయన యువకులకు కబడ్డీ పోటీలను నిర్వహించి ఉత్సాహపరిచారు. ఆయనతో పాటు తహసీల్దార్ కోటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

పథకాల అమలులో ఏపీ ప్రథమ స్థానం

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ/వినుకొండరూరల్, జనవరి 2 : ప్రజల సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 1, 2,3వార్డుల్లో, మండలంలోని తిమ్మాపురం, అందుగులపాడు, నరగాయపాలెం గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. సమస్యలను పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన కాల్ సెంటర్ 1100 ప్రజలకు బహుళ ప్రయోజనకరంగా ఉందన్నారు. డ్వాక్రా మహిళలకు చంద్రన్న పసుపు కుంకుమ, బ్యాంక్ లింకేజీ, స్కాలర్‌షిప్‌ల చెక్కులను అందజేశారు. గర్భిణులకు శీమంతాలు, చిన్నారులకు భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. 1,2,3 వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో రేషన్‌కార్డుల కొరకు 52, ఓటరు గుర్తింపు కోసం -4, పెన్షన్ -25, హౌసింగ్ -32, స్థలం కొరకు - 9, ట్యాప్‌లు -2, గ్యాస్ -1, మరుగుదొడ్ల నిర్మాణానికి -23, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల కోసం 9, మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ జి.రవీంద్ర తెలిపారు. వినుకొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినీలు జన్మభూమి సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే, సమస్యలపై అందుగులపాడులో 23 , తిమ్మాయపాలెంలో 25 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నియోజకవర్గ ప్రత్యేకాధికారి విజయ్‌చందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీరాషమీమ్‌ఖాన్, ఎంపీపీ యాదగిరి రామయ్య, జడ్పీటీసీ సుశీల, తహశీల్దార్ షేక్ గౌస్‌బుడేసాహెబ్, ఎంపీడీవో రాధాకృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.



భోగిపళ్లు పోసి చిన్నారులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

సమస్యల వెల్లువ..

ఈపూరు, జనవరి2: మండలంలో బోడెపూడివారిపాలెం, కొండ్రముట్ల గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. మండలస్థాయి అధికారులు రెండు బృందాలుగా విడిపోయి గ్రామసభలు నిర్వహించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయని ఫిర్యాదులు అందాయి. పింఛన్లు, గృహాలు, మరుగుదొడ్ల నిర్మాణం కోసం గ్రామస్థులు దరఖాస్తు చేసుకున్నారు. సర్పంచ్ కె రామారావు గ్రామసభకు పిలవలేదని హాజరుకాలేదు. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ కలెక్టర్ విజయచందర్, ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ, తహసీల్దారు టీ ప్రశాంతి, ఎంపీడీవో బూసిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గన్నమనేని పెద వెంకయ్య, ఈపూరు సొసైటీ అధ్యక్షుడు పోట్ల నాగేశ్వరరావు, సర్పంచ్ యోగయ్య, జన్మభూమి మండల కమిటీ సభ్యులు రాపర్ల జగ్గారావు, ఎం.రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దారు ఎం నాగేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంఈవో ఆర్ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.



శావల్యాపురం: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

సంతృప్తే ధ్యేయంగా పని..

నూజెండ్ల, జనవరి 2: ప్రజల సంతృప్తే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని మండల ప్రత్యేకాధికారి, నరసరావుపేట కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆదినారాయణ అన్నారు. మండలంలోని చింతలచెర్వులో ఎంపీడీవో టి.రవికుమార్, మృత్యుంజయపురంలో తహసీల్దార్ సీహెచ్. పద్మాదేవి, జంగాలపల్లిలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. వైద్యఆరోగ్య, పశువైద్య, అంగన్‌వాడి, మీసేవ తదితర శాఖల వారు స్టాల్స్ ఏర్పాటు చేసి సేవలు అందజేశారు. మహిళలకు ఆటల పోటీలు, గర్భిణులకు శీమంతాలు, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు అందజేశారు. రేషన్‌కార్డులు, ఇళ్లనిర్మాణం కోసం దరఖాస్తులు స్వీకరించారు. చింతలచెర్వులో ఉపాధి పనులకు వెళ్లి వస్తూ మృతి చెందిన నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ చినపీర భార్య ఎస్‌కె. సైదులుకు రూ.50వేలు పరిహారం అందజేసినట్లు ధృవీకరణ పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ నంబుల అంజమ్మ, జెడ్పీటీసీ మురుగుల ఆదెమ్మ, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు వంకాయలపాటి పద్మ, యాకోబు, బి.శ్రీను, ఎంపీటీసీ లేళ్ల రేణుక, ఐనవోలు డీసీ చైర్మన్ దేవినేని చినవెంకయ్య, టీడీపీ నాయకులు లగడపాటి వెంకట్రావు, వంకాయలపాటి పేరయ్య, ముంద్రు సుబ్బారావు, నంబుల గుర్నాధరావు, రావుల మల్లేశ్వరరావు తదిరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో..

బొల్లాపల్లి, జనవరి 2: మండలంలోని గుట్లపల్లి, దోమలగుండం, పమిడిపాడు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను తహసీల్దార్ కె.సాంబశివరావు, ఎంపీడీవో ఎం.అశోక్‌బాబు మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో ముగ్గులు పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అంగన్‌వాడీల ఆధ్వర్యంలో గర్భిణులకు ఏఈవో జ్యోతి శీమంతాలు నిర్వహించారు. పశువైద్య శిబిరంలో పశువులకు టీకాలు వేశారు. కండ్రిక గ్రామంలో తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని, రోడ్లు సక్రమంగా లేవని, కండ్రిక, గుట్లపల్లి గ్రామాల్లో వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తహసీల్దార్‌కు సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, యోహానులు వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, జడ్పీటీసీ కిన్నెర సంతోషమ్మ, ఈవోపీఆర్‌డీ జిలానీబాషా, టీడీపీ నాయకులు మేరాజోత్ హనుమాన్‌నాయక్, సర్పంచ్ దోరడ్ల లింగమ్మ, దూదేకుల కాశయ్య, ఎలిశల బాబు, కొండలు, హెచ్‌ఎం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం, జనవరి 2: మండలంలోని బొందలిపాలెం, శానంపూడి గ్రామాల్లో మంగళవారం 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీపీ యరమాసు అనంతమ్మ కోటేశ్వరరావు అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి పిల్లలను భోగిపళ్లు పోసి ఆశీర్వదించారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను, స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజనల్ జన్మభూమి-మా ఊరు స్పెషలాఫీసర్ పి.ఎన్.ఎన్. మూర్తి, సర్పంచ్‌లు బత్తుల వెంకటేశ్వర్లు, వి.నారాయణ, తహసీల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, డీటీ పుల్లారావు, ఈవోఆర్‌డీ ఫిరోజ్, సర్వేయర్ చండీరాణి, జడ్పీటీసీ రవికుమార్, ఈపూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ జుంజు యోహాను, మండల జన్మభూమి కమిటీ సభ్యులు బోడెపూడి ప్రసాద్, గడిపూడి విశ్వనాధం, పారా హైమారావు, గోరంట్ల హనుమంతరావు, డీసీ కోటినారాయణ పాల్గొన్నారు.







ఈపూరు: లబ్ధిదారునికి పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ, తహసీల్దారు, మాజీ ఎంపీపీ, నూజెండ్ల: చింతలచెర్వులో చేస్తున్న జన్మభూమి ప్రతిజ్ఞ, బొల్లాపల్లి: నూతన రేషన్ కార్డులను, చంద్రన్నకానుకలను అందజేస్తున్న తహసీల్దార్

నాయీబ్రాహ్మణుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నేతలు

వినుకొండ, జనవరి 2 : నాయీబ్రాహ్మణులకు చట్టసభల్లో స్థానం కల్పించాలని కోరుతూ నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక గీతమ్స్ స్కూల్ గ్రౌండ్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా నవ్యాంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంటూరి బాబ్జీనంద మాట్లాడుతూ గుంటూరులో జరగబోయే మేల్కొలుపు సభకు వేలాదిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పీ వినుకొండ నియోజకవర్గ అధ్యక్షులు వినుకొండ రాంబాబు, బీసీ సంఘం నాయకులు వేముల శ్రీను, లాయర్ భీమవరపు శ్రీనివాసరావు, పూర్ణ, కొండలు, బ్రహ్మానందం, చిన్న, మురళి, వెంకటరత్నం, బాజీ, హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

ఈపూరు, జనవరి 2: మండలంలోని కొచ్చర్ల హైస్కూల్లో మంగళవారం కాకతీయ యువసేన ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివశక్తిలీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే సతీమణి గోనుగుంట్ల లీలావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం 50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యుడు అయినాల కోటేశ్వరరావు, సాగునీటి సంఘం అధ్యక్షుడు నెల్లూరి శివరామయ్య, ఇత్తడి పెద ఆదెయ్య, తెలుగురైతు మండలాధ్యక్షుడు నలబోతుల చినవీరయ్య, టీడీపీ గ్రామ అధ్యక్షుడు దేవబత్తుల చెంచయ్య, పాఠశాల కమిటీ చైర్మన్ రామదాసు, దాత నెల్లూరి హరి, గోనుగుంట్ల చిన శరభయ్య, కాసరగడ్డ వెంకట్రామయ్య, తూమాటి కోటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు నాయక్, పీఈటీ రూత్‌మేరీ పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరాలు

శావల్యాపురం, జనవరి 2: మండలంలోని బొందిలిపాలెం, శానంపూడి గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమం సందర్భంగా మంగళవారం పశువైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను వైద్యాధికారి సాంబశివారెడ్డి రైతులకు అందజేశారు

జన్మభూమి కమిటీలు అప్రజాస్వామికం

- **డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు**



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు మక్కెన

వినుకొండ, జనవరి 2: తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి అప్రజాస్వామిక పాలన సాగిస్తుందని డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు అన్నారు. రాజీవ్‌ఫౌండేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ గత నాలుగు జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఇచ్చిన అర్జీలను పరిష్కరించకుండానే 5వ విడత జన్మభూమి నిర్వహించడం వల్ల ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. ఇందిరమ్మ, ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించుకున్న గృహాలకు బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, గుడివాడ గుర్నాధం, గంటా కాలేషా, మాజీ మున్సిపల్ చైర్మన్ గుంటకల ప్రసాద్, రెడ్డి వెంకటరత్నం తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఈపూరు, జనవరి 2: మండల కేంద్రమైన ఈపూరు హైస్కూల్లో మంగళవారం యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలండర్, డైరీ, జీవో బుక్‌లను ఎంపీపీ రాపర్ల రామాంజమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో బోధన చేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో హాజరుశాతం పెరుగుతుందన్నారు. నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రాపర్ల జగ్గారావు, ఇన్‌చార్జీ ఎంఈవో ఆర్ గోవిందరాజులు, యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లైసెన్సు లేని షాపులకు అపరాధ రుసుం వసూలు



వ్యాపారస్తులకు నోటీసులిస్తున్న ఏసీటీవో ఆనందకుమార్

వినుకొండ, జనవరి 2: పట్టణంలో ఏసీటీవో అధికారులు మంగళవారం లైసెన్సులు పొందని దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీటీవో లక్ష్మణప్రసాద్ పట్టణంలోని కిరాణా, రెడిమేడ్, గోల్డ్, వస్త్ర తదితర షాపులను తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించి అనుమతి పొందని, లైసెన్సు వివరాలను ప్రజలకు తెలిసే విధంగా బోర్డులు పెట్టనివారిపై అపరాధ రుసుము విధించి నోటీసులు అందజేశారు. దీంతో పట్టణంలో అధికశాతం షాపులను వ్యాపారస్తులు మూసివేశారు. ఈ దాడుల్లో ఏసీటీవో ఆనందకుమార్, ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్ తదితరులు ఉన్నారు.

కవి కరిముల్లాకు సన్మానం

వినుకొండ, జనవరి 2: నందమూరి అభిమానుల కార్యాలయంలో పట్టణానికి చెందిన కవి కరిముల్లాను టీడీపీ నేత లగడపాటి వెంకట్రావు, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డా వీరాంజనేయరెడ్డి, వంకాయలపాటి వీరయ్య, రావుల నాగమల్లేశ్వరరావు, సోమేపల్లి బ్రహ్మయ్య, లగడపాటి సుబ్బారావు తదితరులున్నారు.

క్రైస్తవ భక్తిగీతాల పోటీలు

స్థానిక ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ సంఘంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లాస్థాయి క్రైస్తవ భక్తిగీతాల పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి వి.భావన (వినుకొండ), ద్వితీయ బహుమతి రాజకుమార్ (ఏఎస్ఐ, చిలకలూరిపేట), తృతీయబహుమతి మల్లవరపు బర్నబాస్ (కొత్తపాలెం), కన్సలేషన్ బహుమతులు జి.జాస్మిన్ (వినుకొండ), నంబూరి జయరావులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, ట్రెజరర్‌లు గద్దల ప్రేమనాధ్‌ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంసీకి వ్యతిరేకంగా బ్లాక్‌డే



బ్లాక్ డేలో పాల్గొన్న డాక్టర్లు

వినుకొండ, జనవరి 2: మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)ను పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడుతున్న సందర్భంగా నిమ్స్ హాస్పటల్లో నేషనల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. దీనిలో భాగంలో రాష్ట్ర వైద్యవిధానపరిషత్ సభ్యుడు డాక్టర్ గోగినేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ 130మంది డాక్టర్ల సభ్యులతో నడపబడుతున్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి 25మంది నామినేటెడ్ సభ్యులతో నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మెడికల్ విద్యార్థుల అడ్మిషన్ల కాలేజీల పర్మిషన్లు కఠినంగా ఉన్న ఎంసీఏ బాడీ నుంచి కేవలం ఐదు నామినేటెడ్ సభ్యుల పరిధిలోకి ఈ అంశం వెళ్లబోతుందని, ఎంబీబీఎస్ డిగ్రీ పూర్తి చేసిన తరువాత మరలా ఎంట్రన్స్ రాసేవిధంగా ఎన్ఎంసీ బిల్లులో ఉందన్నారు. బ్రిడ్జికోర్సు అనేది ఎన్ఎంసీలో భాగమని, హోమియో, ఆయుర్వేద వైద్యులకు ఒక సంవత్సరం ట్రైనింగ్ నిర్వహించి అల్లోపతి వైద్యం చేసేవిధంగా నిర్ణయించారన్నారు. బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన డాక్టర్లు పాల్గొన్నారు.



ప్రైవేటు సంస్థలకు కేటాయించే అధికారాలు

మున్సిపాలిటీకి లేవు

- బాపట్ల మున్సిపల్ పాలకవర్గం చేసిన తీర్మానం సస్పెండ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమిని ప్రైవేటు సంస్థలకు, సంఘాలకు కేటాయిస్తూ బాపట్ల మున్సిపాలిటీ కౌన్సిల్ తీర్మానం చేయడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. అటువంటి అధికారాలు మున్సిపాలిటీ పాలకవర్గానికి లేవని తేల్చి చెప్పింది. బాపట్ల పట్టణంలోని సర్వే నెం.576లోని ప్రభుత్వ భూమిని బాపట్ల లయన్స్ క్లబ్, ప్రగతి టైలర్స్ వర్కర్స్ అసోసియేసన్, భావపురి సీనియర్ సిటిజన్ అసోసియేషన్లకు కేటాయిస్తూ మున్సిపాలిటీ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని సస్పెండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్‌రంగనాథన్, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఆదేశాలు జారీచేసింది. బాపట్ల రైల్లే స్టేషన్‌కు వెళ్లే రోడ్డు పక్కనున్న డొంక పోరంబోకు భూములను ప్రైవేటు వ్యక్తులకు, అసోసియేషన్లకు కేటాయిస్తూ మున్సిపాలిటీ చేసిన తీర్మానాలను సవాల్ చేస్తూ వైసీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ప్రభుత్వ భూములను ప్రైవేటు సంస్థలకు, సంఘాలకు కేటాయించడంలో ఎటువంటి ప్రజాప్రయోజనాలు ఇమిడి లేవన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు మున్సిపాలిటీ స్వాధీనంలో ఉంటాయన్నారు. కానీ చట్ట ప్రకారం ఆ భూముల్లో మున్సిపాటి ఎటువంటి శాశ్వత భవనాలు నిర్మించడానికి లేదా ప్రైవేటు సంస్థలకు కేటాయించే అధికారం లేదన్నారు. ఒకవేళ కేటాయించాలంటే ముందుగా ప్రభుత్వం నుంచి తగిన అనుమతి పొందాల్సి ఉందన్నారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఏచట్టం ప్రకారం కేటాయించారో చెప్పాలని నిలదీసింది. ప్రైవేటు సంస్థలకు, సంఘాలకు కేటాయిస్తూ మున్సిపాలిటీ పాలకవర్గం చేసిన తీర్మానాన్ని సస్పెండ్ చేసింది.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- ర్యాలీలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

బాపట్లటౌన్, జనవరి 2: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మంగళవారం పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ.వి.రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెతను వేరు చేసి ఇంటికొచ్చే మున్సిపల్ రిక్షాలో వేయాలని తెలియజేశామన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా గృహ యజమానులు చర్యలు తీసుకోలన్నారు. మురుగునీరు నిల్వ ఉండడం వలన దోమలు వృద్ధి చెంది విషజ్వరాలు వస్తాయన్నారు. చెట్లను పెంచడం ద్వారా వాతావరణంలో కాలుష్యాన్ని నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ సుబ్బారావు, శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎల్.స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అలంకరణలో రామలింగేశ్వరుడి మూలవిరాట్

వైభవంగా

ఆరుద్రమహోత్సవం

బాపట్ల, జనవరి 2: పట్టణంలోని ఎస్.ఎన్.పి. అగ్రహారంలో ఉన్న శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆరుద్రమహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు మహన్యాశ పూర్వక ఏకాదశ రుద్రప్రోక్తంగా ప్రారంభమైన ఈ ఉత్సవం నిర్విరామంగా జరిగింది. స్వామికి వివిధ ద్రవ్యాలతో విశేష అభిషేకాలు జరిగాయి. అభిషేకాలకు 350 లీటర్ల ఆవుపాలు, 108 లీటర్ల పెరుగు, 36 కిలోల ఆవు నెయ్యి, 45 కిలోల తేనె, 75 కిలోల పంచదార, 108 కిలోల విభూది, 21 కిలోల గంధం పొడి, 21 లీటర్ల పండ్ల రసాలు, 300 కొబ్బరి బొండాలు, 30 లీటర్ల గంగా జలం, 30 లీటర్లు దేశంలోని పుణ్యనదుల్లోని పవిత్ర జలాలు, పన్నీరు, 75కిలోల అన్నంతో అభిషేకాలు చేశారు. అభిషేకించిన అన్నంతో మహాప్రసాదంగా చక్కెర పొంగలిగా చేసి, భక్తులకు అందజేశారు. బాపట్ల భక్తుల కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకస్వాములు ప్రసాద్‌స్వామి, చిట్టిబాబు, కౌండిన్య, సురేష్, వెంకట్, వంశీ, మున్సిపల్ కమిషనర్ టి.వెంకటకృష్ణయ్య, కో ఆప్షన్‌సభ్యులు నెమలికంటి హనుమంతరావు, శిఖరంఫణి, భాస్కర్‌రాజు, బొలగాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు:40, బీర:40, బెండ:32, టమోట:10 దొండ:20, దోస:20, పెద్ద కాకర:25, చిన్న కాకర:35, క్యారెట్:50, క్యాబేజి:16, పచ్చిమిర్చి:20, చేమ:35, బంగాళదుంప:17, ములక్కాయ:10, సొరకాయ:15, కీరదోస:25, గోరుచిక్కుడు:25, పెద్దచిక్కుడు:40.

స్టూవర్టుపురంలో

ఎక్సైజ్ దాడులు

- వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం
- 34లీటర్ల నాటుసారా స్వాధీనం

బాపట్ల, జనవరి 2 : మండలంలోని స్టూవర్టుపురంలో బాపట్ల ఎక్సైజ్, తెనాలి ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు, ఈఎస్ స్క్వాడ్ సిబ్బంది సంయుక్తంగా మంగళవారం దాడులు నిర్వహించారు. నాటుసారా తయారీ కేంద్రాన్ని కనిపెట్టి వెయ్యి లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అక్కడ ఉన్న 34లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారుచేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నయనతార, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ లీనా, ఎస్ఐ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

దళితులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి : చార్వాక



సమావేశంలో మాట్లాడుతున్న అంటరానితన నిర్మూలన పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.చార్వాక

బాపట్ల జనవరి 2: పత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామంలో గత నెల డిసెంబర్ 31వ తేదీన దళిత యువకులు బైక్‌పై పత్తిపాడు వెళుతుండగా కొంతమంది వ్యక్తులు బైక్ ఆపి గొడవపెట్టుకొని, మరుసటిరోజు దాడి చేసి, కొట్టడం దారుణమని అంటరానితన నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి.చార్వాక అన్నారు. స్థానిక ఎ.ఎన్.పి.ఎస్. కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులైన జొన్నలగడ్డ జాన్, జొన్నలగడ్డ ప్రకాశాన్ని అదే గ్రామానికి చెందిన గుంటుపల్లి ఉపేంద్ర, ఆలపాటిపాండు, గుంటుపల్లి కోటి, మార్లే భాస్కరరావు, వెంకటేశ్వర్లు మరో కొందరితో కలిసి మారణాయుధాలతో దాడిచేసి, కొట్టగా క్షతగాత్రులు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. రెండు దశాబ్దాలుగా దళితులను అణిచివేస్తూ ఈ విధంగా దాడి చేస్తున్న వారిని కఠినంగా శిక్షించి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డాక్టర్ చార్వాక కోరారు. సమావేశంలో తుమాటి చంద్రశేఖర్, గొర్రెముచ్చు వందనం పాల్గొన్నారు.

సినిమా గైడ్

విజయకృష్ణ (ఏసీ)	-ఎంసీఏ
అన్నపూర్ణ	- ఒక్క క్షణం
శ్రీనివాస	-గృహం
అలంకార్	- వివేకం
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం)	- అదిరింది
విజయలక్ష్మి (ఖాజీపాలెం)	- 10(టెన్)
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)	- జైలవకుశ

నిందితుల అరెస్టు హర్షణీయం

- ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పఠాన్ రాజేష్

బాపట్లటౌన్ జనవరి 2 : ముస్లిం మనోభావాలను దెబ్బతీసేలా రాజమండ్రి మసీదులో జరిగిన మౌజన్ హత్య కేసులో నిందితులను అరెస్టు చేయడం హర్షణీయమని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు పఠాన్ రాజేష్ అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిందితులను అరెస్టు చేసేవిధంగా చర్యలు తీసుకోవడం ముస్లింలకు హర్షిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్‌లీక్ అయి గృహోపకరణాల దగ్ధం

అల్లూరు (పిట్టలవానిపాలెం) జనవరి 2 : మండలంలోని అల్లూరు నత్తలవారిపాలెం మంగళవారం అగ్నిప్రమాదం జరిగి గృహోపకరణాలు కాలిపోయి. గ్రామానికి చెందిన బడుగు జీవన్‌కుమార్ వేడినీళ్లు కాసుకునేందుకు గ్యాస్ పొయ్యి వెలిగించి, బయటకు వెళ్ళగా, బండ నుంచి గ్యాస్ లీక్ అయి పెద్దశబ్దంతో మంటలు వ్యాపించి గృహంలో ఉన్న డబుల్‌కాట్ మంచం, టీవీ, ఇతర గృహోపకరణాలు కాలి బూడిద య్యాయి. సుమారు రూ.80వేల ఆస్తినష్టం వాటిలినట్లు బాధితులు తెలిపారు. సర్పంచ్ ప్రకాష్, ఆర్ఐ స్వప్న సంఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలను నమోదుచేసుకున్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి

- ఎమ్మెల్సీ అన్నం సతీష్‌కు సీపీఎస్ ఉద్యోగుల వినతి

బాపట్లటౌన్, జనవరి 2 : సీపీఎస్ ఉద్యోగులు తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. లక్షలాది సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇబ్బందులకు గురిచేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరద్ధరించాలని కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాపట్ల డివిజన్ కన్వీనర్ ఉయ్యూరి సురేష్, బాపట్ల సివిల్ సప్లయర్స్ డీటీ జి.రమేష్ బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, వీఆర్వో అమనుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు

• సంక్రాంతి నాటికి బేతనీకాలనీలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తా
• అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో రాజీలేదు • ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్

బాపట్ల, జనవరి 2 : సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం వేదిక అని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. పట్టణంలోని 1వ వార్డు బేతనీకాలనీలో



ఈతేరులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ

మంగళవారం జన్మభూమి-మా ఊరు 5వ విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభ సభకు ప్రత్యేకాధికారి ఎస్.వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించగా, ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో రాజీపడేది లేదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు ప్రజల ముందుకొచ్చామని చెప్పారు. అన్ని శాఖల అధికారులు చేసిన పనులు, ప్రజలకు అందిస్తున్న సేవలను తెలియజేస్తారన్నారు. 1వ వార్డులో సమస్యలు పరిష్కరించడంలో నూరుశాతం సఫలమైనట్లు తెలిపారు. ప్రణాళికతో సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. గత జన్మభూమిలో చెప్పిన ప్రతి సమస్య పరిష్కరించామన్నారు. వార్డుల్లో నూతనంగా 17మందికి పెన్షన్‌లు, 81మందికి రేషన్‌కార్డులు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం వారికి కార్డులతోపాటు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. బేతనీకాలనీలో జనరిక్ మెడికల్ దుకాణాన్ని ఏర్పాటు చేసి, అతి తక్కువ ధరకు మందులు అందించే సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్సీ కాలనీ పెద్దలకు హామీనిచ్చారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు కోరగా, సంక్రాంతి నాటికి ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసి, ప్రతి ఇంటికి ఉచితంగా తాగునీరు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లేశ్వరి, వైస్ చైర్మన్ లేళ్ల రాంబాబు, టీడీపీ జిల్లా కార్యదర్శి నారాయణరావు, పట్టణాధ్యక్షులు దయాబాబు, మున్సిపల్ కమిషనర్ టి.వెంకటకృష్ణయ్య, డీఈ ఎం.సీతారామారావు, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ రామకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రామారావు, వార్డు కౌన్సిలర్ లక్ష్మీ, వివిధ శాఖల అధికారులు, కౌన్సిర్లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 19,17వార్డుల్లో కూడా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈతేరులో..

మండలంలోని ఈతేరు గ్రామంలో ప్రత్యేకాధికారి రత్నావతి అధ్యక్షతన జన్మభూమి సభ నిర్వహించారు. ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, 25మందికి పెన్షన్‌లు మంజూరైనట్లు తెలిపారు. తన్నీరు మరియమ్మ తనకు పెన్షన్ రాలేదని చెప్పడంతో వెంటనే ఆమె నుంచి అర్జీ తీసుకొని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించి, పింఛన్ వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కట్టా సువార్తమ్మ, ఎంపీటీసీ కాగిత నాగభూషణమ్మ, మండలపరిషత్ ఉపాధ్యక్షురాలు నక్కా వైదేహమ్మ, సీడీపీవో డి.గీతాంజలి, ఎంఇవో ఎస్.నిరంజన్, టీడీపీ జిల్లాకార్యదర్శి బడుగు నాగేశ్వరరావు, డాక్టర్ కర్రెద్దుల అరవింద బాబు, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపూడిలో..

మండలంలోని గుడిపూడి గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు సభలో సతీష్ ప్రభాకర్ 24మందికి పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. పదిమందికి రేషన్ కార్డులు పంపిణీ చేసి, సంక్రాంతి చంద్రన్న కానుకను అందజేశారు. గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయరాజు, ఎంపీపీ విజేత, ఎంపీడీవో డి.సుబ్బారావు, తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ జాష్టి పద్మ, వ్యవసాయాధికారి కె.శారద, డాక్టర గాయత్రి, ఆచంట విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పూండ్లలో..

మండలంలోని పూండ్ల గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని తహసీల్దార్ తిరుమలశెట్టివల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మానం విజేత ముఖ్యఅతిథిగా పాల్గొని చంద్రన్న విద్యాజ్యోతి కింద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరవల్లి వీరయ్యచౌదరి, మహేంద్ర, బ్రహ్మానందరెడ్డి, రోషిరెడ్డి, ఇనగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పూండ్లలో విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ విజేత

కోడూరులో..

కోడూరు (పిట్టలవానిపాలెం) జనవరి 2 : సమస్యల పరిష్కారమే జన్మభూమి-మా ఊరు ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. మండలంలోని కోడూరు, కోమలి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వాగ్దానాన్ని ఈ జన్మభూమి కార్యక్రమాల ద్వారా నెరవేరుస్తున్నారన్నారు. అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. రాజకీయ సమస్యలు ఉంటే అందరు కలిసి, చర్చించుకొని పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుక, నూతన రేషన్‌కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. కోడూరు గ్రామంలో ఉన్న మంచినీటి చెరువును పరిశీలించి, వెంటనే పరిష్కార మార్గానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి ప్రత్యేకాధికారి ఊసా రాణి, సర్పంచ్ ఐనంపూడి శ్రీనివాసరావు, జాలాది అశోక్, ఉయ్యూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ బొలగాని వెంకటసులోచన, ఏవో లోకేశ్వరి, ఈవోపీఆర్డీ సుజాత, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్‌జిలానీ, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాషా, విద్యుత్ శాఖ ఏఈ పెరుగు శ్రీనివాసరావు, బొలగాని నారాయణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



'జన్మభూమి-మాఊరు'లో భాగంగా సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహిస్తున్న ఎస్ఎంజీ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

సంక్షేమ పథకాలపై అవగాహన ర్యాలీ

బాపట్ల జనవరి 2: జన్మభూమి-మాఊరు 5వ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎస్ఎంజీ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సంక్షేమ పథకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం 32వ వార్డు దగ్గుమల్లివారిపాలెంలో ప్రిన్సిపాల్ జి.వేదవతి, జన్మభూమి కో ఆర్డినేటర్ బి.జయశీల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ, జ్ఞానభూమి పథకం కింద హైస్కూల్ విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. హాస్టల్ వసతి కల్పించడంతో పాటు కులాంతర వివాహం చేసుకున్న దళితులకు రూ.50వేల ప్రోత్సాహం అందిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ సమృద్ధి వనం పథకం కింద రూ.97.69కోట్లను, సాంఘిక సంక్షేమ పథకాల కింద అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి 10లక్షలతో ఎస్సీ విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 38మంది విద్యార్థులను రూ.3.54కోట్ల వ్యయంతో విదేశీ చదువులకు పంపినట్లు చెప్పారు. జగజ్జీవన్‌జ్యోతి పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమంలో భాగంగా 63,253 కుటుంబాలకు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి జన్మభూమి-మాఊరు ప్రతిజ్ఞ చేశారు.

• మీకిది తగునా..?

విద్యార్థులతో పనిచేయిస్తున్న ఉపాధ్యాయుడు

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), జనవరి 2: మండలంలోని ఖాజీపాలెం మంగళాపాలెంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికపాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులతో బాత్రూమ్, లెట్రిన్‌లను కడిగిస్తున్నారు. పలకా, బలపం పట్టించి, విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువే వారితో పనులు చేయించడం దారుణమని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. విద్యార్థులతో ఇలాంటి పనులు చేయిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై హెచ్ఎం కారంకి వాణిని వివరణ కోరగా, ఉపాధ్యాయుడు డోగుపర్తి శ్రీనివాసరావు విద్యార్థులతో బాత్రూమ్, లెట్రిన్‌లు కడిగిస్తున్న సంగతి తనకు తెలియదని తెలపడం విశేషం.





• సంక్రాంతి చంద్రన్న కానుక పంపిణీ

కర్లపాలెం జనవరి 2 : మండలంలోని యాజలి గ్రామంలో మంగళవారం ఆయన చంద్రన్న సంక్రాంతి కానుకను సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గుండ్రెడ్డి శివ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కుటుంబం సంతోషంగా సంక్రాంతి వేడుకలను జరుపుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకను అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల కేంద్రం కార్యదర్శి పసుపులేటి సుబ్బారావు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు

● బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల పట్టణంలో 2,12,14,24 వార్డుల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. మండలంలోని కొండుభొట్లపాలెం, కంకటపాలెం, గోపాపురం గ్రామాలలో కర్లపాలెం మండలంలోని దమ్మనవారిపాలెం, పేరలిపాడు గ్రామాలు, పిట్టలవానిపాలెం మండలంలోని సంగుపాలెం, జీఎన్‌పాలెం తదితర గ్రామాల్లోనూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరుగుతుందన్నారు.

జడ్పీ హైస్కూలుకు క్రీడా సామగ్రి

చిలకలూరిపేట, జనవరి 2 : ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు తాము దత్తత తీసుకున్న చిలకలూరిపేట మండలంలోని కావూరు జడ్పీ హైస్కూలుకు మంగలవారం క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు శోభారాణి, కార్యదర్శి ఉష, గింజుపల్లి సుశీల, హెచ్‌ఎం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాసామగ్రి అందిస్తున్న ఇన్నవీల్ క్లబ్ సభ్యులు

గొట్టిపాడు సమగ్రాభివృద్ధికి కృషి

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, జనవరి 2 : తన దత్తత గ్రామం గొట్టిపాడు పంచాయతీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్టు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి గొట్టిపాడులో జన్మభూమి-మాఊరుసభలో మంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొట్టిపాడు పంచాయతీ పరిధిలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు ఇప్పిస్తానన్నారు. అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో మెరుగైన రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా కాలనీలలో సీసీ రోడ్లు, కాల్వలు నిర్మించినట్టు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లోపు పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రూ.15లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, బీసీ కాలనీలో సీసీ రోడ్లు, ఎన్టీఆర్ విగ్రహం ప్రారంభించారు. అభివృద్ధి చేసిన రెండు శ్మశానవాటికల శిలాఫలకాలను ఆవిష్కరించారు. రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో గంధం రవీందర్, ఎంపీపీ యలగాల సాంబయ్య, జడ్పీటీసీ రాయిపూడి సుజ్ఞానమ్మ, తహసీల్దార్ వెంకయ్య, యార్డు మాజీ చైర్మన్ నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, తేళ్ల సుబ్బారావు, పోపూరి శివరామకృష్ణ, సర్పంచి పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.


గొట్టిపాడు గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి పుల్లారావు

నాదెండ్ల మండలంలో..

నాదెండ్ల, జనవరి 2 : నాదెండ్ల మండలం సాతులూరులో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పుల్లారావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని చెప్పిన ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర, ప్రభుత్వం సబ్సిడీని తీసివేసినప్పటికీ ఈ నెల నుంచి రేషన్ దుకాణాల ద్వారా పంచదారను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆర్థికలోటు ఉన్నప్పటికీ ప్రతి ఏటా రూ.65వేల కోట్లు సంక్షేమం కోసం వ్యయం చేస్తున్నామని వివరించారు. త్వరలో నెలకు రూ.149లకే ప్రతి ఇంటికి ఫైబర్‌నెట్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రూ.7వేల కోట్ల ఉపాధిహామీ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి అనేది మన చేతుల్లోనే ఉన్నదని, అధికారులు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా కృషి చేస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. ప్రజలకు మంచి పరిపాలన, అభివృద్ధి అందించాలన్న ఉద్దేశంతోనే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమ జిల్లా ప్రత్యేక అధికారి హేమమునివెంకటప్ప మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుతం పనుల్లేక ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని ఆ ఇబ్బందులను అధిగమించేందుకు ఉపాధిహామీ పనులను వినియోగించుకోవాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో సులోచన ఆధ్వర్యం లో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారూ 1.5కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమంలో డీఎంహెచ్‌వో యాస్మిన్‌బేగ్, ఆర్డీవో, డీపీవో అరుణ, ఎంపీపీ కాటా సాయిలక్ష్మి, సర్పంచి వింధ్యారాణి, తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో కాశియ్య, ఎంపీటీసీ శివకోటేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


యడ్లపాడు మండలంలో సొలస గ్రామసభలోని సీమంతం వేడుకల్లో గర్భిణులను ఆశీర్వదిస్తున్న మంత్రి ప్రత్తిపాటి

పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు

యడ్లపాడు, జనవరి 2 : పార్టీలకు అతీతంగా సంక్షేమపథకాలు అమలు చేస్తున్నామని మం త్రి పుల్లారావు అన్నారు. మండలంలోని సొలసలో మంగళవారం జరిగిన జన్మభూమి -మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక సీమంత వేడుకల్లో పాల్గొని గర్భిణులకు చీరసారె అందిం చి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ టీడీపీ అదికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో నియోజకవర్గం లో రూ.2,500 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. గ్రామంలో ఎన్నడూ లేనివిధం గా రూ.23 కోట్లతో పనులు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రస్తుతం గ్రామంలో 485 పింఛన్లు వస్తున్నాయని అర్హులైన మరో 74 మందికి మంజూరు చేయనున్నట్లు చెప్పారు. హైస్కూల్ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. మూడో విడత రుణమాఫీ జనవరి 10లోపు రైతుల ఖాతాల్లో జమవుతాయని, 4, 5 విడతల రుణ మాఫీ మొత్తాలను ఎన్నికలలోపే వడ్డీతో చెల్లిస్తా మన్నారు. నియోజకవర్గంలోని రైతులకు అత్యధికంగా 200 ట్రాక్టర్లు, రాయితీపై పనిముట్లు అందిస్తున్నామన్నారు. అర్హులందరికి పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తున్నామని, అన్న క్యాంటీన్‌ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నామన్నారు. ఉగాది నుంచి పెళ్లికానుక అందించనున్నట్లు చెప్పారు. స్థానిక టీడీపీ నాయకులు మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని పరిష్కరించాలన్నారు. కొత్త సొలసలోని రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రూ.10 వేల కోట్లతో తాగునీటి పథకాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ జన్మభూమి ప్రత్యేక అధికారి హేమ మునియప్ప, మండల ప్రత్యేక అధికారి వాణిశ్రీ, ఆర్డీవో, ముద్దన నాగేశ్వరరావు, కుర్రా రత్తయ్య, ఆలోకం సత్యనారాయణ, మాజీ యార్డు చైర్మన్ సదాశివరావు, ఎంపీపీ కరుణాకర్, జడ్పీటీసీ సాయిబాబు, తహసీల్దార్ రామాంజనేయులు, ఎంపీడీవో స్వరూపరాణి సర్పంచి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైభవంగా శివ ముక్కోటి


ఉత్తర ద్వార దర్శనంలో స్వామివారిని దర్శించుకుటున్న భక్తులు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 2 : పట్టణంలో శివముక్కోటిని వైభవంగా నిర్వహించారు. పలు ప్రధాన ఆలయాల్లో శివ ముక్కోటి సందర్భంగా స్వామి వారిని ఉత్తరద్వార దర్శనంలో దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. కళామందిర్ సెంటర్‌లోని గంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి దేవస్థానంలో శివునికి కుంభాభిషేకాన్ని జరిపారు. అన్నపురాశులతో స్వామి వారికి అభిషేకించారు. చౌత్రాసెంటర్‌లోని చినశివాలయంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి, రాజరాజేశ్వరిదేవికి, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపి భక్తులకు ఉత్తరద్వార దర్శనానికి అనుమతించారు.

సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ


కోటగ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

యడ్లపాడు : మండలంలోని కోట గ్రామంలో సంక్రాంతి చంద్రన్న కానుకల పంపిణీ మంగళవారం జరిగింది. టీడీపీ నాయకులు హఫీజ్‌బేగ్, షేక్ అబ్దుల్‌హక్‌లు లబ్ధిదారులకు కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదవారు పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఆరురకాల సరుకులను ప్రభుత్వం అందజేస్తోందన్నారు.

'పేదరికాన్ని పారదోలేందుకు టీడీపీ కృషి'


చీరలు పంపిణీ చేస్తున్న విడదల రజని, సమద్‌ఖాన్ తదితరులు

చిలకలూరిపేట టౌన్, జనవరి 2 : పేదరికాన్ని పారదోలేందుకు టీడీపీ కృషి చేస్తోందని విడదల రజని పేర్కొన్నారు. పట్టణంలోని 7వ వార్డులో మంగళవారం టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో 125 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. రజని మాట్లాడుతూ వార్డు టీడీపీ కమిటీ సేవలను అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, పావులూరి శ్రీనివాసరావు, నాయకులు గంజి మోహన్, అందెల శౌరి, వార్డు టీడీపీ అధ్యక్షుడు గట్టుపల్లి మాణిక్యరావు, కార్యదర్శి దార్ల రాజేష్, వడ్డాని సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

చిలకలూరిపేట అర్బన్, జనవరి 2 : శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోట సుబ్బు మాదిగ డిమాండ్ చేశారు. మందా కృష్ణమాదిగ దీక్షకు మద్దతుగా మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బుమాదిగ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని కోరారు. వంద రోజుల్లో వర్గీకరణ పూర్తిచేస్తామని ప్రకటించిన బీజేపీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేనిపక్షంలో 2019 ఎన్నికల్లో మాదిగల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. దీక్షల్లో డి.రవి, ఏ శామ్యూల్, గోపి తదితరులు పాల్గొన్నారు.


రిలే దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

11 వరకు అందుబాటులో అధికారులు


సభలో మాట్లాడుతున్న కమిషనర్ నామా కనకారావు

చిలకలూరిపేట టౌన్, జనవరి 2 : పట్టణంలో జన్మభూమి-మాఊరు సభలు జరుగుతున్న ప్రాంగణాల్లో ఈ నెల 11 వరకు సంబంధిత వార్డులకు కేటాయించిన అధికారులు, సాధికారమిత్రలు అందుబాటులో ఉంటారని కమిషనర్ నామా కనకారావు పేర్కొన్నారు. పట్టణంలోని 3, 4, 5 వార్డుల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు సభలు జరిగాయి. 3వవార్డు సభలో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. సాధికార మిత్రల ద్వారా క్షేత్రస్థాయిలో పథకాల తీరును పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అర్హత ఉండీ ప్రభుత్వ పథకాలు అందుకోని వారు ఈ సభలకు వచ్చి దరఖాస్తులు అందించాలన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, పింఛనుకు ఎంపిక చేసిన వారికి అర్హత కార్డులను అందించారు. వచ్చే నెల నుంచి వారికి పింఛన్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మద్ది వెంకట అప్పారావు, డీఈ శ్రీనివాసరెడ్డి, ఆర్వో ఫణికుమార్, మేనేజర్ కె అమర్‌నాథ్, ఏఈలు శ్రీనివాసరావు, ఆనందరావు, మురకొండ మల్లిబాబు, హరిబాబురెడ్డి, తోట బ్రహ్మస్వాములు, గాంధీ, జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.